తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-7-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 160 పేజీలు : 10+4 వెల : 6.50






అగ్నిపథ్ పథకంలో కీలక మార్పులు 5లో

స్మార్ట్‌ఫోన్ కొంటే టమాటాలు ఫ్రీ!


## వరద ముంపులో తొమ్మిది రాష్ట్రాలు



### ఉత్తరభారతాన్ని ముంచేస్తున్న కుండపోత

వరద కోతకు గురైన జమ్ము-శ్రీనగర్ జాతీయరహదారి

**ఢిల్లీ, హిమాచల్, హర్యానా, జమ్ము-కాశ్మీర్‌లో తీవ్రనష్టం**

ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు అమిత్‌షా ఫోన్

**న్యూఢిల్లీ,జులై 9:** ఉత్తరభారతంలో కురుస్తున్న కుండపోత వర్షాలకు గడచిన రెండురోజుల్లో కనీసం 12 మంది చనిపోయారు. రానున్న రెండురోజులుకూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖ హెచ్చరించడంతో ఇపుడు అన్నింటా అప్రమత్తం అయ్యారు. ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్; రాజస్థాన్, పంజాబ్, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ అంచనాలప్రకారం పశ్చిమవైపునుంచి వస్తున్న ప్రతికూల పరిస్థితులు ఉత్తరభారతం వైపు మళ్లినట్లు చెపుతున్నారు. ముందురోజు కూడా భారీ వర్షాలు నమోదయ్యాయి. ఢిల్లీలో ఈ సీజన్‌లోనే అత్యధిక వర్షపాతం నమోదయింది. అనేక ప్రాంతాల్లో రోడ్లపైకి నీళ్లు వచ్చి చేరడంతో ట్రాఫిక్‌జామ్‌లు ఎక్కువకనిపించాయి. 153 మిల్లీమీటర్ల వర్షపాతం నమోఎదయింది. 1982 తర్వాత ఒక్క రోజులో అత్యధికవర్షపాతం మొదటిసారి నమోదయింది. 58ఏళ్లమహిళ ఢిల్లీలో ≫2

# సౌత్‌కి ప్రత్యేక అజెండా

11 రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో నిర్ణయం

వెంటనే ఎన్నికలొస్తే సిద్ధంగా ఉన్నారా? అని ప్రశ్నించిన నడ్డా

కొన్నిరాష్ట్రాల అధ్యక్షుల పనితీరు బాగాలేదన్న అధ్యక్షుడు

అభివృద్ధిని క్షేత్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని సూచన



ఆదివారం హైదరాబాద్‌లో 11 రాష్ట్రాల బిజెపి అధ్యక్షుల సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై9:** దక్షిణాది రాష్ట్రాల్లో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు,ఎన్నికలు,పార్టీ బలోపేతం,విజయం సాధించేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై.. 11 రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు,సంస్థాగత ప్రధాన కార్యదర్శుల సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఉత్తరాదిన బలంగా ఉన్న పార్టీ దక్షిణాదిన బలోపేతం కాకపోవడానికి గల కారణాలపైన లోతుగా విశ్లేషించారు.హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో దక్షిణాది ఏజెండాను రూపొందించాలని నిర్ణయించారు. ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిగితే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారా? అంటూ నేతలను నడ్డా ప్రశ్నించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 9 ఏళ్ల పాటు చేపట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధిని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జాతీయ నాయకత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. పలు రాష్ట్రాల అధ్యక్షుల పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన నడ్డా.. తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై పని తీరు అద్భుతంగా ఉందని ప్రశంసించినట్లు సమాచారం. కేరళ,కర్ణాటక రాష్ట్రాల బిజెపి ≫2



ఆదివారం సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళికి పట్టువస్త్రాలు తీసుకువెళ్తున్న సిఎం కెసిఆర్ దంపతులు

## వైభవంగా లష్కర్ బోనాలు

3లో

**అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకువెళ్లిన సిఎం కెసిఆర్**

## 26% తగ్గిన ఖరీఫ్



20.32 మిలియన్ హెక్టార్లలో సాగు

భారీగా పడిపోయిన వరి విస్తీర్ణం

ఐదు రాష్ట్రాలలో తీవ్ర ప్రతికూల పరిస్థితులు

**హైదరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** నైరుతి రుతుపవనాల అసమాన పంపిణీ, బైపార్జోయ్ తుపాను ప్రస్తుత ఖరీఫ్ పంటలపై గణనీయంగా ప్రభావాన్ని చూపింది. ఫలితంగా దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటల సాగు 26 శాతం మేర తగ్గుదల నమోదైంది. నైరుతి రుతుపవనాల ప్రతికూల ప్రభావం ప్రధానంగా మహారాష్ట్ర, కర్నాటక, చత్తీస్‌ఘడ్, బీహార్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలపై తీవ్రంగా చూపింది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ తాజా వివరాల ప్రకారం దేశమంతటా 20.32 మిలియన్ హెక్టార్లలో ఖరీఫ్ పంటలు సాగయ్యాయి. ఇది గత ఏడాది కంటే 85 వేల హెక్టార్లు ఎక్కువ. 2022లో కూడా రుతుపవనాల జాప్యం కారణంగా ఖరీఫ్ సీజనులో నాట్లు గణనీయంగా తగ్గాయి. ప్రస్తుత ఖరీఫ్ సీజనులో ప్రధాన పంట అయిన వరి సాగు విస్తీర్ణం 25 శాతం తగ్గినట్లు ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో రాజస్థాన్‌లో బజ్రా అనే (సజ్జలు) చిరుధాన్యాల సాగు విస్తీర్ణం మాత్రం రెట్టింపు అయింది. తుపాను, జూన్‌లో ప్రవేశించిన రుతుపవనాల కారణంగా సంభవించిన భారీ వర్షాలతో సాధారణం కంటే 188 శాతం ఎక్కువగా వర్షపాతం నమోదై రాజస్థాన్ అత్యధికంగా లాభపడింది. గత ఏడాది ఇదే సమయానికి రాజస్థాన్‌లో 2.74 మిలియన్ హెక్టార్లలో ≫2

## మునుగోడు ఖర్చు 100 కోట్లు చేశామా?

**ఇసి, ఇడి ఏంచేస్తున్నాయని ప్రశ్నించిన మంత్రి కెటిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై9:** ట్విట్టర్ వేదికగా ప్రధాని నరేంద్రమోడీపై తెలంగాణ ఐటీ,పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శలు గుప్పించారు.మునుగోడు ఉపఎన్నికల్లో బిజెపి భారీగా డబ్బును ఖర్చు చేసిందని,రూ. 100కోట్లు ఖర్చు చేసినట్లు బిజెపి ఎమ్మెల్యే బహిరంగంగా చెప్పారని కెటిఆర్ పేర్కొన్నారు. బహిరంగంగానే బిజెపి ఎమ్మెల్యే చెప్తుంటే.. ఎన్నికల కమిషన్,ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. బిజెపి ఏమైనా నోటీసులు ఇస్తారా? విచారణ చేస్తారా? అంటూ నిలదీశారు. ఇదిలా ఉండగా, ఇటీవల బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి మార్పు నేపథ్యంలో బిజెపి పార్టీలో అసంతృప్తులు వ్యక్తమైన విషయం తెలిసిందే. ఓ ఎమ్మెల్యే అధిష్ఠానంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో బిజెపి అధిష్ఠానం తెలంగాణలో వెలబెట్టిన ≫2

# తొందరపడొద్దు..

మాజీ మంత్రి చంద్రశేఖర్‌ను బుజ్జగించిన ఈటల

పార్టీ మారే యోచన వద్దని సూచన

**పార్టీ తీరు మారకపోతే తెలంగాణలో బిజెపికి కష్టమేనన్న చంద్రశేఖర్**

**హైదరాబాద్, జూలై 9 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బిజెపి నేత ఎ.చంద్రశేఖర్‌తో ఆ పార్టీ రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ సమావేశం అయ్యా రు. ఆదివారం చంద్రశేఖర్ నివాసా నికి ఈటల రాజేందర్ వెళ్లి పలు అంశాలపై చర్చించారు. చంద్రశేఖర్ పార్టీ వీడుతున్నాడన్న నేపథ్యంలో ఆయన నివాసానికి వెళ్లారు. ఈ ≫2



ఆదివారం చంద్రశేఖర్ నివాసంలో మీడియాతో ఈటల






ప్రీమియం SUV ఫీచర్స్ ₹7.99 లక్షలకే* లభ్యం



DRLsతో LED హెడ్‌ల్యాంప్స్



40.64 cm డైమండ్ కట్ అలోయ్స్



4 ఎయిర్‌బాగ్స్ (ముందు మరియు పక్క రెండు వైపులా డ్రైవర్ మరియు ప్యాసెంజర్)



ఎలక్ట్రానిక్ స్టబిలిటీ ప్రోగ్రామ్ (ESP)

for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com

for further details, connect on renault.co.in

terms and conditions apply. *price mentioned is for RXT(O) variant ex-showroom Delhi and is exclusive of all local taxes. corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on Kiger model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. finance at the sole discretion of Renault Finance. Price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st July 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

**SHOWROOMS: TELANGANA: KHAMMAM:** RENAULT Khammam Mob: +91 8527234093, **SATHUPALLY:** RENAULT Sathupally Mob: +91 8130499615. **KOTHAGUDEM:** RENAULT Kothagudem Mob: +91 7428439271. **MAHABUBABAD:** RENAULT Mahabubabad Mob: +91 9311341235.





ఆదివారం కురిసిన భారీవర్షాలకు హిమచల్‌లోని మండిలో పొంగిపొర్లుతున్న బియాస్ నది. వరదల్లో కొట్టుకుపోతున్న కారు

# వరద ముంపులో తొమ్మిది రాష్ట్రాలు

>> చనిపోయింది. ఆమె నివసిస్తున్న ఇంటిపైకప్పు కూలిపోయింది. మరో నలుగురు వర్షాల కారణంగానే రాజస్థాన్‌లో చనిపోయినట్లు తేలింది. ఒక మహిళ ఆమె ఆరేళ్లకుమార్తెకూడా ఉత్తరప్రదేశ్‌లోనిముజఫర్‌నగర్‌లో ఆదివారం ఉదయం భారీ వర్షానికి చనిపోయింది. ఆమయె నివసిస్తున్న ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో శిథిలాలకింద నలిగి చనిపోయారు. హిమాచల్‌ప్రదేశ్‌లోని సిమ్లాలో కూడా ఇదేపరిస్థితి ఎదురు కావడంతో ఒక మహిళ కుటుంబం పూర్తిగా విచ్ఛిన్నం అయిపోయింది. జమ్ముకాశ్మీర్‌లో ఇద్దరు సైనికులు పూంచ్‌జిల్లాలో వచ్చిన ఆకస్మిక వరదలకు కొట్టుకునిపోయారు. రాజస్థాన్‌లోని తొమ్మిది జిల్లాలకు భారీ వర్షాల హెచ్చరికలు అందాయి. రాజ్‌సమండ్, జాలోర్, పాలి, అర్మ్మేర్, అల్వార్, బన్స్‌వారా, భరత్‌పూర్, భిల్వారా, బుండి, చిత్తోర్‌ఘర్, దౌసా, ధౌల్‌పూర్, జైపూర్, కోట జిల్లాలకు భారీ వర్షాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇక సాలీనా నిర్వహించిన అమర్‌నాథ్ యాత్రను కూడా మూడోరోజు సస్పెండ్‌చేసారు. కుండపోత వర్షాలకారణంగా మార్గం మొత్తం కొండచరియలు విరిగిపడుతుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సుమారు మూడువేలకుపైగా వాహనాలు శ్రీనగర్ జమ్ము హైవే పై నిలిచిపోయాయి. రోడ్డుపై కొంతభాగం భారీ గుంతపడిపోవడంతో నిలిచిపోయారు. ఇక దక్షిణాదిపరంగా చూస్తే కేరళ, కర్ణాటకల్లోకూడా భారీ వర్షాలు నమోదయ్యాయి. కేరళ, కోజికోడ్, వాయనాడ్, కన్నూరు, కాసర్‌గాడ్ జిల్లాల్లో యెల్లో హెచ్చరికలు జారీచేసింది. హిమాచల్‌ప్రదేశ్‌లోని ఏడు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్‌జారీచేసింది. అనేక జిల్లాల్లో కొండచరియలు విరిగిపడటంతోపాటు ఆకస్మిక వరదలతో అనేక రోడ్లు రాకపోకలకు అంతరాయంగా నిలిచాయి.సిమ్లా, సిర్‌మౌర్, లాహౌల్, స్పిటి, చంబా, సోలన్ జిల్లాల్లో పరిస్థితి మరింతభయంకరంగా మారుతోంది. కుల్లుజిల్లాలో జాతీయ రహదారిపై కొంత భాగం కొట్టుకునిపోయింది. బియాస్‌నదికి కట్టలు తెగి ప్రమాద హెచ్చరికలకు చేరుకుంది. హర్యానా, పంజాబ్‌రాష్ట్రాల్లోకూడా అనేక ప్రాంతాలు వర్షపునీటితో నిండిపోయాయి. వాతావరణశాఖ అంచనాలప్రకారం రెండు రాష్ట్రాలకు కామన్ రాజధానిగా ఉన్న చండీఘర్ రోజంతా వర్షం కురుస్తూనే ఉంది. ఇదిలా ఉంటే జులై మొదటి వారానికి 10శాతం లోటు ఉన్న వర్షపాతం భారీ వర్షాలతో సాధారణ సగటుకంటే రెండుశాతంపెరిగింది. రుతుపవనాలసీజన్‌లో 243.2 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. సాధారణ సగటుకంటే రెండుశాతం ఎక్కువ అంటే 239.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయినట్లు భారత వాతావరణశాఖ వివరించింది.ఇదిలా ఉంటే భారీ వర్షాలకు హిమాచల్‌ప్రదేశ్‌లోని ఒక హైవే కొట్టుకునిపోయింది. జమ్ము కాశ్మీర్‌లో కూడా అకాల వర్షాలు వరదలకు ఇద్దరుసైనికులు కొట్టుకునిపోయినట్లు తేలింది. రాష్ట్రంలోని సురాన్‌కోట్‌ప్రాంతంల్లోని డోగ్రా నల్లా క్రాసింగ్‌లో వీరిద్దరూ కొట్టుకునిపోయినట్లు అధికారులు గుర్తించారు. ఇదిలా ఉంటే ఢిల్లీలో 41 ఏళ్లనాటి గరిష్టస్థాయి వర్షపాతం నమోదుకావడంతో రోడ్లన్నీ రాకపోకలు స్తంభించిపోయాయి. మరో 48 గంటలపాటు ఇదే పరిస్థితి ఉంటుందని తెలియడంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌తో చర్చలుజరిపి సహాయ కార్యక్రమాలపై ఆరా తీసారు 24 గంటల్లో 153 మిల్లీమీటర్ల వర్షపాతం కురిసింది. 1982 జులైలో మాత్రం ఈస్థాయి వర్షపాతం నమోదయినట్లు వాతావరణశాఖ సైతం హెచ్చరించింది.

ఢిల్లీపరిసరాల్లో ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు ఉంటాయని వాతావరణశాఖకూడా హెచ్చరించింది. నరేలా, ఆలిపూర్, రోహిణి, బదిలి, పీతంపుర, పశ్చిమ్ విహార్, పంజాబిబాగ్, కాశ్మీరీగేట్, శీలాంపూర్, రాజౌరి గార్డెన్,రెడ్‌ఫోర్ట్, రాజీవ్‌చౌక్, ఐటిఒ, జాఫర్‌పూర్‌ప్రాంతాలకు వర్షాల తాకిడి ఎక్కువ ఉంది. కీలకమార్గాల్లో రోడ్లపైకి వర్షపునీరు భారీ ఎత్తున వచ్చిచేరడంతో నగర ట్రాఫిక్ యంత్రాంగం ఈ రూట్లపై ట్రాఫిక్‌ను ఇతర మార్గాలకు మళ్లించింది.



హిమచల్‌లోని మండి-కుల్లు జాతీయ రహదారిపై బియాస్ నది వరద దృశ్యం

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:09/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 775328
2nd Prize Rs.7000/- 00250
3rd Prize Rs.3500/-
24058 27242 30597 36455 38891
61133 71958 81846 89954 90848
4th Prize Rs.200/-
0344 0717 0840 1382 3505 3521 4970
5154 6543 9957
5th Prize Rs.100/-
1606 3795 4467 5513 8247 8522 8537
8930 9114 9894
6th Prize Rs.50/-
0123 1807 3349 5187 6429 7625 9049
0190 1941 3398 5194 6732 7642 9053
0342 1992 3483 5326 6752 7654 9188
0391 2055 3485 5368 6819 7713 9337
0493 2129 3873 5477 6911 7769 9347
0621 2312 4185 5515 6931 7926 9490
0824 2335 4270 5603 7003 8051 9576
0913 2460 4390 5803 7086 8166 9727
0935 2463 4442 5824 7170 8271 9834
0973 2556 4508 5889 7187 8357 9903
0979 2606 4512 6018 7241 8374
1150 2792 4565 6081 7367 8433
1316 2854 4739 6120 7521 8446
1693 2905 4801 6310 7567 8885
1732 2974 4807 6335 7590 8941

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 127492
2nd Prize Rs.7000/- 86494
3rd Prize Rs.3500/-
26458 37143 41756 65894 76101
78506 80726 82448 88242 93990
4th Prize Rs.200/-
0635 2718 4677 5001 5694 6837 7083
7285 8097 8339
5th Prize Rs.100/-
1944 1979 2651 4309 4563 6393 7213
7366 7580 9410
6th Prize Rs.50/-
0047 1669 3085 4615 6536 7789 9127
0352 1732 3092 4623 6582 8036 9154
0419 1770 3221 4767 6602 8043 9193
0636 1829 3287 4785 6606 8092 9427
0724 1923 3402 4808 6703 8248 9513
0876 2036 3451 4999 6728 8307 9572
0907 2049 3604 5143 6865 8395 9734
1101 2050 3648 5146 6868 8426 9748
1120 2096 3661 5237 6926 8516 9778
1181 2121 3700 5480 7012 8609 9823
1243 2240 3793 5899 7418 8687
1334 2458 3934 5961 7474 8782
1399 2795 4025 6263 7529 8791
1513 2861 4391 6305 7735 8815
1585 2988 4483 6361 7767 8914

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:09/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 924285
2nd Prize Rs.7000/- 75172
3rd Prize Rs.3500/-
09950 12108 16801 37071 42764
67285 68918 79223 81912 84589
4th Prize Rs.200/-
1312 3192 3755 3833 7204 7902 8303
8900 9350 9951
5th Prize Rs.100/-
0036 0164 0624 2857 3380 4819 5277
5419 5912 7999
6th Prize Rs.50/-
0357 1526 2642 3909 5149 6199 8723
0543 1576 2821 3940 5160 6225 8792
0566 1686 2905 4057 5308 6250 8889
0569 1801 2929 4149 5353 6334 9091
0650 1899 2990 4179 5385 6524 9241
0735 1929 3256 4196 5617 6703 9417
0865 1934 3268 4214 5631 6818 9811
0933 1958 3330 4565 5676 6933 9859
0998 2018 3366 4604 5773 6999 9871
1014 2087 3374 4643 5806 7011 9999
1050 2148 3419 4766 5907 7340
1147 2161 3535 4797 5959 7818
1205 2445 3665 4805 5976 7826
1478 2596 3745 4832 6108 8044
1488 2629 3836 4957 6123 8213

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 523974
2nd Prize Rs.7000/- 98779
3rd Prize Rs.3500/-
16885 18515 34907 35759 72699
78618 80015 80570 87400 90447
4th Prize Rs.200/-
0540 1099 1288 3997 4222 6434 7121
7556 9912 9945
5th Prize Rs.100/-
0340 0572 1655 1664 2819 3629 4064
4762 5171 7122
6th Prize Rs.50/-
0022 2192 3369 4391 5701 7317 8851
0155 2263 3525 4497 5846 7736 8920
0409 2676 3699 4543 6027 7858 9150
0454 2811 3715 4544 6034 7867 9237
0611 2872 3773 4701 6046 7881 9313
1075 2905 3795 4744 6197 7964 9379
1084 3015 3811 4811 6418 8004 9564
1155 3076 3941 4978 6458 8077 9683
1182 3095 4008 4992 6473 8348 9779
1199 3239 4083 5082 6487 8438 9875
1268 3242 4090 5090 6708 8490
1534 3272 4147 5372 6804 8500
2064 3297 4239 5455 6951 8529
2111 3326 4252 5483 6996 8530
2165 3352 4282 5687 7176 8610

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:09/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 637217
2nd Prize Rs.7000/- 62134
3rd Prize Rs.3500/-
00828 19065 21368 40051 43590
59845 71983 79036 89667 98745
4th Prize Rs.200/-
0254 1927 4487 5220 5937 6754 6773
6846 7203 8133
5th Prize Rs.100/-
0967 1597 2664 3117 3296 3977 6071
6850 7931 8486
6th Prize Rs.50/-
0090 1853 2960 4451 5753 8058 9144
0281 1948 3322 4479 6289 8354 9281
0333 2033 3383 4502 6290 8399 9509
0361 2093 3436 4511 6507 8417 9519
0391 2116 3454 4541 6813 8431 9520
0532 2213 3843 4632 6859 8452 9547
0650 2312 3880 4711 6868 8484 9828
0979 2476 3988 4768 6903 8599 9873
0994 2480 3993 4890 7122 8609 9965
1009 2579 4057 4899 7233 8670 9999
1200 2602 4154 4925 7303 8821
1256 2703 4195 5115 7777 8847
1342 2734 4275 5399 7951 8863
1345 2782 4442 5491 8030 8958
1824 2881 4444 5501 8046 8993

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 318649
2nd Prize Rs.7000/- 40182
3rd Prize Rs.3500/-
00196 12818 23689 40729 43113
46638 61510 74070 74349 86982
4th Prize Rs.200/-
0859 1393 2354 3269 3435 4504 5378
6434 6967 8378
5th Prize Rs.100/-
0721 3822 5700 5855 6131 6365 6487
7589 8000 9958
6th Prize Rs.50/-
0110 2006 2981 4993 6171 7790 9065
0250 2010 3008 4994 6198 7833 9239
0444 2124 3107 5002 6440 7875 9370
0603 2217 3276 5068 6506 7925 9417
0671 2230 3607 5260 6606 8057 9580
0695 2262 3737 5266 6642 8133 9670
0939 2276 3740 5526 6832 8162 9675
1243 2312 3883 5549 6907 8202 9721
1439 2318 3950 5613 6915 8581 9735
1440 2346 4094 5669 7369 8709 9959
1450 2402 4109 5862 7377 8713
1460 2647 4116 6017 7479 8777
1643 2703 4401 6042 7480 8787
1924 2729 4417 6047 7586 8808
1956 2942 4702 6077 7608 8905

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:09/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 136391
2nd Prize Rs.7000/- 99216
3rd Prize Rs.3500/-
03100 54708 61594 82568 84238
89191 92118 93281 95946 96440
4th Prize Rs.200/-
1521 1599 3171 4469 4865 5951 7149
8237 9320 9442
5th Prize Rs.100/-
1177 1855 1892 2144 2901 3463 4409
5511 5819 8846
6th Prize Rs.50/-
0010 2049 3550 5189 6173 7566 9118
0280 2102 3681 5243 6306 7666 9160
0313 2215 3684 5355 6450 7681 9167
0431 2268 3977 5377 6462 7727 9369
0486 2270 4102 5522 6479 7734 9380
0535 2302 4176 5580 6565 7926 9527
0627 2455 4259 5592 6806 8131 9555
0855 2498 4263 5601 6916 8184 9892
1089 2665 4389 5762 6926 8489 9953
1141 2707 4429 6039 7013 8841 9993
1172 2964 4690 6076 7031 8920
1277 2995 4746 6091 7129 8964
1304 3094 4852 6148 7190 9015
1509 3497 4934 6164 7339 9064
1751 3527 5139 6167 7376 9097

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 844809
2nd Prize Rs.7000/- 13262
3rd Prize Rs.3500/-
06815 27841 30643 35515 39625
54042 65727 68388 76165 99270
4th Prize Rs.200/-
0838 1728 2170 2489 3329 4969 5085
5413 7249 7411
5th Prize Rs.100/-
0176 0289 0334 0620 0675 0899 0946
3666 4095 9567
6th Prize Rs.50/-
0005 0862 2737 4507 5945 7519 8797
0115 0969 2777 4508 5977 7664 8862
0184 1044 2966 4574 5981 7962 8868
0245 1240 3011 4646 6188 7999 8902
0308 1399 3219 4717 6241 8009 9033
0337 1411 3246 4895 6389 8029 9323
0465 1540 3308 4931 6474 8065 9364
0523 1718 3563 5196 6698 8106 9458
0550 1912 3595 5210 6717 8162 9509
0563 2183 3668 5372 6773 8239 9602
0647 2186 3812 5386 7221 8310
0667 2265 3850 5457 7321 8482
0728 2268 3878 5488 7364 8630
0763 2304 4142 5573 7368 8646
0774 2641 4373 5813 7444 8769

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:09/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 956785
2nd Prize Rs.7000/- 75110
3rd Prize Rs.3500/-
00261 17614 25250 32723 33702
63565 70344 92427 93179 99745
4th Prize Rs.200/-
0240 1081 1819 1944 4784 5172 6331
6901 7531 9152
5th Prize Rs.100/-
0750 1223 2249 3463 3821 6809 7670
8691 9502 9781
6th Prize Rs.50/-
0167 1754 2964 4191 5362 7152 9136
0205 1791 3022 4398 5387 7351 9321
0312 1932 3228 4403 5514 7504 9404
0339 2113 3295 4547 5602 7623 9444
0353 2137 3311 4638 5961 7653 9523
0466 2495 3410 4698 6025 7674 9622
0483 2658 3458 4855 6225 8317 9657
0487 2711 3512 4870 6375 8598 9884
0605 2734 3636 4927 6389 8633 9963
0717 2814 3735 5062 6400 8650 9992
0726 2837 3738 5181 6436 8756
0964 2843 4017 5220 6706 8822
1200 2851 4033 5234 6766 8956
1266 2900 4061 5332 6847 8985
1741 2909 4091 5354 6881 9045

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 835757
2nd Prize Rs.7000/- 45406
3rd Prize Rs.3500/-
08101 12320 17006 21732 63524
75756 78397 79821 81041 97854
4th Prize Rs.200/-
0301 0379 4378 4802 5755 6392 6638
6856 7569 8350
5th Prize Rs.100/-
0701 1968 2848 3061 4421 4430 4474
8190 8990 9252
6th Prize Rs.50/-
0205 1317 2918 4979 6127 7903 9070
0230 1368 3153 5038 6272 7931 9166
0287 1463 3254 5091 6328 8058 9264
0493 1512 3274 5112 6533 8075 9320
0713 1643 3794 5319 6543 8168 9444
0902 1900 3913 5347 6554 8199 9540
0946 1943 3948 5372 6662 8238 9575
0982 2179 4069 5424 6674 8340 9670
1036 2369 4337 5425 6864 8345 9785
1052 2464 4500 5436 6983 8405 9849
1129 2606 4581 5498 6993 8595
1165 2628 4582 5552 7514 8608
1201 2799 4615 5615 7601 8915
1270 2886 4741 5792 7623 8953
1310 2901 4940 6067 7654 9023

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:09/07/23

SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 657436
2nd Prize Rs.7000/- 68939
3rd Prize Rs.3500/-
13712 24943 35615 46472 57125
68333 79526 81699 92219 92830
4th Prize Rs.200/-
0611 0927 1211 2366 4011 4311 5640
7105 7419 9756
5th Prize Rs.100/-
1811 2182 3075 3928 4358 5222 5992
7292 8286 9422
6th Prize Rs.50/-
0044 1692 2689 4059 5282 7805 9153
0056 1800 2711 4074 5351 7901 9177
0196 1959 2822 4129 5354 7965 9271
0329 1965 2945 4262 5488 8137 9483
0391 1979 3057 4458 5561 8144 9607
0397 2221 3073 4541 5793 8247 9609
0500 2291 3411 4763 5989 8260 9712
0976 2315 3467 4772 6073 8281 9780
1012 2359 3543 4799 6167 8591 9839
1279 2372 3583 4801 6383 8628 9975
1302 2418 3598 4902 6422 8635
1316 2436 3764 4906 7304 8715
1365 2487 3805 4915 7348 8785
1458 2638 3924 5012 7483 9035
1687 2681 4005 5153 7749 9116

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 523640
2nd Prize Rs.7000/- 56246
3rd Prize Rs.3500/-
12879 23979 34731 45592 56713
67483 78359 89176 89726 91618
4th Prize Rs.200/-
0574 1726 2468 4144 5528 6787 7292
8121 9723 9976
5th Prize Rs.100/-
1816 2148 2513 2635 3223 6216 6879
7132 7233 7934
6th Prize Rs.50/-
0126 1833 3214 4186 6180 7424 8565
0265 1904 3243 4466 6446 7494 8771
0365 1935 3263 4506 6510 7553 8899
0657 2034 3372 4606 6564 7557 9258
0745 2049 3491 4705 6652 7616 9265
0776 2231 3590 4713 6714 7651 9279
0821 2259 3635 5013 6851 7834 9550
0914 2428 3696 5015 6865 7847 9629
1064 2767 3792 5070 7020 7894 9690
1127 2881 3876 5116 7036 7923 9750
1180 2899 4002 5353 7243 7982
1312 2925 4027 5442 7245 8209
1313 2955 4107 5951 7330 8285
1469 3102 4177 5955 7338 8382
1560 3206 4180 6025 7402 8460

# సౌత్‌కి ప్రత్యేక అజెండా

>> అధ్యక్షుల పనితీరు బాగా లేనందున వారిని మార్చాలని అధిష్ఠానం యోచన చేస్తుందని సమాచారం. ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పలు రాష్ట్రాల బిజెపి అధ్యక్షులకు జేపీ నడ్డా క్లాస్ ఇచ్చారని సమాచారం. వివరాల ప్రకారం... ఈ సమావేశంలో దక్షిణాది ఎజెండాను రూపొందించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ తొమ్మిదేళ్లలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు బిజెపి చీఫ్ జేపీ నడ్డా ఆదేశించారు. ఉత్తరాదిన బలంగా ఉన్న పార్టీ దక్షిణాదిన బలోపేతం కాకపోవడానికి కారణాలపై ముఖ్యంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు రాష్ట్రాల అధ్యక్షుల పనితీరుపై నడ్డా అగ్రహం వ్యక్తం చేశారు. పార్టీని పటిష్ట పరిచి బూత్ కమిటీలను పూర్తి చేయాలని నేతలకు నడ్డా ఆదేశించారు.దక్షిణ రాష్ట్రాల్లో పార్టీ బలోపేతం,పార్లమెంట్ సీట్ల సంఖ్య పెంపుపై కూడా చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

**మహాకాళి అమ్మవారిని దర్శించుకున్న జేపీ నడ్డా**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాళి అమ్మవారిని జేపీ నడ్డా దర్శించుకున్నారు. బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శనం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని నడ్డా అన్నారు. తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా ప్రజలు బోనాలు ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తీర్చాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో 11 రాష్ట్రాల అధ్యక్షులు,సంస్థాగత ప్రధాన కార్యదర్శులతో ఉదయం నుంచి దాదాపు ఆరు గంటలకు పైగా జేపీ నడ్డా సమావేశం అయ్యారు. అనంతరం శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ముఖ్యనేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తరుణ్‌చుగ్, ఈటల రాజేందర్, విజయశాంతి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుని మార్పు తర్వాత తెలంగాణ బిజెపి నేతలతో నడ్డా తొలిసారి సమావేశమయ్యారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం,నేతల మధ్య సమన్వయం అంశాలపై వారితో చర్చించారు. సమావేశం ముగిసిన తర్వాత రాత్రికి నోవాటెల్ హోటల్‌లోనే నడ్డా బస చేశారు. సోమవారం ఉదయం తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నట్లు బిజెపి వర్గాలు తెలిపాయి.

# 26% తగ్గిన ఖరీఫ్

>> ఖరీఫ్ పంటలు సాగు కాగా, ఈ సంవత్సరం అత్యధికంగా 5.4 మిలియన్ హెక్టార్లులో వివిధ పంటలు సాగయ్యాయి. దేశ వ్యాప్తంగా ఈ ఖరీఫ్ సీజనులో వరి 2.66 మిలియన్ హెక్టార్లలో నాట్లు పడగా, గత ఏడాది 3.6 మిలియన్ హెక్టార్లలో సాగైంది. అంటే రుతుపవనాల ప్రతికూల నేపథ్యంలో 1.60 మిలియన్ హెక్టార్లలో వరి నాట్లు తక్కువగా పడ్డాయి. ప్రధానంగా పంజాబ్‌లో వరి విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. ఈ ఏడాది జూన్‌లో 0.91 మిలియన్ హెక్టార్లలో వరి నాట్లు వేయడం జరిగింది. గత ఏడాది 1.47 మిలియన్ హెక్టార్లు కాగా దాని కంటే ఈ ఏడాది 0.60 మిలియన్ హెక్టార్లు తక్కువ. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటి వరకూ 0.43 మిలియన్ హెక్టార్లలో వరి నాట్లు పడ్డాయి. ఇది గత సంవత్సరం కంటే 0.12 మిలియన్ హెక్టార్లు తక్కువ. ?క దేశంలో మొక్కజొన్న విస్తీర్ణం కూడా తగ్గింది. ఇప్పటి వరకూ దేశ వ్యాప్తంగా 0.8 మిలియన్ హెక్టార్లలో విత్తారు. ఇది గత ఏడాది కంటే 0.26 మిలియన్ హెక్టార్ల తక్కువ. మొక్కజొన్న విత్తులు నాటడం కర్నాటకలో అత్యల్పంగా జరిగింది. ఇది గత ఏడాది కంటే 0.28 మిలియన్ హెక్టార్లు తక్కువ. కాగా రుతుపవనాల జాప్యం కారణంగా మహారాష్ట్రలో జూన్ నెలలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. గత నెలలో సాధారణం కంటే 50 శాతం తక్కువ వర్షపాతం ఇక్కడ నమోదైంది. దీంతో మహారాష్ట్రలో ఖరీఫ్ నాట్లు బాగా దెబ్బతిన్నాయి. మహారాష్ట్రలో ఇప్పటి వరకూ మొత్తం 1.41 మిలియన్ హెక్టార్లలో విత్తనాలు నాటారు. ఇది గత ఏడాది కంటే 1.01 మిలియన్ హెక్టారున తక్కువ. ఇక కర్నాటకలో రెండో అత్యంత ప్రభావిత రాష్ట్రంగా రికార్డయింది. ఇప్పటి వరకూ ఇక్కడ 1.11 మిలియన్ హెక్టార్లలో విత్తనాలు నాటారు. ఇది 2022లో ఇదే సమయంలో నాటిన విత్తనాల కంటే 1.26 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణం తక్కువ. చత్తీస్‌ఘడ్‌లోనూ ఈ ఏడాది ఖరీఫ్‌విత్తులు గణనీయంగాతగ్గాయి. ఇప్పటివరకూ 87 వేల హెక్టార్లలో మాత్రమే సాగయ్యాయి. 69 శాతం వర్షపాతం లోటు కారణంగా బీహార్‌లో ఖరీఫ్ నాట్లు కూడా దెబ్బతిన్నాయి. ఇప్పటి వరకూ కేవలం 0.34 మిలియన్ హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. అలాగే గత ఏడాది కరువుతో సతమతమవుతున్న జార్ఖండ్‌లో ఈ ఏడాది మరింత దారుణంగా ఉంది. గత ఏడాది ఇదే సమయానికి 44,300 హెకార్టలో పంటలు సాగు కాగా, ఈ ఏడాది కేవలం 13,200 హెక్టార్లలో మాత్రమే విత్తులు పడినట్లు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.



ఆదివారం సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు సేవిస్తున్న సిఎం కెసిఆర్ దంపతులు

## ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు వేడుకల్లో సిఎం.. బందోబస్తులో సిపి

**హైదరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లోని ప్రసిద్ధ ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో ఆదివారం జరిగిన బోనాల వేడుకలకు సిఎం కెసిఆర్ సతీసమేతం గా పాల్గొనగా ఆయన వెంట మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి సహా పలువురు హాజరయ్యారు. కాగా ఈ సందర్భంగా ఆలయ పరిసరాలలో బందోబస్తును సిటీ కొత్వాల్ ఆన ంద్ స్వయంగా పర్యవేక్షించారు. కొత్వాల్‌తో పాటు సిటీ సాయుధ బలగం జాయింట్ సిపి శ్రీనివాసరావు, ఉత్తర మండల డిసిపి చందనా దీప్తి తదితరులు బందోబస్తు లో పాల్గొన్నారు. సిఎం కెసిఆర్ దంపతులు ఆలయంలో పూజలు చేసి వెళ్లెంత వరకు ఈ బందోబస్తు కొనసాగింది.

# తొందరపడొద్దు..

>> సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తొందరపడి ఎలాంటి నిర్ణ యాలు తీసుకోవద్దని కోరారు. బిజెపిలో ఎదురైన ఇబ్బందులను ఈటలకు చంద్రశేఖర్ వివరించారు. తాను పార్టీలో చేరి రెండున్న సంవత్సరాలు అవుతున్నా, ఇప్పటి వరకు ఎలాంటి పదవి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ చంద్రశేఖర్ తాను తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేవామని అన్నారు. తమకు ఉమ్మడి ఏజెండా ఉందని, అదే కెసిఆర్‌ను గద్దె దించడం కోసం అన్నారు. వరంగల్ రీజియన్ వరకే ప్రధాని మోడి మీటింగ్ జరిగిందని, అందువల్లే చంద్రశేఖర్‌కు పాస్ రాలేదన్నారు. అంతే తప్ప మరొకటి కాదని, పార్టీ బాగుండాలని ఈ భేటిలో చర్చ చేసినట్లు మాజీ మంత్రి చంద్రశేఖర్ చెప్పారని, పార్టీని ఎలా బాగుచేయాలో చెప్పానన్నారు. అంతేకాకుండా పలు సంచనల వ్యాఖ్యలు సైతం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి వరంగల్ పర్యటనలో చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. అవినీతి గురించి మాట్లాడటం కాదు, చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వ అవినీతిపై చర్యలు తీసుకుంటనే బిజెపిని ప్రజలు నమ్ముతారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అందరిని అరెస్టు చేశారని, ఒకరిద్దరిని ఎందుకు వదిలేశారని ప్రశ్నించారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడు మార్పు విషయంలో హైకమాండ్ తప్పుదు చేసిందన్నారు. బండి సంజయ్ పాదయాత్రతోనే బిఆర్‌ఎస్ ప్రత్యామ్నాయంగా తెలంగాణలో బిజెపి ఎదిగిందన్నారు. బిజెపి అధికారంలోకి వస్తుందన్న చర్చ ప్రజల్లో జరగడానికి బండి సంజయ్ కారణం అన్నారు. నియోజకవర్గంలో 2000 ఉన్న బిజెపి ఓట్లను బండి సంజయ్ 40వేలకు తీసుకుని వెళ్లారన్నారు. గతంలో ఏ అధ్యక్షుడు చేయని విధంగా పార్టీని బలోపేతంచేస్తే, ఎన్నికల ముందు బండి సంజయ్ తప్పించడం ఏమిటన్నారు. ఈటల రాజేందర్‌కు నామ్ కే వాస్తే పదవితో ఉపయోగం లేదన్నారు. లేని పదవిని సృష్టించి పదవిని ఇవ్వాల్సిన అవసరం ఏమిటలన్నారు. కేబినెట్ పదవిని డిమోషన్ చేసి, ఆయనకు ఇష్టంలేని అధ్యక్ష పదవిని ఇచ్చారని చంద్రశేఖర్ విమర్శించారు. అధ్యక్షుడి మార్పు వలన ఈటలతో సహా ఎవరూ సంతోషంగా లేరన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా మూడు సార్లు మంత్రిగా పనిచేసిన తనకు ప్రధానమంత్రి సభకు పాస్ ఇవ్వలేదన్నారు. బిజెపి ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. ఒక్కసారి ఎంపిగా పనిచేసిన వివేక్‌పార్టీలో పదవి ఉంది, కానీ తమ అనుభవాన్ని బిజెపి ఉపయోగించుకోవడం లేదన్నారు. తనలాంటి వారికి ప్రాధాన్యత ఇవ్వకుంటే దళితుల ఓట్లు బిజెపికి ఎలా వస్తాయన్నారు. ముఖ్యమంత్రులుగా పనిచేసిన చెన్నారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి కుటుంబాలే పార్టీలు మారాయన్నారు. తాముమారితే తప్పేంటని, పార్టీ నాయకత్వం తీరు మార్చుకోకుంటే తెలంగాణలో బిజెపి కష్టమన్నారు.

## వారం - వర్జ్యం

**10-7-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
అష్టమి రా.11-13; రేవతి రా.11-54
వర్జ్యం మ.12-26 ల 01-57
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**వృషభం:** అనుకోని సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగం లభిస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**కన్య:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. వాహన యోగం. మనస్పర్థలకు అవకాశం.

**వృశ్చికం:** గృహ సౌఖ్యం. వాహన యోగం. క్రయ-విక్రయాలు సామాన్యం.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కుంభం:** వృథా ఖర్చులుంటాయి. ఆకస్మిక సంఘటనలు జరుగుతాయి.

**మీనం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## ఖమ్మం సభకు దీటుగా కొల్లాపూర్ సభ

### కాంగ్రెస్ నేతల కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై9:** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరిక సందర్భంగా ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన సభ కంటే దీటుగా కొల్లాపూర్‌లో సభ నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు కసరత్తు చేస్తున్నారు. ఈనెల 20 తర్వాత మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరనున్నారు.ఈసందర్భంగా కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేస్తున్నారు. ఆదివారం మెయినాబాద్‌లోని ఓ రిసార్ట్‌లో పీసీసీ సీనియర్ నేత మల్లు రవి నేతృత్వంలో సమావేశమైన కాంగ్రెస్ నేతలు కొల్లాపూర్ సభ నిర్వహణపై చర్చించారు. జన సమీకరణ,సభ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. ఈనెల 20తర్వాత సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గురునాథ్‌రెడ్డి, వంశీచందర్‌రెడ్డి, వంశీకృష్ణ,జెడ్పీ చైర్మన్ సరిత, తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శులు చరణ్ కౌసిక్, అభిలాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఖర్చు 100 కోట్లు చేశామా?

>> నిర్వాకాలన్నీ బయట పెట్టారు. ఆయన పలువురు మీడియా ప్రతినిధులతో ఆఫ్ ది రికార్డుగా మాట్లాడిన ఓ ఆడియో క్లిప్ ఇప్పుడు వైరల్ అయింది. అందులో బిజెపి అధ్యక్షుడిడి కిషన్‌రెడ్డి నియామకం. అమిత్‌షా రాజకీయ చాణక్యంపై చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశ మయ్యాయి. ఈ క్రమంలోనే ఓ యూజర్ ఎమ్మెల్యే ఆడియోను ట్వీట్ చేయగా... కెటిఆర్ స్పందించారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ కేసులో మరొకరు అరెస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై9:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ కేసులో అరెస్టుల పర్వం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ కేసు దర్యాప్తులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్) వేగం పెంచడంతో నిందితులు ఒక్కొక్కరుగా బయటపడుతున్నారు. తాజాగా ఈ కేసులో మరొకరు అరెస్ట్‌అయ్యారు. సూర్యపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురానికి చెందిన ఎం.నాగరాజును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏఈ పేపర్‌ను నాగరాజు ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన ప్రభుత్వ అధికారి రమేశ్ నుంచి రూ.30లక్షల ఒప్పందంతో కనుగోలు చేసినట్లు గుర్తించింది. పరీక్ష రాసిన నాగరాజు 16వ ర్యాంకు సాధించినట్లుగా సిట్ అధికారులు నిర్ధారించారు. కాగా, నాగరాజు అరెస్ట్‌తో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 54కు చేరుకుంది.

# ఎంసెట్ కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేయని టాప్-200 ర్యాంకర్లు

**201 నుంచి 300 ర్యాంకుల్లో ఒక్కరే దరఖాస్తు.. 500లోపు కేవలం 14 మంది**

**138 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపు..**

**వాటిలో 88,972 సీట్లు.. 12వ తేదీవరకు వెబ్‌ఆప్షన్లకు అవకాశం**

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** తెంగాణ ఎంసెట్-2023లో టాప్ ర్యాంకర్లు ఎంసెట్ కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకోలేదు. టాప్-200 ర్యాంకర్లు ఒక్కరు కూడా ఎంసెట్ కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకోలేదు. 201 నుంచి 300 ర్యాంకుల వరకు కేవలం ఒక్కరే కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకోగా.. టాప్-500 ర్యాంకుల వరకు కేవలం 14 మంది మాత్రమే ఎంసెట్ కౌన్సెలింగ్‌లో దరఖాస్తు చేసుకున్నారు. టాప్-1000 ర్యాంకుల్లో కేవలం 90 మాత్రమే ఎంసెట్ కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. అంటే టాప్-1000 లోపు ర్యాంకులు వచ్చిన వారందరూ ఐఐటీ, ఎన్ఐటీల్లో చేరడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు.. తప్ప రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరడానికి ఇష్టపడటం లేదు.

**రాష్ట్రంలో 1.07 లక్షల ఇంజనీరింగ్ సీట్లు**

తెలంగాణ రాష్ట్రంలో ఈ యేడాది ఇంజనీరింగ్‌లో 1,07,039 సీట్లు అందుబాటులో ఉండనున్నాయి. వాటిలో కన్వీనర్ కోటాలో 76,359 సీట్లను భర్తీ చేయనున్నారు. మిగిలిన సీట్లు యాజమాన్య కోటాలో భర్తీ చేసుకోనున్నారు. గత నెల జూన్ 27న ప్రకటించిన ఇంజనీరింగ్ సీట్ల కంటే ఆదివారం ప్రకటించిన సీట్ల సంఖ్య పెరిగింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 138 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు గుర్తింపును ఇచ్చారు. వాటిలో 88,972 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రభుత్వ, యూనివర్సిటీ, యూనివర్సిటీ కాన్‌స్టిట్యూయంట్ కాలేజీలు 16 ఉండగా.. వాటిలో 4773 సీట్లు అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలో 2 ప్రైవేటు యూనివర్సిటీల్లో 1386 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా రాష్ట్రంలో 173 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో కలిపి 1,07,039 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 76,359 సీట్లు కన్వీనర్ కోటాలో సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్న 81,856 మంది**

ప్రాసెసింగ్ ఫీజు చెల్లించి స్లాట్ బుక్‌చేసుకోవడానికి శనివారంతో గడువు ముగిసింది. ఆదివారంతో సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా ముగిసింది. ఈ నెల 12 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 16న సీట్ల కేటాయింపు చేస్తారు. 16 నుంచి 22 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అకాశం కల్పించారు.

సెకండ్ ఫేజ్‌ను జులై 24, 25 తేదిల్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం. 26న సర్టిఫికెట్ వెరిఫికేషన్.. 24 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం. జులై 31న సీట్ల కేటాయింపు చేస్తారు.

సీటు పొందిన వారు జులై 31 నుంచి ఆగస్టు 2 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. ఫైనల్ ఫేజ్‌ను ఆగస్టు 4న దరఖాస్తులు. 5న సర్టిఫికెట్ వెరిఫికేషన్, 4 నుంచి 6 వరకు వెబ్ ఆప్షన్లు.. ఆగస్టు 9న సీట్ల కేటా యింపు చేస్తారు. సీటు పొందిన వారు ఆగస్టు 9 నుంచి 11 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.

సీటు పొందిన వారు ఆగస్టు 9 నుంచి 11 వరకు కాలేజీల్లో తప్పకుండా రిపోర్ట్ చేయాలని సాంకేతిక విద్య శాఖ కమిషనర్ వాకాటి కరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 81,856 మంది ఫీజు చెల్లించి స్లాట్ బుక్ చేసుకున్నారు. 66,215 వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఒక విద్యార్థి అత్యధికంగా 1,048 ఆప్షన్లు ఇచ్చాడు.



సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్ తదితరులు

## సాయిచంద్‌కు సిఎం కెసిఆర్ ఘన నివాళి

**హైదరాబాద్ (వనస్థలిపురం), జులై 9, ప్రభాతవార్త :** హస్తినాపురంలోని జిఎస్ఆర్ కన్వెన్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఛైర్మన్ వేద సాయిచంద్ దశదినకర్మ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సాయిచంద్ కుటుంబసభ్యులను పరామర్శించి ఆయన కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా మంత్రులు మహమూద్‌అలీ, సబితాఇంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, జగదీష్‌రెడ్డి, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సాయిచంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున సాయిచంద్ అభిమానులు, కళాకారులు ఆయనను గుర్తు చేసుకుంటూ పాటలు పాడారు.




ఆర్‌కె ఫౌండేషన్ 15వ వార్షికోత్సవాల్లో పాల్గొని ప్రసంగిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

## వృద్ధులకు సేవ చేయడం అభినందనీయం

### గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (బేగంపేట) జులై 9, ప్రభాతవార్త:** వృద్ధులకు సేవ చేయడం అంటే సాధారణ విషయం కాదని, ఈ దిశగా ఆర్కే ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. ఫౌండేషన్ 15వ వార్షికోత్సవాలు కంటోన్మెంట్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ లాభాపేక్ష లేకుండా డాక్టర్ రామకృష్ణ మదర్ థెరిసా వృద్ధాశ్రమన్ని స్థాపించి వారికి సేవచేయడం ప్రశంసనీయమన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సొంతపిల్లలే తమ తల్లిదండ్రులను రోడ్లపైన వదిలివేసిన సందర్భాలు ఉన్నాయని, అలాంటి సందర్భంలో సైతం ఏ ఆధారం లేని వృద్ధులను చేరదీసి వారికి అన్ని సదుపాయాలు చేయడం, వైద్యసేవలు అందించడం ప్రతి ఒక్కరూ అభినందించాల్సిన విషయమని అన్నారు. వైద్యవృత్తిని అభ్యసించిన వారు సంపాదనకు ప్రాధాన్యం ఇస్తున్న నేటిరోజుల్లో యువవైద్యుడు రామకృష్ణ ఇలాంటి సేవాకార్యక్రమాన్ని నిర్వ హించడం నిజంగా ఇతరులకు మార్గదర్శకం అన్నారు. డాక్టర్ రామకృష్ణ వృద్ధులకు సేవ చేస్తున్న తీరును తాను స్వయంగా చూసానని, ఇలాంటి సేవా కార్యక్రమాలకు తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్ చంద్రయ్య, పద్మశ్రీ అవార్డుగ్రహీత హనుమాన్‌చౌదరి తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మేనేజర్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన లష్కర్ జాతర

**అమ్మవారికి తొలిబోనం సమర్పించిన మంత్రి తలసాని కుటుంబం**

**దేశవిదేశాల నుంచి దర్శనానికి తరలివచ్చిన భక్తులు**

**దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, సిఎస్ శాంతికుమారి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, బిజెపి నేతలు ఈటల, మర్రి తదితరులు**

**హైదరాబాద్ (బేగంపేట) జులై 9, ప్రభాతవార్త:** సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతర అంగరంగ వైభవోపేతంగా ప్రారంభమైంది. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు,జోగినిల సందడి, డప్పుల చప్పుళ్ల నడుమ కోలాహాలంగా ప్రారంభమైంది. ఉదయం గం 3.30నిలకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తన కుటుంబంతో కల్సి వచ్చి అమ్మ వారికి తొలిబోనం సమర్పించారు. అనంతరం గం 4.15నిలకు అమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులను అనుమతించారు. అమ్మవారి దర్శనం కోసం మహిళలు వేకుల ఝామునుంచి క్యూలైన్లలో నిల్చుని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చు కున్నారు.




ఆదివారం ఆషాడ బోనాల జాతర సందర్భంగా అమ్మవారి దర్శ నానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డితోపాటు ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు దంపతులు అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించగా, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బంగారు బోనంతో అమ్మ వారికి మొక్కు చెల్లించారు. మంత్రులు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి. పలు కార్పోరేషన్ల ఛైర్మన్లు ఎమ్మెల్యేలు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఈటెల రాజేందర్, మర్రి శశిధరరెడ్డి తదితరు లుతోపాటు కాంగ్రెస్ నేతలు భట్టి విక్రమార్క, అంజన్ కుమార్‌యాదవ్, అనిల్‌కుమార్ యాదవ్, పోలీసు ఉన్నతాధికారులు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు అమ్మ వారి దర్శనానికి పోటెత్తారు. ఈ సందర్భంగా అమ్మ వారి ఆలయంతో పాటు ఆలయానికి వచ్చే అన్ని దారులలో పటిష్టమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలతో నిఘాను పర్యవేక్షించారు.

**పోటెత్తిన భక్తులు**

అమ్మ వారి దర్శనం కోసం పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు అమ్మ దర్శనం కోసం ఆలయానికి పోటెత్తారు. జంటనగరాలతో పాటు దేశ విదేశాల నుంచి అమ్మ దర్శనానికి తరలివచ్చి అమ్మవారికి పూజలుచేసి బోనం సమర్పించారు.

**రాష్ట్రంలో మంచి పాలన వస్తుంది : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి**

సికిందరాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాంళీ అమ్మవారి ఆశీస్సులతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో మంచిపాలన వస్తుందని, రాష్ట్రంలో ప్రజలకు మంచి పాలనను అందించే ప్రభుత్వం ఏర్పడనుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. అమ్మ వారు తెలంగాణ రాష్ట్ర ప్రజలను సుఖ సంతోషాలతో చల్లంగా కాపాడాలని ఆయన కోరుకున్నారు.



## దుస్తులు విప్పించి పైపులతో కొట్టారు

### మధ్యప్రదేశ్‌లో ఆదివాసి యువకుడిపై దారుణం

**భోపాల్, జులై 9:** మధ్యప్రదేశ్‌లో వరుస అమానవీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కొద్దిరోజుల క్రితం ఆదివాసీ వ్యక్తిపై ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేయగా, నిన్న మరో ఆదివాసీ యువకుడిని కొందరు వ్యక్తులు కిడ్నాప్ చేసి కదిలే కారులో చెప్పులతో చితకబాదారు. తాజాగా దొంగతనం ఆరోపణలతో మరో వ్యక్తిని నగ్నంగా కూర్చోబెట్టి దాడి చేసిన ఘటన మధ్యప్రదేశ్‌లోని సాగర్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో గుర్తు తెలియని వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు యువకులు ఓ యువకుడు దొంగతనం చేశాడని ఆరోపిస్తూ అతని దుస్తులు విప్పించి ఓ గదిలో బంధించి, ప్లాస్టిక్ పైపులతో దాడి చేస్తున్న దృశ్యాలను కొందరు సోషల్ మీడియా గ్రూప్‌లలో షేర్ చేశారు. ఈ వీడియోలోని దృశ్యాల ఆధారంగా సాగర్‌లోని మోతీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ధరమ్ కాంతా ప్రాంతంలో ఘటన జరిగినట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. వీడియో ఆధారంగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. బాధిత యువకుడిని, అతడిపై దాడికి పాల్పడిన వారిరి గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అభిషేక్ తివారీ తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఆదివాసీ యువకుడిపై ఓ వ్యక్తి మూత్ర విసర్జన చేస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ ఘటన మధ్యప్రదేశ్‌లో తీవ్ర రాజకీయ దుమారం రేపింది. ఈ కేసులో ప్రవేశ్ శుక్లా అనే వ్యక్తిని జాతీయ భద్రతా చట్టం కింద మధ్యప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ బాధితుడిని భోపాల్‌లోని తన నివాసానికి పిలిపించి స్వయంగా అతడి కాళ్లు కడిగి క్షమాపణ కోరారు.

# పోలీసు పహారాలో సికిందరాబాద్ బోనాల జాతర

**ఉజ్జయిని మహంకాళిసహా ఉత్తర మండల పరిధిలో ముగిసిన బోనాల వేడుకలు**

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రసిద్దిగాంచిన ఆషాడ మాస అమ్మవారి బోనాల జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. ఆషాడ మాసంలో మూడవ ఆదివారం అయిన జూలై తొమ్మిదవ తేదీన సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి దేవాలయం సహ ఉత్తర మండల పరిధిలోని అన్ని దేవాలయాలలో బోనాల వేడుక లు ధూం ధాంగా ముగిసాయి. ఉజ్జయిని మహంకాళి దేవాలయంలో భక్తుల తాకిడి ఊహించినట్లుగానే ఎక్కువగా వుండడంతో సామాన్యులు అష్టకష్టాలు పడ్డారు. ఈ దే వాలయంలో మంత్రులతో పాటు ఎంఎల్ఎలు, ఎంపిలు, ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో సాయంత్రం వరకు రద్దీ కొనసాగింది.

ఈ క్రమంలో రాం గోపాల్‌పేట్ పాత పోలీసు స్టేషన్ మార్గం నుంచి అమ్మవారి దేవాలయం మార్గం వరకు రహదారిని కేవలం భక్తుల కోసమే ఏర్పాటు చేశారు. ఉజ్జయిని అమ్మవారి దేవా లయం తరువాత ఉత్తర మండల పరిధిలోని ఐదు వందలకు పైగా అమ్మవారి దేవాలయాలలోనూ ఆదివారం నాడు బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.

ఆయా ప్రాంతాలకు చెందిన దేవాలయ కమిటీలు వేడుకలను ఘనంగా నిర్వహించాయి. ఇందుకోసం దేవాదాయ శాఖ కొంతమేర నిధులను సమకూర్చగా మిగతా వాటిని కమిటీలు ఏర్పాటు చేసుకున్నాయి. కాగా బోనాల వేడుకల సందర్భంగా ఉత్తర మండల పరిధిలో అనేకచోట్ల ట్రాఫిక్ రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. అయితే ఆదివారం నా డు సెలవు దినం అవడంతో భక్తులు మినహా ఇతర వర్గాల వారు పెద్దగా రోడ్లపైకి రాలేదు.

కాగా గడచిన రెండు వారాలుగా గోల్కొండ అమ్మవారి బోనాల వేడుకలు జ రగడం తెలిసిందే. ఇందులో భాగంగా పశ్చిమ మండల పరిధిలోని దేవాలయాలలో బోనాల వేడుకలు జరిగాయి. తాజాగా ఈ ఆదివారం నాడు ఉత్తర మండల పరిధి లోని దేవాలయాలలో బోనాల వేడుకలు జరిగాయి. కాగా ఉత్తర మండల పరిధిలో బోనాల వేడుకల కోసం రెండు వేల మందికి పైగా పోలీసులు బందోబస్తులో పాల్గొ న్నారు. వీరితో పాటు ఆయా ప్రాంతాలలో పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ పోలీసులు కూడా విధులు నిర్వహించారు. ఇక చివరగా వచ్చే ఆదివారం నాడు అంటే ఈ నెల 16వ తేదీన పాతబస్తీలోని ప్రసిద్ధ లాల్‌దర్వాజ అమ్మవారి దేవాలయంలో జరిగే బోనాల వేడుకలతో హైదరాబాద్‌లో ఆషాడ మాసం బోనాల జాతర ముగుస్తుంది. దీని త రువాత వచ్చే శ్రావణమాసంలోనూ కొన్నిచోట్ల అమ్మవారికి బోనాలు సమర్పించే ఆనవాయితీ వుంది.

## ఢిల్లీలో కుంభవృష్టి..

## రోడ్డుపై ఏర్పడిన భారీ గుంత!

**న్యూఢిల్లీ, జులై 9:** వరుణుడి ప్రతాపంతో ఉత్తరాది ప్రాంతాలు విలవిలలాడుతున్నాయి. ఢిల్లీ సహ పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు రోడ్లన్నీ జలమయం కావడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో హస్తినలో సోమవారం స్కూళ్లకు సిఎం కేజ్రీవాల్ సెలవు ప్రకటించారు. గడిచిన 24 గంటల వ్యవధిలో ఢిల్లీలో 153 మిల్లీమీటర్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. 1982 తర్వాత ఒక్కరోజు ఇంత భారీగా వర్షపాతం నమోదు కావడం ఇదే తొలిసారని వాతావరణశాఖ వెల్లడించింది.



1982జులై 25న 169.9 మిల్లీమీటర్లవర్షపాతం నమోదు కాగా, శనివారం నుంచి ఆదివారం ఉదయం 8.30 గంటల వరకు 153 మిల్లీమీటర్ల మేర రికార్డుస్థాయి వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండటం, వాతావరణశాఖ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని సోమవారం అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు సిఎం కేజ్రీవాల్ ట్విటర్‌లో పేర్కొన్నారు. రోహిణి సెక్టార్ 23లో రహదారికి భారీ గుంత ఏర్పడింది.

ఇటీవల జనక్‌పురి ప్రాంతంలో రహదారికి భారీ గుంత ఏర్పడిన ఘటనను ప్రజలు ఇంకా మరిచిపోకముందే ఈ రోజులు రోహిణి సెక్టార్ 23లో రోడ్డు కూలడంతో ప్రజలుషాక్ అయ్యారంటూ ఢిల్లీ బిజెపి అధికార ప్రతినిధి ఖేంచంద్ శర్మ ఓ ఫొటోను ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఢిల్లీ ప్రజలు వర్షంతో నిండిన రోడ్లపై నడవడానికి భయపడుతున్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తులకు సిద్ధం

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** గృహలక్ష్మి పథకాన్ని అమలు చేసేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. అయితే గృహలక్ష్మి పథకానికి సంబంధించి దరఖాస్తులను ఎప్పడి నుండి స్వీకరించాలనే దానిపై ప్రభుత్వం నుండి గ్రీన్‌సిగ్నల్ రావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. దరఖాస్తులు చేసుకునేందుకు సమయం ప్రకటించగానే వాటిని పొందుపరచేందుకు వెబ్ సైట్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. దరఖాస్తు, లబ్దిదారుల వివరాల కోసం వెబ్ పోర్టల్, యాప్‌ల నిర్వహణ బాధ్యతను సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్‌కు అప్పగించారు.

# తెలంగాణలో టమాటాలు, పచ్చిమిర్చి చోరీ

**మార్కెట్లలో రాత్రిళ్లు వ్యాపారుల కాపలా**

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** మార్కెట్లలో టమాటాలు, పచ్చిమిర్చి ధరలు తారాస్థాయికి చేరుకోవడంతో ఇప్పుడు వ్యాపారులకు పెద్ద తల నొప్పిగా మారింది. కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో విచిత్ర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. సామాన్యులు కొనుగోలు చేయలేనంతగా వాటి ధరలు పెరిగిపోవడంతో ఇప్పుడు దొంగల దృష్టి వాటిపైనే పడింది. కూరగాయల మార్కెట్లలో దొంగలు కూరగాయలను దోగిలిస్తున్నారు. ఇటీవల తెలంగాణలోని ఒక రైతు పొలంలో టమాటాలను దొంగతనంగా కోసుకుపోతే, తాజాగా అమ్ముకునేందుకు మార్కెట్‌లో ఉంచిన టమాటాలు, పచ్చిమిర్చి తదితర కూరగాయలను రాత్రికి రాత్రే ఎత్తుకు పోయారు. దీంతో వ్యాపారులు రాత్రి సమయాల్లో మార్కెట్లలోనే కాపలా కాస్తున్నారు. ఈ దొంగతనం సీసీ కెమెరాల్లో రికార్డయింది.

కూరగాయల రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఇక టమాటా, పచ్చిమిర్చి కొనాలంటే వినియోగదారులకు నోట మాట రావడం లేదు. ఇప్పటికే కిలో టమాటా ధర సెంచరీని దాటింది. పచ్చిమిర్చి కూడా రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది. దీంతో దొంగలు కూరగాయలపై దృష్టి కేంద్రీకరించారు. రాష్ట్రంలోని మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మార్కెట్‌లోని కూరగాయల దుకాణంలో శుక్రవారం రాత్రి దొంగలు పడ్డారు. టమాటా, పచ్చిమిర్చి బాక్సులను ఎత్తుకెళ్లారు. గాంధీ సెంటర్‌లోని కూరగాయల మార్కెట్‌లోని ఓ కూరగాయల వ్యాపారి దుకాణం నుండి టమాటా, పచ్చిమిర్చి, చిక్కుడు, బెంట వంటి కూరగాయలు చోరీకి గురయ్యాయి. అర్థరాత్రి వేళ గుర్తు తెలియని దుండగులు ట్రాలీలో వచ్చి కూరగాయలను ఎత్తుకెళ్లారు. ఉదయం యజమాని వచ్చి చూసేసరికి కూరగాయల షాపు గందరగోళంగా ఉంది. కూరగాయలన్నీ చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. దీంతో బాధిత వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కూరగాయల చోరీ వల్ల దాదాపు 50 వేల రూపాయల వరకూ నష్టం జరిగిందని ఫజర్యాదులో పేర్కొన్నారు. కూరగాయల రేట్లు విపరీతంగా పెరగడంతో ఈ చోరీ జరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కొందరు వ్యాపారులు రాత్రి వేళ్లలో దుకాణం వద్దే కాపలాగా పడుకుంటున్నారు.



## తెలంగాణ ప్రజల సేవకు బిజెపి సర్వదా సిద్ధం

### మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న జెపినడ్డా

**హైదరాబాద్ (బేగంపేట) జులై 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల సేవకు బీజేపీ ఎల్లప్పుడూ ఉండేలా చూడాలని అమ్మ వారిని కోరుకున్నట్లు భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. ఆషాడ బోనాల జాతర సందర్భంగా ఆదివారం ఆయన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్,మాజీ మంత్రి మర్రి శశిధరరెడ్డిలతో కల్సి వచ్చి అమ్మ వారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీకని, దీనిని కాపాడు కునేందుకు భారతీయ జనతాపార్టీ ఎల్లప్పుడూ సిద్దంగా ఉంటుందన్నారు.

### ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి

# త్వరలో కాంగ్రెస్‌లోకి దామోదర్‌రెడ్డి?

**నాగర్‌కర్నూల్‌లో కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 9:** కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి త్వరోనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతారని ప్రచారం జరుగుతోంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయాన్ని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి హాజరయ్యారు. ఇప్పుడు ఈ విషయం రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. ఇటీవలే దామోదర్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరుతారనే ఊహాగానాలు వినిపించాయి. అయితే ఆయన మాత్రం అటు అధికార పార్టీ,ప్రభుత్వ కార్యక్రమాలకు విధిగా హాజరవుతూ వచ్చారు. కొద్దిరోజుల క్రితమే గద్వాలలో ఏర్పాటు చేసిన సిఎం కెసిఆర్ సభకు... దామోదర్‌రెడ్డి హాజరయ్యారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా బాధితులకు అందజేశారు. కానీ ఇప్పుడు ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆసక్తికరంగా మారింది. దీంతో అనధికారికంగా దామోదర్‌రెడ్డి ఆయన కుమారుడు రాజేశ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు నాగర్‌కర్నూల్ అభ్యర్థిత్వంపై ధీమాగా ఉన్న మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డితో ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డి ఎడముఖంగా పెడ ముఖంగా ఉన్నారు. ఇటీవలే కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి,దామోదర్‌రెడ్డి, ఆయన కుమారుడు రాజేశ్‌రెడ్డి కలిశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు గురించి చర్చించారు. మల్లు రవితో భేటీ అనంతరం దామోదర్‌రెడ్డి స్పందించారు. నాగం జనార్ధన్‌రెడ్డితో మాట్లాడిన తర్వాత తన తుది నిర్ణయం ఉంటుందని వివరించారు. నాగంతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న ఆయన... కొన్ని ఇబ్బందఉలు వచ్చి కాంగ్రెస్ నుంచి పార్టీని వీడినట్లు పేర్కొన్నారు. తాను 20 యేళ్లు కాంగ్రెస్‌లో పని చేశానని దామోదర్‌రెడ్డి తెలిపారు. మళ్లీ అదే పార్టీలోకి వెళ్లేందుకు ఆయన సిద్దమయ్యారని తెలుస్తోంది. ఈ క్రమంలోనే నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొనడం చర్చనీయాంశంగా మారింది. ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతారని తెలుస్తోంది.

## ఎస్వీగోశాలలో మరో రికార్డు!

### అద్దెగర్భంతో సాహివాల్ ట్విన్స్ ఆవుదూడల జననం

**తిరుమల, జులై 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం పూర్తిగా దేశీయగోవుల పోషణపై దృష్టిసారించి, ఆదిశగా 200వరకు దేశీయగోవులను తీసుకువచ్చి ఇక్కడ పూర్తిగా స్వచ్ఛమైన పాలు, పెరుగు, నవనీతం, నెయ్యిసేకరించి గోవిందుని సేవలో వినియోగిస్తున్నారు. తిరుమల, తిరుపతి లోని ఎస్వీగోశాలలో దేశీయ గోవులను పోషించ డానికి, ఉత్పత్తిచేయడానికి ఇప్పటికే చేపట్టిన అద్దెగర్భంతో దూడలజననంలో రెండవసారి రికార్డు సృష్టించారు. తొలివిడతగా అద్దెగర్భంతో సాహివాల్ ఆవుదూడకు జన్మనిచ్చిన దేశీవాళీ గోవు గిర్‌ఆవు అద్దెగర్భంలో పిండమార్పిడి పద్దతిలో రెండవసారి శనివారం రాత్రి ట్విన్స్ సాహివాల్ అవుదూడలు జన్మించాయి. ఇప్పటికే దేశీయ సాహివాల్ దూడల పుట్టుకపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. గోశాలలో దేశీయ గోవులను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిచేసిన రెండు పిండ మార్పిడులను గిర్ ఆవు అద్దెగర్భంలో ప్రవేశ పెట్టి రెండు దూడలకు జన్మనిచ్చేలా చూశారు. సాధారణంగా అద్దెగర్భంలో రెండు పిండాలు ప్రవేశ పెట్టినా రెండు దూడలు పుట్టడం అరుదుగా భావిస్తున్నారు.

వార్త

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

-సత్యసాయి బాబా

# చుక్కలు చూపిస్తున్న ధరలు

స్వాతంత్ర్యనంతరం నిత్యవసర సరుకుల ధరల వ్యాపారంపై ప్రభుత్వ ఆజమాయిషీ ఉంది. ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమేకాక సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై అధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు వాటిని అనివార్యంగా మార్కెట్‌కి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు, ఈధరలకు పెద్దతేడా లేకుండా అమ్మకాలు జరగాలి. ప్రతి మార్కెట్లో కిరాణం షాపుముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి.

**లకావత్ చిరంజీవి నాయక్**

దేశంలో రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలతోపాటు కూరగాయల ధరలు అమాంతంగా పెరగడంతో సామాన్య ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి.రోజువారి ఆదాయం మూరెడైతే ఖర్చు మాత్రం బారెడవుతుండటంతో బతుకు ఎలా సాగించాలన్న సందిగ్ధంలో పేద, మధ్యతరగతి కుటుంబాల ప్రజలు తల్లడిల్లుతున్నారు. ప్రతిరోజూ ధరలు పెరుగుతుండడంతో సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. నిత్యవసర కూరగాయల ధరలు రోజురోజుకు పెరగడంతో పట్టపగలే వినియోగదారుడికి చుక్కలు కనిపిస్తున్నాయి. చిల్లర దుకాణాల నుంచి సూపర్ మార్కెట్ల దాకా వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయి. దీంతో కేంద్రప్రభుత్వం ధరలను ఇష్టారాజ్యంగా పెంచేస్తున్నది. దీంతో సామాన్య ప్రజలు ఇంటి నుండి మార్కెట్‌కు వెళ్లాలంటే జంకుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలను పెంచే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వాలు ప్రకటించినా ఆ దిశలో అధికారుల చర్యలు లేకపోవడంతో వినియోగదారులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా పెరిగిన ధరలతో సామాన్య ప్రజల బతుకులు అస్తవ్యస్తంగా మారింది. దీనికి ఉదాహరణ కూరగాయలు మార్కెట్లో టమాట, పచ్చి మిర్చి ధరలే నిదర్శనం. దేశంలో ఉండే పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన సామాన్య ప్రజలు ఏకూరకు అయినా వాడే టమాట రోజురోజుకు విపరీతంగా కొనలేని ధరలతో పెరుగుతుంది. ప్రతిరోజు సుమారు కిలోకు 200 రూపాయల నుండి 300 రూపాయల వరకు ధరలు పలుకుతుంది.ఇక మిర్చి అయితే కొనలేక వెనుక తిరుగుతున్నారు. ఇక నిత్యవసర వస్తువుల ధరలు మంచి నూనె, పాలు, పప్పులు రాకెట్ వేగంతో దూసుకుపోయే పరిస్థితి ఈ దేశంలో ఉన్నది. దేశంలో సుమారు 27శాతం మంది సామాన్యపేద ప్రజలు పప్పువాడకం మానేశారు. నిత్యవసర వస్తువులు వాడడం తగ్గించారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ధరల నియంత్రణకు సవరణ చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఎలా ఓటు రాబట్టుకోవాలో అనే ఆలోచనలో పథకాలు రచిస్తున్నారు తప్ప దేశ ప్రజానీకం ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో కనీసం ఆలోచన కూడా చేయకపోవడం శోచనీయం. మొక్కుబడి పర్యటనలు చేయడం ద్వారా అసలు సమస్యలకు పరిష్కారం లభించదు అని ఇకనైనా గ్రహించాలి. దేశంలో చాలా మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడం పాలకులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. దీనికి తోడు దేశవ్యాప్తంగా జులైనెల ప్రారంభమైనా సరైన వర్షపాతం నమోదు కాలేదు. తూతూ మంత్రంగా వర్షాలు పడతాయని వాతావరణశాఖ తెలుపుతుంది. ఇటువంటి పరిస్థితుల్లో రైతులకు



లాభసాటిగా వ్యవసాయరంగం మార్చేందుకు పాలకులు నూతన విధానాన్ని ప్రవేశపెట్టాలి. నూతన వంగడాలు పంటల సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పించాలి. రాబోయేకాలంలో ఆహార ఉత్పత్తులకు ఆటంకం లేకుండా చూడాలి. తద్వారా దేశ జనాభా అనుగుణంగా ఆహారధాన్యాలు భద్రత కల్పించవచ్చు. అధిక ధరలకు కళ్లెం వేయవచ్చు. అదే సమయంలో పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే అవకాశం ఉంటుంది అని గ్రహించాలి. జీఎస్టీ నెలకు లక్షా యాభై కోట్ల రూపాయలు సమకూరినా సెన్సెక్స్, నిఫ్టీ వంటివి లాభాల బాటలో పయనించినా నిత్యవసర వస్తువుల ధరలు మాత్రం నియంత్రణ చేయకుండా ప్రజలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశం వాస్తవ అభివృద్ధి సాధించలేదు అని గ్రహించాలి. మార్కెట్లో కూరగాయల ధరలు కిరాణా సరుకులతో పోటీ పడుతున్నాయి. మేమేమీ తక్కువ కాదు అనుకుంటున్నాయేమో ఆ మాటకొస్తే డీజిల్, పెట్రోల్, విద్యుత్, వంట గ్యాస్, నిత్యవసర ధరలతో సైసై అంటున్నాయి. నిత్యవసర ధరలతోపాటు కూరగాయల ధరలు రోజురోజుకు ఆకాశం అంటుతూ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నాయి. వడగాల్పు దెబ్బ తగిలినా కోలుకోవచ్చు. కానీ కూరగాయాల దెబ్బ తగిలితే మాత్రం కోలుకోలేమని ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరి ఇంట్లో వాడుకునే నిత్యవసర ధరలతోపాటు కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. రోజువారీ కూలీ చేసే ప్రజలు మూడుపూటలు తిండి తినలేని పరిస్థితి ఎదురవుతుంది. ప్రజలకు అవసరమయ్యే ఏదో ఒక వస్తువుకు ధర రోజురోజుకు విపరీతంగాపెరగడంతో నిత్యంప్రజలు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ధరలు పెరుగుతున్న వేల పేదలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తున్నది. పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు ఎవరికీ పట్టడం లేదు. ప్రజలు ఇంట్లో నుంచి మార్కెట్‌కి వెళ్లాలనుకుంటే కనీసం నెలకు సరిపడా నిత్యావసర వస్తువుల కొనాలంటే సుమారు మూడువేల రూపాయల నుండి నాలుగువేల రూపాయల వరకు తీసుకెళ్తేనే ఒక్కపైసా కూడా మళ్లీ మిగలడం లేదు. వారానికి సరిపడా కూరగాయలను కొనాలని మార్కెట్‌కి వెళ్లాలనుకుంటే ఐదువందల రూపాయల నుండి వెయ్యి రూపాయల వరకు ఖర్చు అవుతుందని సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్వాతంత్ర్యనంతరం నిత్యవసర సరుకుల ధరల వ్యాపారంపై ప్రభుత్వ ఆజమాయిషీఉంది. ధరలు పెరిగిన సందర్భాల్లో ప్రభుత్వం ధరలు నిర్ణయించడమేకాక సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం ప్రత్యేక అమ్మకపు దుకాణాల ద్వారా ప్రజలకు తక్కువ ధరలకు సరుకులు అందించాలి. వ్యాపారస్తుల సరుకుల నిల్వపై అధికారుల నియంత్రణ ఉండాలి. నియంత్రణకు మించి సరుకులు ఉంటే వ్యాపారస్తులు దాని అనివార్యంగా మార్కెట్‌కి విడుదల చేయాలి. సరుకులు మార్కెట్లోకి రాగానే గత ధరలకు, ఈధరలకు పెద్దతేడా లేకుండా అమ్మకాలుజరగాలి. ప్రతి మార్కెట్లో కిరాణం షాపుముందు ధరల బోర్డు పెట్టాలి. దాన్ని తప్పకుండా అమలుపరచాలి.సామాన్యప్రజలు కూలీచేసిన వారి మొత్తం సంపాదన ఇంటిఖర్చులకే సరిపోతోంది.రోజురోజుకు పెరుగుతున్న ధరలతో దిక్కుతోచనిస్థితిలో సామాన్యమధ్యతరగతి ప్రజలున్నారు. ●

# క్రికెట్‌లోను తగ్గని పాకిస్థాన్ లొల్లి!


ఎప్పుడు ఏ పరిస్థితి ఎదురయినా సరే భారత్‌ను ఆడిపోసుకోవడం దాయాది దేశానికి పరిపాటిగా మారుతూ వస్తోంది. రాజకీయాలనుంచి భౌగోళిక ఉద్రిక్తతలపైన, ఆర్థిక వాణిజ్యరంగాల్లోను ఏరంగంలోకూడా భారత్‌ను వదిలి పెట్టిన పాపానపోలేదు. చివరకు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొందిన క్రికెట్‌లోకూడా పాకిస్థాన్ లొల్లి చేస్తునే ఉంది. ఈ యేడాది పాకిస్థాన్ నిర్వహించాల్సి ఉన్న ఆసియాకప్‌కు రాకుంటే తాము వన్డే వరల్డ్‌కప్‌కు రాబోమంటూ ఖరాఖండిగా తేల్చిన పాకిస్థాన్ ఒకవేళ భారత్ జట్టు పాకిస్థాన్‌లో పర్యటిస్తే వారి భద్రతకు పూచీగా నిలుస్తుందా అన్నది మాత్రం స్పష్టత ఇవ్వలేదు. ఈ పరిస్థితుల్లో 2020 నుంచి కూడా పాకిస్థాన్‌లో పర్యటించేందుకు భారత్ జట్టు భద్రతా కారణాలరీత్యా వెళ్లడం మానుకుంది. ఈసారి కూడా ఆసియాకప్ పోటీలు పాకిస్థాన్‌లోనే జరిగితే అందుకు వెళ్లబోమని భారత్ తెగేసి చెప్పింది. దీనితో పాకిస్థాన్ కూడా అందుకు ప్రతిగా తాము వన్డే వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇస్తున్న భారత్‌కు వెళ్లబోమంటూ భీష్మించుకుని కూర్చుంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్‌గా బిసిసిఐ కార్యదర్శి జైషా వ్యవహరిస్తుండటంతో ఇపుడు ఐసిసి జోక్యం అనివార్యం కావడం అందుకు అనుగుణంగానే ఐసిసి పాకిస్థాన్ క్రికెట్‌బోర్డుకు క్లాస్ తీసుకోవడంవల్లనే ఇపుడు ఆసియా కప్ ఆతిథ్యానికి ఎట్టకేలకు హైబ్రిడ్ మోడల్‌కు అనుమతినిచ్చింది. గతనెల మధ్యస్తం వరకూ కొనసాగిన ఈ రగడచివరకు ఐసిసి జోక్యంతోనే సద్దుమణిగింది. నాలుగు మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోను మిగిలిన తొమ్మిది మ్యాచ్‌లు శ్రీలంకలోను నిర్వహించేందుకు అంగీకారం కుదిరింది. అంతా బాగానే ఉంది. ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌పరంగా చూస్తే పాకిస్థాన్ అనుసరించిన మొండివైఖరికి ఐసిసి ఝలక్ ఇచ్చిందనే చెప్పాలి. భారత్‌లో ఆడే పరిస్థితిలేదని, అందుకు భారత్ మాజట్టుకు జవాబుదారి అవుతుందా అంటూ లెక్కలేనన్ని ప్రశ్నలు గుప్పించింది. మాజీ ఛైర్మన్ రమీజ్‌రజా నుంచి ప్రస్తుత ఛైర్మన్ నజమ్‌సేథీవరకూ నరేంద్రమోడీ స్టేడియంలో అయితే ఆడబోమని వేదికలు మార్చాలంటూ గొణిగింది. ఏదో ఒకరూపంలో భారత్‌కు క్రికెట్‌రంగంలో ఉన్న పట్టుపై దెబ్బకొట్టాలన్న కుట్రలే పాకిస్థాన్‌కు ఆది నుంచి అలవాటుగా మారాయి. వాస్తవానికి అఫ్ఘానిస్థాన్, బంగ్లాదేశ్, భారత్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక దేశాలు ఆసియా క్రికెట్ మండలిలో సభ్యదేశాలుగా ఉంటున్నాయి. ఆసియా కప్ రగడ వీడిందనుకుంటే ఇపుడు భారత్ నిర్వహిస్తున్న వన్డే వరల్డ్‌కప్‌కు సవాలక్ష షరతులు విధించి పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మరీ బయట పెట్టుకుంది. గతంలో క్రికెట్‌నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రధాని అయిన ఇమ్రాన్ ఖాన్ హయాంనుంచి ప్రస్తుత షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో కూడా ఇదే లొల్లి కొనసాగుతోంది.భారత్‌కు తమ జట్టును పంపించేముందు పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లున్న వేదికలవద్ద భద్రతా ఏర్పాట్లు పరిశీలనకు ఒక ఉన్నతస్థాయి బృందాన్ని పంపించాలని నిర్ణయించింది. అక్టోబరులోప్రారంభిస్తున్న ఈటీమ్‌కు పాక్ విదేశాంగమంత్రి క్షుణ్ణంగా పరిశీలిస్తారు.అన్నికోణాలనుంచి భారత్‌వైపు నుంచి తమకు ఎదురయ్యే ముప్పు ఏదైనా ఉందా అంటూ శోధించి నివేదిక ఇచ్చినతర్వాత పాకిస్థాన్ తన దేశ క్రికెట్‌బోర్డుకు వన్డే వరల్డ్‌కప్ జట్టును పంపించేందుకు అనుమతినిస్తుంది. ఇప్పటికే ఐసిసి, బిసిసిఐలు వన్డేవరల్డ్‌కప్ షెడ్యూలును విడుదలచేసాయి. ఈతరుణంలో పాకిస్థాన్ జట్టు ఆడే మ్యాచ్‌లున్న క్రికెట్ నగరాలను సందర్శించి స్వయంగా గ్రౌండ్‌లోకి వెళ్లి అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నివేదిక ఇస్తుంది. ఇందుకోసం పాక్ తాత్కాలిక ఛైర్మన్ జకాఅష్రాఫ్‌ను ఐసిసి సమావేశానికి హాజరుకావాలని ఆదేశించడంతో అటుగా ఇపుడు వన్డే వరల్డ్‌కప్‌పైనే చర్చించేందుకు వెళ్లారు. ఏది ఎలా ఉన్నా క్రీడలకు రాజకీయాలకు ముడిపెట్టి చూడటం మంచిపద్ధతి కానేకాదు. ప్రతిభ ఎక్కడ ఉన్నా ప్రోత్సహించి పైకి తీసుకురావడం పాలకుల ముందున్న తక్షణకర్తవ్యం. అంతేకాని భౌగోళిక ఉద్రిక్తతలు,రాజకీయాలు, కుట్రలు కుతంత్రాలు, మిలిటెంట్ల జొరబాట్లను ప్రోత్సహిస్తూ చివరకు ప్రపంచ వ్యాప్త ఆదరణ పొందిన క్రికెట్‌లోకూడా తనవంతు వక్రబుద్ధిని ప్రదర్శిస్తే పాకిస్థాన్‌ను ఆ దేశ క్రికెట్‌బోర్డును క్రికెట్ అభిమానులు క్షమించరు. ఎక్కడైనా మ్యాచ్‌లు ఆడతాం, ఏస్టేడియంలో ఎక్కడ నిర్వహించినా మా సత్తా చూపిస్తామని జబ్బలు చరుచుకుంటున్న పాక్‌జట్టును చూసిఅయినా ఆదేశం ఎందుకు ముందుకురావడంలేదన్నది అంతుబట్టని రహస్యం. కేవలం రాజకీయం కోసమేనా పాకిస్థాన్ ఈ నాటకాలు ఆడుతున్నదనడానికి అటు ఆసియాకప్, ఇటు వన్డేవరల్డ్‌కప్‌లో చూపుతున్న ఆంక్షలు, షరతులు ప్రత్యక్ష నిదర్శనంగా మారతాయనడంలో ఎలాంటి సందేహంలేదు. నిరంతరం సరిహద్దుల వెంబడి డ్రగ్స్ స్మగ్లింగ్‌ప్రోత్సహించడం, ఆపైన అంతర్జాతీయ సరిహద్దురేఖ వెంబడి మిలిటెంట్ చొరబాట్లను ప్రేరేపించడం భారత్‌లో అశాంతిని రెచ్చగొట్టాలన్న కుట్రలే తప్ప స్నేహపూరితవాతావరణంలో ఇరుదేశాలు కనీసం క్రికెట్‌లో అయినా చేయిచేయి కలిపి ముందుకు నడిస్తే ప్రపంచ దేశాలు సైతం ఎంతో సంతోషిస్తాయని పాకిస్థాన్‌కు ఇప్పటికీ తెలియడంలేదు. ఇమ్రాన్‌ఖాన్ హయాంలో పెచ్చుమీరిన ఉద్రిక్తతలను కనీసం షరీఫ్‌ప్రభుత్వంలో అయినా తగ్గుతాయని, ఇరుదేశాల మధ్య స్నేహం చిగురిస్తుందని అందరూ ఆశించారు. కనీసం క్రికెట్‌నుంచి అయినా ఆ మైత్రికి బీజం పడుతుందని క్రికెట్ అభిమానులు ఆశించారు. కానీ ఆ దిశగా ముందుకు అడుగులు పడలేదు సరికదా మరింతగా ఆంక్షలు పెడుతూ గొంతెమ్మ కోరికలు కోరి పాకిస్థాన్ మరోసారి క్రికెట్ ప్రపంచంలో చులకన అయిందని తెలుసుకోకపోతే క్రీడలరంగంలో కూడా అభాసుపాలు కాకతప్పదు.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్య ఔషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మాటల ద్వారా నీ శత్రువుని మిత్రునిగా మార్చుకోలేకపోవచ్చు. కానీ మిత్రుని శత్రువుగా మార్చుకోవచ్చు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

# మానవ అక్రమ రవాణా ఇకనైనా ఆగేనా?

**డాక్టర్ కోలావాలం రామ్‌కిశోర్**

ప్రపంచవ్యాప్తంగా అనాధలైన బాల,బాలికలను అపహరించే దొంగల ముఠాలు తయారయ్యాయి.వీరుకాసుల కోసం కక్కుర్తిపడి, పిల్లలను సుదీర్ఘ ప్రాంతాలకు వివిధ పద్ధతుల్లో తరలిస్తున్నారు. ఇలా వీరిని అక్రమ రవాణా చేసి వివిధ అసాంఘిక చర్యలకుపాల్పడే అక్రమ వ్యాపారులకు వారిని అమ్మేస్తున్నారు. నేడు డ్రగ్స్,ఆయుధాలు అక్రమ రవాణా సరసన, మానవ అపహరణ,రవాణా కూడా నేర ప్రపంచంలో లాభదాయక వ్యాపార వస్తువుగా చెలామణి అవుతుంది. ఇలా అపహరణకుగురైన బాలబాలికలను బానిసలుగా మార్చి గనులలో, ఫ్యాక్టరీలలో వెట్టిచాకిరీ చేయిస్తారు. కొందరిని లైంగిక అవసరాలకు వాడుకుంటారు. ఇలా మనుషులను అక్రమ రవాణా చేసే ముఠాలకు ఇండియా కూడా ఒక లాభసాటి వ్యాపారఅడ్డాగా మారిపోయింది. ఇదే విషయాన్ని 2018లోనే అమెరికా విదేశాంగ శాఖ నివేదికలో వెల్లడించింది.ముఖ్యంగా అందంగా ఉన్న పేద,అనాధ యువతులను ఉద్యోగాలు, సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తామని ప్రలోభపెట్టి వారిని లోబరుచుకుంటారు. ఇటీవల బంగ్లాదేశ్ నుంచి అందమైన అమ్మాయిలను కోల్‌కత్తా తీసుకువచ్చి వ్యభిచార కూపంలో దించిన ఉదంతాలెన్నో పత్రికలలోచూశాం. వారిలో వయసు ఉడిగిపోయిన వారి నుండి మూత్రపిండాలు, కాలేయాలు, అంగట్లో సరుకులైనాయి. ఇలాంటి దారుణ దందా కథనాలు కూడా చదివాం. ఇలాగే నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ నుండి ఇటువంటి తరలింపులు నేటికీ కొనసాగుతున్నట్లు తాజా కథనాలు తెలుపుతున్నాయి. ఇలా ఇరుగుపొరుగు దేశాల నుండి తరలించిన అమ్మాయిల్ని ముంబై, ఢిల్లీ,హైదరాబాద్ నగరాలకు చేర్చి ఆపైన పశ్చిమ ఆసియా, ఆగ్నేయాసియా దేశాలకు అక్రమ రవాణా చేస్తున్నట్లు సంబంధిత అధికారులే వెల్లడిస్తున్నారు. ఇలా అక్రమ రవాణాలో చిక్కుకొని తెలివిగా తప్పించుకున్న వారి కోసం వసతిగృహాలు ఏర్పరిచి, వారికి జీవనోపాధి కల్పించాలన్న సూచనలు గతంలోవినిపించాయి.ఆ స్ఫూర్తిని బలపరుస్తూ, సరిహద్దుప్రాంతాల్లో ప్రత్యేకవసతి గృహాలు ఏర్పాటునిమిత్తం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతప్రభుత్వాలు ముందుకువస్తే సహకరించడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తపరిచింది. ఈ పునరావాస కేంద్రాలలో బాధితులకు ఆశ్రయం,ఆహారందుస్తులు, ప్రాథ



మిక ఆరోగ్య సదుపాయాలు వంటివి సమకూర్చాలని నిర్ణయించారు.లోగడ బీహార్, మణిపూర్,మేఘాలయ తదితర రాష్ట్రాల్లోని బాలల సంరక్షణ కేంద్రాలు వెలిశాయి. అయితే అవి అసలు లక్ష్యాలనువిస్మరించి 'కంచేచేను మేసినట్లు'గా వక్రమార్గంపట్టాయి. ఉదాహరణకు ముజాఫర్‌పుర్ సంరక్షణ కేంద్రంలో ఆశ్రయం పొందిన 34 మంది బాధిత బాలికలపై లైంగిక దాడులు చేసిన దురాఘాతం బయటపడింది. సుప్రీంకోర్టు ఈ కేసును అత్యంత తీవ్రమైన విషయంగా పరిగణించింది.ఈమధ్య కొత్తగా సరిహద్దు ప్రాంతాల్లో నెలకొల్పుతామంటున్న వసతి గృహాల్లో ఇటువంటి నేరపూరిత చర్యలేమీ పునరావృతంకాకుండా ప్రభుత్వాలు తగిన కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.నేటికీ దేశంలో రోజుకు సగటున వందమందికిపైగా పిల్లలు అదృశ్యమైపోతు న్నారంటూ బచపన్ బడావో ఆందోళన్ అనే స్వచ్ఛందసంస్థ 2013లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది.అలాంటి వారిని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంద్వారా వారి ఆచూకీ కనిపెట్టాలని కోరింది. పటిష్టసంకల్పంతో సరైన కార్యాచరణతో రాష్ట్రాలుపూనుకోవాలని ఆ సంస్థ అభ్యర్థించింది.అయినాకేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వాలు తమఉదాసీనతను వీడటం లేదు. వారి నిర్లక్ష్యం,అసమర్థత కారణం గా ఈ అక్రమ రవాణా ఇంకా కొనసాగుతుంది. ఇప్పటికే భారత దేశం నుండి లక్షల సంఖ్యలో ఆడపిల్లలు వ్యభిచారకూపంలో చిక్కుకొనిఉంటారని అంతర్జాతీయ కార్మికసంస్థ అంచనా వేసింది. భారత్‌లోకి ఈశాన్య ప్రాంతాలైన నేపాల్,బంగ్లాదేశ్, యువతుల అక్రమ తరలింపు జరుగుతుందని అంచనా.చిన్నపిల్లలతో అశ్లీల చిత్రాలు రూపొందించి చెలామణి చేస్తున్న వాళ్లపైఆపరేషన్ మేఘచక్ర పేరిట దేశవ్యాప్తంగా సిబిఐ విస్తృత దాడులుచేసింది. అయినా ఈ అక్రమ రవాణా ఆగడాలు తగ్గడం లేదు. దేశంలో ఇప్పటికీ ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒకరుచొప్పున చిన్నారులు తప్పిపోతున్నారు.వారి ఆచూకీ దొరకటంలేదు. వారిలో సగం మందివరకు శాశ్వతంగా అదృశ్యమైపోతున్నారు.బాలబాలికలపై లైంగికదాడులకు తెగబడ్డ వాళ్ల భరతం పట్టేందుకు 2012లో 'ఫోక్సో చట్టాన్ని' కేంద్ర ప్రభుత్వం రూపొందించింది.అయినా 2023 జనవరి నాటికి 2.43 లక్షల ఫోక్సో కేసులు కోర్టుల్లో అపరిష్కృతంగా పోగుపడి ఉన్నాయి. ఇలాంటి చట్టాన్ని రూపొందించడం ఒకఎత్తైతే దాన్ని అమలు పరచడంలో మరో సవాలు మన ప్రభుత్వాల అలసత్వవైఖరి చట్టస్ఫూర్తినే తూట్లుపొడుస్తున్నాయి. ఈ దుష్కరమూకల పీచమణచాలంటే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాల మధ్యవివిధ దేశాల మధ్య సమన్వయం ఉండాలి.పటిష్టమైన ప్రణాళిక,ఉమ్మడి కార్యాచరణ ఉండాలి. ●

# ప్రజావాక్కు



### గిట్టుబాటు ధర కల్పించాలి

ప్రస్తుతం ఏర్పడిన వర్షాభావ పరిస్థితులను చూస్తుంటే ఎల్నినో ప్రభావం స్పష్టంగా కన్పిస్తోంది. దీనివల్ల కరవు నుంచి అతి తీవ్ర కరవు ఏర్పడే అవకాశం ఉంది. భూతాపం కూడా రెండు డిగ్రీల సెల్సియస్ మేర పెరిగే అవకాశంఉంది. ఇప్పటికే వర్షాభావ పరిస్థితుల వల్ల పంట విత్తు వేయడం నెల రోజులు ఆలస్యం అయింది. పంటల విస్తీర్ణంతోపాటు, దిగుబడి కూడా తగ్గే అవకాశం ఉంది.పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా ఆహార ధాన్యాల దిగుబడి తగ్గి, ఆహారధాన్యాల కొరత ఏర్పడి, ధరలు విపరీతంగా పెరిగే అవకాశం ఉంది. ఆహార ధాన్యాలధరలను కట్టడి చేయాలంటే ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి పంటలను కొనుగోలు చేసి ప్రజలకు సరసమైన ధరలకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి..

-పాలెప్పగారి రంగనాథ్ యాదవ్, సింగెపల్లి

### పెండింగ్ దరఖాస్తులు

రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో కొన్ని నెలలుగా పరిష్కారానికి నోచుకోని పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి తగిన చర్యలుతీసుకోవాలి. రసీదులు ఇచ్చి నెలలకొద్ది ప్రజలను తిప్పుతున్నారు. ఒకవారం రోజులపాటుపెండింగ్ దరఖాస్తులను పరిశీలించడానికి ప్రభుత్వం ఒక ప్రణాళిక రూపొందించాలి. ప్రజలు ఆఫీసుల చుట్టూ ప్రతిరోజూ తిరుగుతున్నారు. గ్రామస్థాయి ఆఫీసునుండి రాష్ట్రస్థాయి ఆఫీసు వరకు ప్రతి ఆఫీసులో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### స్థలాల కబ్జాను అరికట్టాలి

వికలాంగుల ఇంటి స్థలాలుకబ్జా చేసిన వారిపై రెవెన్యూశాఖకు పోలీసు శాఖ ఫిర్యాదులు చేసి మూడు నెలలు గడిచినా పరిష్కరించని అధికారులపై ప్రభుత్వ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. వికలాంగుల ఇంటి స్థలాలను ఆక్రమించడమే కాక వారిపై దాడులు దౌర్జన్యాలు రౌడీయిజం చేస్తున్న ఇండ్ల స్థలాల అక్రమదారులపై వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92 ప్రకారం శిక్షించాలని ప్రభుత్వానికి మనవి. వికలాంగులపై అధికారులు వివక్షత చూపుతున్నారు. ఇంటి స్థలం సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగి తిరిగి వేసారి పోతున్నారు. ఇంటిస్థలాలకు సంబంధించిన సమస్యను పరిష్క రించి న్యాయం చేయాలి.స్థలాలను కబ్జాచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. స్థలాలను కబ్జా చేసినా ఫలితం లేకుండా చట్టాలు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### పెరుగుతున్న పచ్చదనం

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే సర్వేల్లో ఎంపిక కాబడే ఉత్తమ గ్రామపంచాయతీలు,ఉత్తమ పట్టణాలు,ఉత్తమ జిల్లాలన్నీ తెలంగాణలోనే ఉండడం రాష్ట్రవాసులందరికీ ఎంతో గర్వకారణం. స్వచ్ఛసర్వేక్షణ్ పేరుతో కేంద్రంచేపడుతున్న సర్వేలో రాష్ట్రంలోని నగరాలుఅగ్రగామిగా నిలుస్తున్నాయి.పట్టణీకరణలో దేశంలోనే తెలంగాణ ఐదవస్థానంలో ఉన్నదంటే నగర కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎంత చక్కగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. పట్టణాభివృద్ధి శాఖ చేపడుతున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయంటూ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీసైతం ప్రశంసించడం విశేషం. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం అటవీ విస్తీర్ణం పెరగడా నికి దోహదపడింది. గతం కంటే తొమ్మిది శాతం అదనంగా పచ్చదనం పెరిగినట్టు దేశంలోనే ఈ పెరుగుదల అత్యధికం అని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటించింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళంజిల్లా

### విద్యుత్ ఛార్జీలు పెంచవద్దు

తెలుగుదేశంప్రభుత్వంహయాంలో ఐదుసంవత్సరాలలో 24/7 సరఫరాతోపాటు ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదు. ప్రభుత్వం అధికారం చేపట్టినతర్వాత ఈ నాలుగేళ్లలో ఎనిమిది సార్లు కరెంట్ ఛార్జీలు పెంచి కార్మికులు, సామాన్య ప్రజల నడ్డి విరగ్గొడుతున్నారు.చిన్నపరిశ్రమల్లో పనిచేసేకార్మికులకు కరెంటు సరఫరా లేని మూలంగా పనులు లేక రోడ్డున పడుతున్నారు. బోర్లు పనిచేయక చేతికి వచ్చిన పంటలు ఎండిపోయి కర్షకుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది.ఎన్నికల ముందు పాదయాత్రలోజగన్మోహన్‌రెడ్డి ఛార్జీలుపెంచబోమని, ఇరవై నాలుగు గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని, అల్పాదాయ వర్గాలకు రెండువందల యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఏరుదాటక బోడిమల్లయ్యగా మారడంతో పాటు వేల కోట్ల భారం ప్రజలపై వేయడం దారుణం.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### సొమ్ము ఒకరిది సోకు ఒకరిది

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి కెసిఆర్‌ను సిఎంను ఆయన కుటుంబ సభ్యులను మంత్రులను చేసింది కాంగ్రెస్‌పార్టీ. కల్వకుంట్ల కుటుంబం కాంగ్రెస్ పుణ్యంతో కోటీశ్వరులై రాజభోగాలు అనుభవిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో అధికార పదవులను అనుభవిస్తున్నారు.రాష్ట్రసాధనలో తీవ్రంగా నష్టపోయిన కాంగ్రెస్ పార్టీకి మాత్రం రిక్తహస్తమే మిగిలింది.

-రాశి, హైదరాబాద్

# విదేశాంగ విధానంలో భారత్ కొత్త పుంతలు

**బి. లలితానంద ప్రసాద్**

ఒకప్పుడు 2005లో వీసా తిరస్కరించబడిన వ్యక్తికి అదే దేశం ఇప్పుడు సమస్త రాజ మర్యాదలతో ఆహ్వానం పలికింది. ప్రస్తుత అమెరికా అధ్యక్షుడు కాలంలో ఇంతటి గౌరవం పొందిన బహుకొద్ది మందిలో అరుదైన వారు కావడం మనప్రధాని ప్రత్యేకత. గత నెలలో అక్కడి కాంగ్రెస్ని మన ప్రధాని రెండోసారి అడ్రస్ చేశారు.అలాగే అక్కడ అధికార,అనధికార, వ్యాపార, మేధో విభాగాల వారు అనేకులుని కలిశారు. అంతమాత్రాన మనదేశం అమెరికాకి పొత్తు కుదుర్చుకున్న పూర్తి మిత్రదేశం అనడానికి లేదు. వారు ఆశిస్తున్న రీతిలో ఏ విధంగానూ భాగస్వామికాదు. ఇందుకు దాఖలాలు అనేకం. ఇక్కడ అక్కడ రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఎవరు నెగ్గినా ఇదే పరిస్థితి ఉండవచ్చును.మనదేశంలో వలస పాలన తాలూకు దాష్టీకాలు ఇక్కడ ఎవరూ ఎప్పటికీ మరువరు. ఆ కారణంగాను ఇంకా అనేక ఇతర కారణాల వలన ఇండియా ఎప్పుడు స్వతంత్ర పంథానే అనుసరిస్తుంది.తన సార్వభౌమత్వాన్ని సందేహాతీతంగా నిరూపించుకుంటూ ఉంటుంది. అనేక ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అలీన దేశాలలో కీలక భాగస్వామిగా ఉండి ఇరుపక్షాలలో ఎటువైపు మొగ్గలేదు. అది ఇప్పటి బహుళపక్ష దౌత్య విధానాలకు అన్ని విధాల దారితీసింది. వాటిని మరింత పటిష్టపరుస్తుంది. మన విదేశాంగ మంత్రి మాటల ప్రకారం ' ఇండియా' అన్ని దేశాల నుండి సత్సంబంధాలు ఆశిస్తుంది అన్నారు. ఎవరైనా తాము ఒక్కరితోనే భారత్ సంబంధాలు కలిగి ఉండాలి అనుకుంటే నిరాశ చెందాల్సిందే. తన సార్వభౌమత్వాన్ని కాపాడుకునే ప్రయత్నంలో ఏ దేశంతో అయినా సంబంధాలు కలిగిఉండి వాటిని మెరుగుపరుచుకునే హక్కులను మనదేశ ప్రయోజనాలరీత్యా ఎవరికీ తాకట్టు పెట్టదలుచుకోలేదు. రష్యా, ఇరాన్, అవసరమైతే చైనాతోనూ పరస్పర సంబంధాల పటిష్టతకు ఏమాత్రం వెనుకాడటం లేదని ఇటీవల ప్రయత్నాలు పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఇందుకు గతంలోనూ దాఖలాలుఅనేకం. 9/11అమెరికాలో ట్విన్‌టవర్స్పై దాడులు అనంతరం మన సైనిక దళాలను అఫ్ఘాన్‌కి పంపాలని అమెరికా కోరింది. మన మిలిటరీ దాన్ని తిరస్కరించింది. అలాగే అమెరికా 2003లో ఇరాక్‌ని ఆక్రమించినప్పుడు అప్పటి మన ప్రధాని వాజ్‌పేయి మన సైనిక మద్దతును నిలుపుదల చేశారు. అదే రీతిలో ఇప్పుడు కూడా రష్యా ఉక్రెయిన్ ఘర్షణల్లో అమెరికాని ఏమాత్రం పట్టించుకోకుండా స్వతంత్ర పంథా పాటించడం మనకు మన ఆత్మస్థైర్యానికి ప్రతీక్ష. ఇది స్వతంత్ర వ్యక్తిత్వాన్ని ద్విగుణీకృతం చేసింది. రష్యాపై ఆంక్షలను ఏమాత్రం పరిగణించక రష్యా నుండి రికార్డుస్థాయిలో ముడిచమురు మనదేశం దిగుమతి చేసుకుంటుంది. ఎప్పటి నుండో దిగుమతులు అయిన రక్షణ పరికరాలు, ముడి పదార్థాలు, మన భారీపరిశ్రమ స్థాపనలో వారి సహాయసహకారాలు, విపత్కర సమయాల్లో వారి స్నేహహస్తం లాంటివి ఎవరూ కాదనలేనివి. పలుసందర్భాలలో అమెరికా నిర్ణయాలు విధానాలకు సంబంధించి మనదేశం తన అసమ్మతిని ఎన్నడూ దాచుకోలేదు. వీటిలో బహిరంగ మార్కెట్లో ఇరాన్, వెనిజులా ఆయిల్ కొనుగోలు నిషేధం లాంటివి ఉన్నాయి. అలాగే ఇరాన్‌ని ఎస్‌సిఓ(షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్) బహుళపక్షం వేదికలో చేర్చడానికి మన ప్రభుత్వం కృషి చేసింది.ఈ సంస్థ2001లో రష్యా, చైనాల చొరవతో ఏర్పడింది.మే నెలలో దీని విదేశాంగ మంత్రుల సమావేశానికి ఆతిథ్యదేశం అయింది. తాజాగా మన ప్రధాని తన వర్చువల్ ప్రసంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఉగ్రవాదాన్ని ప్రస్ఫుటంగా ప్రస్తావించారు. ఒకపక్క చైనా,పాకిస్థాన్‌తో మనకు సరిహద్దు ఉద్రిక్తత, వివాదం ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఉన్నప్పటికీ అంతలోనే ఓ పదిహేను రోజుల్లో క్వాడ్ (అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, ఇండియా సభ్యులు గలసంస్థ)సమావేశం జరిగింది. ఏమీ లేనట్లు, అసలేమి జరగనట్టు మన ప్రధాని అమెరికా అధ్యక్షుడు పరస్పరం కరచాలనాలు,ఆలింగనాలతో మీడియాసాక్షిగా చిరునవ్వులు చిందించారు.క్వాడ్‌సభ్యుల పరస్పర సహకారం చైనాకి కంపరం పుట్టిస్తుంది అనడంలో సందేహంలేదు అవునుమరి. చైనాఇండియా సరిహద్దు వివరాలు ఇప్పటివి కావు. సరిగ్గా మూడు సంవత్సరాల క్రితం మనదేశం తన 20మంది సైనికులను కోల్పోయింది. హిమాలయాల్లో కొంత ప్రాంతంతోపాటు,అంతమాత్రాన చైనా విషయంలో అమెరికా వారి నుండి ప్రేరణ పొందాల్సిందేమీ లేదని మన వారికి తెలియనిది కాదు. ఎలాంటి అనుమానాలకు తావులేకుండా ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా ప్రాబల్యాన్ని, విస్తరణను అన్ని విధాల నిరోధించడానికి భారత్‌ను ఎంతగా వాడుకోవాలో అంతగా వాడుకోవడానికి అమెరికా సర్వసన్నద్ధంగా ఎల్లప్పుడూ ఉంటుంది. అయినప్పటికీ ఇండియాకు ఇతర దేశాలతో తన సంబంధాలను తాను ఎలా నెలకొల్పి పటిష్టపరుచుకోవాలో బాగాతెలుసు.ఇప్పటికీ పొరుగు చైనా సరిహద్దు వివాదం పరిష్కారానికైవారితో 18 సార్లు సంప్రదించింది. 19వ రౌండ్ సంప్రదింపులు త్వరలో జరగనున్నాయి. వీటి ద్వారా పరిష్కారాల కోసం ఇరుదేశాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ఇదే సందర్భంలో చైనాకు అధికవాటా కలిగినటువంటి 'ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్‌'లో ఇండియా కూడా కీలక భాగస్వామి. ఒక వ్యవస్థాపక సభ్యునిగా ఇండియాకు దీనిలో చైనా తర్వాత అత్యధిక ఓటింగ్‌రైట్స్ ఉన్నాయి. అది 30శాతం అవ్వడం వలన ఆయా నిర్ణయాలకు సంబంధించి 'వీటో' అధికారం ఉటుంది. ఆయా దేశాల ఆర్థిక అవసరాలు తీర్చడంలో ఈ ఉభయ దేశాలు కలిసి పనిచేయాల్సి ఉంటుంది. మన విదేశీ వాణిజ్యం వారిపై ఎంతగా ఆధారపడి ఉన్నది గణాంక వివరాలు ఎప్పటికప్పుడు తెలియపరుస్తూనే ఉన్నాయి. ఎవరూ వాటిని కాదనలేరు.అలాగని అమెరికా ఇండియా మధ్య సారూప్యం లేదని అనుకోనవసరం లేదు. రెండూ ప్రజాస్వామ్యదేశాలు. ఒకటి అతిపెద్ద, మరొకటి అతి పురాతనం అని తరచూ ప్రస్తావిస్తుంటారు. ఇరు దేశాల నేతలు. స్వేచ్ఛ, భావప్రకటన వైవిధ్యమే శక్తిగల దేశాలు కూడా ఈ పంచుకునే విలువలలో వైవిధ్యం, వైరుధ్యం వాటి ఆచరణ కూడా వీరి ఐక్యతకు తరుచూ ప్రతిబంధకాలు అవుతూ ఉంటాయి. పైగా ఇప్పుడుఅంతా విశ్వవ్యాపితం భౌగోళిక రాజకీ యాల నేపథ్యంలో ఎవరి ప్రయోజనాలకు వారు అత్యంత ప్రాధా న్యం ఇవ్వటం సర్వసాధారణమైంది. ఏది స్థిరం కాదు. సర్వత్రా స్వార్థం నైతికతను హరిస్తుంది. ఇండియాకు తెలుసు చైనాను వ్యూహాత్మకంగా నిరోధించడం అత్యవసరం అనే విషయం. దీన్ని అంగీకరించి తన జాగ్రత్తలో తాను ఉండటానికి కూడా ఏమాత్రం వెనుకాడదు. ఈ నేపథ్యంలో ఇండియా తమ దౌత్యసంబంధాలలో మరీ ముఖ్యంగా పొరుగు దేశాలతో ఎంతో జాగరూకతతో వ్యవ హరించాలి. ఇప్పటికైనా చైనా అనేక చిన్న దేశాలకీ తన పేరుకున్న ధనాన్ని విసురుతూ దక్షిణాసియాలో నేపాల్, శ్రీలంక, భూటాన్‌లలో తన ప్రభావం పెంచుకుంటుంది. లేక కొనుక్కుంటుంది. హిందూ సముద్ర ప్రాంతంలోను విస్తరణకు అన్నివిధాల ప్రయత్నిస్తోంది. ఇది ఇండియాకి వ్యూహాత్మకంగా పెరటి లాంటి ప్రాంతం. ప్రస్తుత బహుళ ధ్రువప్రపంచంలో ఇండియా కూడా ఒక ధ్రువం. అంతేగాని ఏ ఒక్కదేశానికి ప్రత్యేక భాగస్వామి కాదు. పొత్తుదారు అంతకన్నా కాదు.ఈ రీతిలోనే తన భవిష్యత్తు విదేశాంగ విధానంలో తన ప్రత్యేకతను విశిష్టతను కాపాడుకుంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. మన విదేశాంగ విధానం నెహ్రూ కాలం నుండి కూడా ఇప్పటికి వరకు ఆదర్శంతో ప్రారంభించి వాస్తవంలో పయ నించి బహుళత్వానికి చేరింది. నిజానికి ఈమూడింటి సమ్మిశ్రమం నేటి కాలపు అవసరం. అది అన్ని విధాలా ఇక్కడి బడుగు జీవుల బతుకుల్లో ఏ కొంచెమైనా వెలుగుని నింప కలిగితేనే ఈ బహుళత్వానికి, ప్రత్యేకతకు ప్రపంచస్థాయి అగ్ర రేటింగ్లకు సార్థకం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com





# హింసప్రజ్వరిల్లినా మెజార్టీ పంచాయతీలు టిఎంసికే!

**కోల్‌కత్తా,జులై 9:** పంచాయతీ ఎన్నికల సందర్భం గా హింసతో అట్టుడికిపోతున్న పశ్చిమబెంగాల్‌లో మెజార్టీస్థానాలకు పోటీలేకుండానే టిఎంసి అభ్య ర్థులు ఎన్నికయినట్లు పార్టీ ప్రకటించింది. దక్షిణ 24 పరగణాలు, ముర్షిదాబాద్, ఉత్తర దినాజ్ పూర్, కూచ్‌బెహార్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హింసాత్మక సంఘటనలు నమోదయ్యాయి. నామినేషన్ల దాఖలు సమయంలోనే ఉద్రిక్త తలు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్నికల్లో అనేక ప్రాంతాలు పోటీలేకుండానే టిఎంసి వరం అయ్యాయి. భాంగర్ 2 నియోజకవర్గం పరిధిలో 218 పంచాయితీలున్నాయి. 30 బ్లాక్ పంచాయ తీలున్నాయి. మూడు జిల్లా మండలి స్థానాలుంటే వాటిలో టిఎంసి ఎలాంటి పోటీలేకుండా 130 పంచాయతీస్థానాలు, 14 బ్లాక్ పంచాయతీ స్థానా లను గెలిచింది. కొత్తగా ఆవిర్భవించిన ఐఎస్ఎఫ్ పార్టీకి చెందిన నేత అబ్దుల్‌మాలిక్ మొల్లా మాట్లాడుతూ 82 ఐఎస్ఎఫ్ అభ్యర్థులు, 19 మంది సిపిఎం పంచాయతీ సభ్యుల అభ్యర్థుల నామినేషన్లు రద్దయ్యాయి. వారి పత్రాల్లో తప్పులుండటంవల్లనే రద్దయినట్లు తేలింది. ఇక భాంగర్‌కు ఇతరప్రాంతాలలోకూడా విపక్షాల అభ్య ర్థులే లేకుండాపోయారు. బాకల్ పంచాయత్, జిల్లా మండలి స్థానాలకు ఎవ్వరూ పోటీలోనే లేరు. దీనితో టిఎంసి మొత్తం 27 బ్లాక్‌పంచా యిత్, రెండు జిల్లా మండలిస్థానాలను పోటీలేకుం డానే సాధించింది. భాంగర్‌లోనే కాకుండా తొమ్మిది గ్రామ పంచాయతీలు, 223 పంచాయతీసభ్యుల స్థానా లున్నాయి. కేవలం రెండు మాత్రమే ఎన్నికలకు వెళితే 221 స్థానాలు టిఎంసికి పోటీలేకుండానే దక్కాయి. టిఎంసి పలుకుబడి, ప్రజల్లో ఉన్న ఆదరణ వల్లనే గెలుపుకోలగిగిందని టిఎంసి నేతలు చెపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగాచూస్తే 9.5శాతం స్థానాలు ఎలాంటిపోటీలేకుండానే గెలిచాయి. గత ఎన్నికల్లో 34శాతం స్థానాలు పోటీలేకుండా ఎన్నిక కాగలిగితే మెజార్టీస్థానాలు టిఎంసికే వెళ్లాయి. మొత్తంగాచూస్తే రెండులక్షల మందికిపైగా అభ్యర్థులు 73,887 స్థానాలకు పోటీలో ఉన్నారు. జులై 8వ తేదీ ఒక్కరోజే ఎన్నికలకునిర్వహించారు.5.67 కోట్ల మంది ఓటర్లు అభ్యర్థుల జాతకాలను నిర్ణయించనున్నారు. ఘర్షణలు ఎక్కువగా దక్షిణ 24 పరగణాల జిల్లా, ముర్షిదాబాద్,కూచ్‌బెహార్ ప్రాంతాల్లో భారీ ఎత్తున హింస చెలరేగింది. టిఎంసి వామపక్ష, బిజెపి అభ్యర్థులమధ్యనే పోటీ ఎక్కువ ఉండటంతో వ్యూహాత్మకంగా హింసాకాండ చెలరేగిందని ఎన్నికల అధికారులు వెల్లడించారు. భారీ ఎత్తున కేంద్ర బలగాలు మోహరించినా హింసాత్మకసం ఘటనలు మాత్రం యథేచ్ఛగా కొనసాగాయి. పంచాయతీ ఎన్నికల్లో మృతుల సంఖ్య 15కు చేరింది.

# 21మంది కొత్త కార్డినాల్స్‌ను ఎంపికచేసిన పోప్ ఫ్రాన్సిస్!



**వాటికన్‌సిటీ, జులై 9:** క్రైస్తవ మతపెద్ద పోప్‌ఫ్రా న్సిస్ కొత్తగా 21 మంది కార్డినల్స్‌ను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. వీరిలో జెరూసలెం, హాంకాంగ్ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు కూడా ఉన్నారు. ఈ రెండుచోట్లకూడా కేథలి క్కులు అతితక్కువ సంఖ్యలోఉన్నారు. ఆయన అనంతరం ఎంపికయ్యే పోప్‌కోసం ఆయన తన వంతు మార్పు కార్యాచరణను అమలు చేస్తు న్నారు. వారంవారం ఆయనప్రజలకు ఇచ్చే దర్శనంలో భాగంగా సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో ఆయన మాటలాడారు. వచ్చే సెప్టెంబరు 30వ తేదీ కొత్తగా ఎంపికచేసిన చర్డినల్స్ ప్రమాణ స్వీకారణ వేడుక నిర్వహిస్తారని వెల్లడించారు. అర్జెంటీనానుంచి అర్చిబిషప్ లాప్లాటా, అర్చిబిషప్ విక్టర్‌మాన్యుయేల్ ఫెర్నాం డెజ్‌లు ఉన్నారు. కొత్త కార్డినల్స్‌గా వస్తున్న వారిలో హాంకాంగ్ బిషప్ స్టీఫెన్ సావ్యూసావ్, వాటికన్ అత్యున్నత అధికారి మధ్యప్రాచ్యంలోనే కీలకంగా ఉన్న మానిగ్నార్ పీర్‌బాటిస్టా పిజ్జాబల్లాను ఎంపికచేసారు. జెరూసలెంలో ఆయన లాటిన్‌ప్రాంతంలోక్రైస్తవ మతపెద్దకు విధేయుడిగా ఉంటున్నారు. అంతేకాకుండా పోప్ తన ఆదివారం సందేశంలో ఇజ్రాయిల్, పాలస్తీనా పాలకులు నేరుగాచర్చలుజరుపుకుని పెరుగుతున్న హింసకు ముగింపు నిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. దశాబ్దాలుగా ఇప్పటికీ వాటికన్; చైనాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. కమ్యూనిస్టు అధ్యర్యంలోని దేశంలో తమకు బిషప్‌లను నియమించే అధికారాలు న్యాయనిఫైనా వాదిస్తోంది. అవసరమైతే పోప్‌కు విధేయులుగా ఉన్న ప్రచారకులను జైళ్లకు కూడా పంపిస్తోంది. వాటికన్‌సిటీలో కార్డినల్స్‌గా ఎంపి కయిన పెద్దలు మతాధిపతికి బోధన,పాలనా వ్యావహారాల్లో సలహాలిస్తుంటారు. అలాగే తదుపరి మతాధిపతిని ఎన్నుకునేందుకు రహస్య సమాలోచనల కార్యాచరణ కూడా వీరు నిర్వహిస్తారు. ఇపుడు పోప్‌ఫ్రాన్సిస్ కొన్ని బ్యాచ్‌ల వారీగా తన పదేళ్ల పెద్దరికంలో అనేకమందిని కార్డినల్స్‌ను ప్రకటిం చారు. ప్రస్తుత పోప్ అనంతరం కాన్‌క్లేవ్‌లో ఆయన వారసుడిగా ఎంపికయ్యే అధిపతికే రాజీనామా చేసిన తర్వాతకానీ వచ్చే ఓటువేస్తారు. అలాగే తదుపరి మతాధిపతిసైతం వాటికన్ సాంప్రదాయాలు, గౌరవప్రదతలనే అనుసరిస్తారని పోప్ ప్రతినిధులు చెపుతున్నారు. ఇక చర్చి మెన్‌గా కేప్‌టౌన్, దక్షిణాఫ్రికా, జుబా, దక్షిణ సూడాన్‌లనుంచి ఉన్నారు. ఈ ఏడాదిలోనే పోప్ ఈ ప్రాంతాలతోపాటు పెనాంగ్, పోలండ్‌లోని లాడ్జ్ నగరాలను కూడా సందర్శించి వచ్చిన సంగతి తెలిసిందే. కొత్తగా వస్తున్న 21 మంది కార్డినల్స్‌లో 18 మంది 80ఏళ్ల వయ సుకంటే తక్కువ ఉన్నవారే. రహస్య కాంక్లేవ్‌లో జరిగే ఓటింగ్‌లో పాల్గొనేందుకు అర్హత పొందినవారే కార్డినల్స్‌గా వస్తున్నారు.



# మనీలాండరింగ్ చట్టం పరిధిలోనికి ఇక జీఎస్టీ!

## కేంద్రం కీలక నోటిఫికేషన్

**న్యూఢిల్లీ,జులై 9:** ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వ ర్యంలోని కేంద్ర ప్రభుత్వం మరో కీలక ఉత్త ర్వులకు సిద్ధం అవుతోంది. జీఎస్టీని మనీలాం డరింగ్ చట్టంపరిధిలోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నోటిఫి కేషన్ కూడా జారీచేసింది. ఇపుడు జీఎస్టీ నెట్ వర్క్ మొత్తం మనీలాండరింగ్ నిరోధక చట్టంప రిధిలోకి వస్తుంది. ఈ నిర్ణయంతో జీఎస్టీ చెల్లిం పుల్లోని అక్రమాలు సహా ఇతర పన్ను ఎగవేతలు బోగస్ ఇన్వాయిస్‌లు సృష్టించేవారిని కట్టడి చేయవచ్చు. అనుమానాస్పద లావాదేవీలన్నీ అరికట్టే ఆస్కారం ఉంటుంది. పిఎంఎల్ఎలోని సెక్షన్ 66కింద పన్ను చెల్లింపుదారుల వివరాలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ఆర్థిక నిఘా యూని ట్‌తోకచ్చితంగా పంచుకోవాలనే నిబంధనలు ఉన్నాయి. ఇక ఇపుడు కేంద్రం విడుదలచేసిన నోటిఫికేషన్‌లోజీఎస్టీ చెల్లింపుదారులు అనుమా నాస్పదంగా విదేశీ లావాదేవీలు చేసారని నిర్ధా రణకు వస్తే ఇ.డి.ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ అధి కారులు ఈ సమాచారాన్ని జిఎస్‌టిఎన్‌కు చేర వేస్తారు. ఇంకా బోగస్ ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్స్, బోగస్ ఇన్వాయిస్‌లు వంటి జీఎస్టీ మోసాలు, మనీలాండరింగ్ చట్టంపరిధిలోనికి చేరుస్తున్నట్లు కేంద్రం వివరించింది. కేంద్రం కొంతకాలంగా పన్నులనుంచి వచ్చే ఆదాయాన్ని వీలైనంత వరకూ పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇటీవలికాలంలో జీఎస్టీ రాయితీలను పొం దేందుకు పలువురు అనేక అవకతవకలకు పాల్పడుతున్నట్లు కేంద్ర పరోక్షపన్నులబోర్డు నిర్ధారించింది. అందువల్లనే ఇపుడు జీఎస్టీనెట్ వర్క్‌మొత్తం మనీలాండరింగ్ చట్టంపరిధిలోకి తీసుకువస్తున్నారు. దీనితో ఇక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పరిధిలో అవసరమైతే దాడులు చేయ వచ్చు. కేసులునమోదుచేసి విచారణచేసి నేరా లను నిర్ధారించే వీలు కూడా ఉంది.

# ఖలిస్థాన్, భారత్ మద్దతు ప్రదర్శనలతో అట్టుడికిన టొరాంటో

**టొరంటో,జులై 9:** కెనడా రాజధాని టొరంటోలో ఖలిస్థానీ మద్దతుదారులు ఆందోళన చేపట్టగా ఇందుకు ధీటుగా భారత జాతీయులు కూడా స్పం దించారు. భారత కాన్సులేట్ కార్యాలయం ఎదుట ఇరుపక్షాలు పోటాపోటీగా జెండాలను పట్టుకుని ప్రదర్శనకు దిగాయి. తొలుత ఖలి స్థానీలు ఇక్కడకు వచ్చి ఆందోళన చేపట్టగా భారత్ కు మద్దతుగా కూడాప్రదర్శనలు ప్రారంభించారు. జులై8వ తేదీ ఆందోళన చేపట్టాలని కొన్నిరో జులుగా ఖలిస్థాన్ మద్దతుదారులు ఆన్‌లైన్ ప్రచా



రం చేపట్టిన సంగడతి తెలిసిందే. ఈనేపథ్యంలో అమెరికాలోని వాషింగ్టన్ డిసిలో ఉన్న భారత దౌత్యకార్యాలయానికి భద్రతను పెంచారు. ఇక్క డకూడా ఖలిస్తాన్ మద్దతుదారులు ఆందోళన చేప ట్టే అవకాశం ఉందన్న సమాచారం అందడంతో భద్రతను భారీగాపెంచారు. ఇప్పటివరకూ ఎలాం టి అవాంఛనీయ ఘటనలు జరగలేదు. భారత దౌత్యవేత్త తరుణ్‌జీత్‌సింగ్ సంధు ఎంబసీ వద్దపరిస్థితిని పర్యవేక్షించారు. జులై2వ తేదీ వేకుజామున ఖలిస్థాన్ మద్దతుదారులు శాన్ ఫ్రాన్సిస్కోలోని దౌత్యకార్యాలయానికి నిప్పంటిం చారు. స్థానిక అగ్నిమాపక విభాగం వేగంగా స్పందించి మంటల్ని ఆర్పేసారు. ఈఘటనలో దౌత్యసిబ్బందికి ఎలాంటి నష్టం జరగలేదని అధి కారులు తెలిపారు. ఈ దాడిపై అమెరికా స్పం దించింది. దౌత్యకార్యాలయంపై విధ్వంసానికి పాల్పడటం దహనంచేయడానికిచేసిన యత్నాలను అమెరికా తీవ్రంగా ఖండించింది. దౌత్యకార్యాల యాలు, విదేశీ దౌత్యవేత్తలపై హింసాత్మక చర్య లకు దిగడంవంటి చర్యలను అమెరికాలో తీవ్ర స్థా యినేరాలుగాపరిగణిస్తామని అమెరికా విదేశాంగ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ అప్పట్లో ట్వీట్ చేసారు.

# దళిత యువకుడితో చెప్పులు నాకించిన విద్యుత్ ఉద్యోగి

## నిందితుడిపై ఎస్సీ,ఎస్టీ చట్టం కేసు నమోదు

**లక్నో,జులై 9:** ఆధునికత సంతరించుకుంటున్న నాగరిక సమాజంలో కూడా అమానవీయ సంఘటనలకు పాల్పడుతూ తమ వక్రబుద్ధిని చాటుకుంటున్న ఘనుల ఉదంతాలు ఉత్తరభారతంలో విరివిగా చోటుచేసు కుంటున్నాయి. మొన్నటికి మొన్న మధ్యప్రదేశ్‌లో ఒక గిరిజ నుడిపై మూత్రంపోసి శాడిజం ప్రదర్శించిన సంఘటన వెలుగులోకి



రాగా తాజాగా ఉత్తరప్రదేశ్‌లో ఒక దళిత యువకుడిని విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఉద్యోగి ఒకరు తన చెప్పుల్ని నాకించాడు. అంతేకాకుండా ఆతడి చెప్పులు చేతితో పట్టుకుని గుంజీలు తీయాలని ఆదేశాలు జారీచేసాడు. ఉద్యోగి తేజ్‌పాల్‌సింగ్‌గా గుర్తించిన పోలీసులు ఆతనిపై కేసునమోదుచేసాడు. ఏంజరిగిందో తెలియదు కానీ దళిత యువకుడి చేత చెప్పులు నాకించడం అత్యంత అమానవీయ ఘటనగా సోషల్ మీడియాలో ఈసంఘటన వైరల్ అయింది. నిందితుడిపై ఎస్సీఎస్టీ అత్యాచారనిరోధకచట్టం కిందకేసులునమోదుచేసారు. నిందితుడిపేరు తేజ్‌పాల్‌సింగ్ కాగా బాధితుడిపేరు రాజేంద్ర అని తేలింది. గుంజీలు తీస్తున్నంతసేపూ ఆతడిని బూతులు తిడుతూనే ఉన్నాడు. చెప్పులు చూపిస్తూ చంపేస్తానంటూ బెదిరించడంకూడా విడియోవైరల్ అయింది. విద్యుత్‌శాఖలో లైన్‌మాన్‌గా విధులు నిర్వహిస్తున్న గిరిజన యువకు డిని అవమానించడంతోపాటు దూషించిన కారణంగా సింగ్‌పై ఎస్సీ చట్టం ప్రయోగించినట్లు పోలీసులు తెలిపారు.



# స్మార్ట్‌ఫోన్ కొంటే టమోటాలు ఫ్రీ!

## మధ్యప్రదేశ్‌లో ఓ షాప్ ఓనర్ ఇస్తున్న ఆఫర్

**భోపాల్, జులై 9:** ఇప్పుడు ఏ ఇద్దరు మాట్లాడుకున్నా టమాట ప్రస్తావన రావాల్సిందే. కిలో టమాట ధర ఏకంగా రూ.150 దాటేసింది. కొన్ని చోట్ల అయితే రూ.200కి చేరువవుతోంది. దీంతో ప్రజలు టమాట అంటేనే భయపడే పరిస్థితి వచ్చింది. వంటల్లో టమాటాను తగ్గించేశారు. ఇదిలా ఉంటే ఓ వైపు టమాట ధర కంట తడిపెట్టిస్తుంటే అందుకు సంబంధించిన మీమ్స్ వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే టమాట ధరలను తన మార్కెటింగ్ స్ట్రాటజీగా మార్చుకున్నాడు ఓ మొబైల్ షాప్ ఓనర్, తన దుకాణంలో స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేస్తే 2 కిలోల టమాటాలు ఉచితంగా ఇస్తానని ఆఫర్ ప్రకటించాడు. ట్రెండింగ్‌లో ఉన్న టమాటను పబ్లిసిటీ కోసం వాడుకున్నాడు. వివరాల్లోకి వెళితే మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్‌లోని యువకుడు మొబైల్ షాప్‌ను నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలోనే పెరిగిన టమాట ధరలను తన షాప్ ప్రచారానికి వాడుకోవాలనుకున్నాడు. అనుకు న్నదే తడవుగా తన దుకాణంలో స్మార్ట్‌ఫోన్ కొంటే 2 కిలోల టమాట ఫ్రీ అంటూ ఫ్లెక్సీలో వేశాడు. దీంతో స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేయాలనుకునే వారంతా అశోక్ దుకాణానికి క్యూ కడుతున్నారు. ఈ ప్రకటన తర్వాత తన షాపులో అమ్మకాలు పెరిగాయని చెప్పుకొచ్చాడు అశోక్.

# ఎన్డీయేలోకి చిరాగ్‌పాశ్వాన్ ఎల్జేపీ!



**పాట్నా,జులై 9:** లోక్‌సభకు వచ్చే ఏడాది ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా బిజెపి తమకు దూరం అయిన మిత్రపక్షాలను మళ్లీ అక్కున చేర్చుకుం టున్నది. మరోవైపు ప్రతికూలంగా మారి ముల్లు గా మారిన పార్టీలను నిట్టనిలువునా చీల్చి తమవైపునకు తిప్పుకుంటున్న బిజెపి ఇపుడు బీహార్‌లో నిన్నమొన్నటివరకూ మిత్రపక్షంగా వ్యవహరించిన లోక్‌జన శక్తిపార్టీని మళ్లీ తనవైపునకు తిప్పేసుకుంటోంది. ప్రస్తుత పార్టీ అధ్యక్షుడు చిరాగ్‌పాశ్వాన్ ఎన్‌డిఎలోకి తిరిగి వెళ్లేందుకు ఆసక్తితో ఉన్నారు.రానున్న రోజుల్లో బిజెపినుంచి ఇందుకు సంబం ధించి ఒకప్రకటన వస్తుందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి హనుమం తుడిలాంటివాడినని చెప్పుకుంటున్న చిరాగ్ సత్వరమే మళ్లీ ఎన్డీయేలోనికి వస్తాడని బిజెపినేతలుసైతం ధీమా వ్యక్తంచేస్తున్నారు. చిరాగ్ దీనికితోడు తమ పార్టీ బిజెపి లేవనెత్తిన అంశాలన్నింటినీ సమర్థిస్తుందని కూడా చెపుతూ వచ్చారు. ఇక ఎన్డీయేలో చేరిక విషయమై చిరాగ్‌పాశ్వాన్ ఇప్పటికే ఉన్నత స్థాయి పార్టీ సమావేశం నిర్వహించి నేతలందరి అభిప్రాయాలను సేకరించాడు. ఈ సమావేశానికి ముందే బిజెపి సీనియర్‌నాయకుడు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ చిరాగ్‌పాశ్వాన్‌ను కలిసి చర్చలుజరిపారు. 40 నిమిషాలపాటు అత్యంత గోప్యంగా జరిగిన ఈ సమావేశం అనంతరం నేతలు ఎలాంటి ప్రకటనలు చేయలేదు. అయితే బిజెపి, ఎల్‌జెపిమధ్య ఉన్న మైత్రీ బంధాన్ని, విధేయతను మాత్రం స్పష్టంచేసిందని ఎల్జేపీ నేతలు పేర్కొం టున్నారు. గత ఎన్నికల్లో కూడా నితీశ్‌కుమార్‌కు వ్యతిరేకంగా చిరాగ్ పాశ్వాన్ ప్రచారంచేసి ఎన్నికల్లో జెడియుకు మెజార్టీ స్థానాల్లో నష్టం కలుగచేసిన సంగతి తెలిసిందే. తక్కువస్థానాలు వచ్చినప్పటికీ నైతికధర్మం పాటిస్తూ అప్పట్లో బిజెపి నితీష్‌నే సిఎంగా ప్రకటించి మద్దతిచ్చింది. తదనంతర పరిణామాల్లో నితీష్‌కుమార్ ఆర్జేడితో కలిసిబిజెపితో తెగతెంపులుచేసుకుని మళ్లీ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఇదిలా ఉంటే ఇపుడు ఎన్డీయేలోకి లాగేందుకు నితీష్‌కు మార్‌వైపు కూడా బిజెపి దృష్టిసారించిందని సమాచారం. ఇందుకు సంబం ధించిన లోపాయికారీ చర్చలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని బిజెపి నేతలే బాహా టంగా చెపుతున్నారు. ఇపుడు అదేదారిలో బిజెపి విధేయుడిగా నడిచిన రామ్‌విలాస్‌పాశ్వాన్ తనయుడు చిరాగ్‌పాశ్వాన్‌కూడా తన మద్దతును బిజెపికే చెప్పేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

# విడిపోతున్న ఆఫ్రికా, కెన్యా సమీపంలో పగుళ్లు

## పరిశోధనలో శాస్త్రజ్ఞులు



**కేప్‌టౌన్, జులై9:** ప్రకృతి మానవాళిపై పగబ ట్టిపట్లుంది. ఇప్పటికే రకరకాల వైరస్‌లు, వర్షా లు, వరదలతో ఇబ్బందులు పడుతుంటే తాజాగా ఆఫ్రికాలోని భూమి చీలిక రోజు రోజుకి పెరుగు తుంది. ఆఫ్రికాలో ఏర్పడిన భారీ చీలిక వల్ల ఖండం రెండుగా చీలిక ఏర్పడిందని ఇది భూమి మీద ఆరో మహాసముద్రంగా మారుతుం దని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ఆఫ్రికాలోని తాజా పరిస్థితి దిగ్భ్రాంతిరకంగా మారింది. ఆఫ్రికన్ ఖండంలోని ఆగ్నేయ భాగంలో ఏర్పడిన చీలిక 3 వేల కిలోమీటర్ల కంటే ఎక్కువగా అభివృద్ధి చెందింది. ఈ చీలిక ఏటా విస్తరిస్తోంది. శాస్త్ర వేత్తలు ఈ పగుళ్ల 20 మిలియన్ సంవత్సరాల క్రితం అబద్ధం అని నమ్మారు. అయితే దీని ప్రభావం గత కొన్ని దశాబ్దాల నుండి కనిపించడం ప్రారంభించింది. ఈ పగుళ్లు 2005లో ఇథియో పియా ఎడారిలో కనిపించడం ప్రారంభించాయి. దీని తరువాత ఏడాది ఏడాదికి భూమి చీలిక అంగుళం వెడల్పు మేర పెరుగుతూ వస్తుంది. అగ్నిపర్వత బూడిదతో నిండిన చీలిక ప్రస్తుత వేగంతో విస్తరిస్తుంది. ఎర్ర సముద్రం వంటి సముద్ర పరీవాహక ప్రాంతంగా మారుతుందో లేదో మాకు తెలియదు. కానీ ఇక్కడ చిన్న అట్లాం టిక్ మహాసముద్రం ఏర్పడు తుందని కాలిఫో ర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ కెన్ మెక్‌డొనాల్డ్ చెప్పారు. 2005లో ఈ చీలిక 55 కిలోమీటర్ల పొడవు ఉంది. ఇది ఇథియో పియా సమీపంలో కొత్త సముద్రం ఏర్పడనుందని సూచిస్తుంది. 2018లో కెన్యా సమీపంలో ఈ పగుళ్ల కనిపించాయి. భారీ వర్షాలు కురియడంతో ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి పగుళ్ల రావచ్చని మెక్ డొనాల్డ్ చెప్పారు. ఈ పగుళ్ల అగ్నిపర్వత బూడి దతో నిండిపోయిందని, అయితే భారీ వర్షాల కార ణంగా పదార్థం కొట్టుకుపోయి పగుళ్లను బయటపెట్టిందని జియాలజిస్ట్ డేవిడ్ అడెడే అభిప్రాయపడ్డారు. ఇదంతా ఆకస్మాత్తుగా, వేగంగా జరిగిందని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది వ్యక్తులు భూమిని కదిలించిన సంఘటనను స్పష్టంగా భావించారు. తూర్పు ఆఫ్రికన్ రిఫ్ట్ వ్యాలీలో రెండు టెక్టోనిక్ ప్లేట్లు నిరంతరం భూమి కింద కదులుతున్నందున ఇది జరుగుతుందని పరిశో ధకులు భావిస్తున్నారు. తూర్పున సోమాలిప్లేట్, పశ్చిమాన నుబియన్ ప్లేట్ ఒకదానికొకటి దూరంగా కదులుతున్నాయి. టెక్టోనిక్ ప్లేట్ల మధ్య పెరుగుతున్న దూరాన్ని మొదటిసారిగా 2004లో నెదర్లాండ్స్ యూనివ ర్సిటీ ఆఫ్ టెక్నాలజీ పరిశోధకులు గమనించారు. జియోలాజికల్ సొసైటీ ఆఫ్ లండన్ ప్రకారం ఇది బహుశా కెన్యా, ఇథియోపియో మధ్య భూమి అత్యంత వేడి ఏర్పడింది. దీని ప్రత్యక్ష ప్రభావం టెక్టోనిక్ ప్లైట్‌పై కూడా కనిపించింది. వర్జీనియా టెక్ తన అధ్యయనంలో ఈ సమాజం పరిశో ధనను ధృవీకరించింది. తూర్పు వైపున ఉన్న పగుళ్లకు సమీపంలో నివసించే ఇలుయిడ్, తన ఇంటి దగ్గర పగుళ్ల చూశానని చెప్పాడు. అందుకే ఇంటి నుంచి కావాల్సిన వస్తువులు తీసుకుని ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. పగుళ్లను గుర్తించిన ప్రదేశం చాలా రద్దీగా ఉండే ప్రాంతం. ఈ పగుళ్ల ప్రజల మన స్సులలో భయాన్ని కలిగించాయి. శాస్త్రవేత్తలు ఇప్పటికీ ఈ పగుళ్లకు గల కారణం అన్వేషించే పనిలో ఉన్నారు.

# గవర్నర్‌పై తమిళనాడు సిఎం తీవ్ర ఆరోపణలు!



**చెన్నై, జులై9:** తమిళనాడులో రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య వివా దం మరింత ముదిరింది. గవర్నర్ ఆర్ ఎన్ రవి రాష్ట్రంలో మత విద్వే షాలను రెచ్చగొడుతున్నారని, అందువల్ల రాష్ట్రం లో శాంతిభద్రతలకు ముప్పువాటిల్లే ప్రమాదం ఉందని సిఎం స్టాలిన్ ఆరో పించారు. ఈ మేరకు గవర్నర్‌పై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఫిర్యాదు చేస్తూ సిఎం లేఖ రాసి నట్లు ఆయన కార్యాలయం తెలిపింది. గతంలో కూడా గవర్నర్ తీరు గురిం చి సిఎం స్టాలిన్ రాసిన లేఖను రాష్ట్రపతికి డిఎంకె పార్టీ ఎంపిల బృందం అందించింది. గవర్నర్ ఆర్‌ఎన్ రవి రాజ్యాంగంలోని ఆర్టికల్ 159 ప్రకారం ప్రమాణం చేసి, పదవి చేపట్టిన తర్వాత దాన్ని ఉల్లంఘించారు. రాష్ట్రంలో మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. ఆయన చర్యల కారణంగా తమిళ నాడులో శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉంది అని సిఎం లేఖలో ఆరోపించారు. మంత్రి సెంథిల్ బాలాజీని మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేసి తిరిగి ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గడం ద్వారా గవర్నర్ తన రాజకీయ వైఖరిని ప్రదర్శించారని సిఎం స్టాలిన్ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు గత ఎఐఎడిఎంకె ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతికి సం బంధించి ఆ పార్టీ నాయకులపై విచారణ విషయంలో గవర్నర్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా గవర్నర్ వ్యవహరిస్తున్న తీరు ఆయన ఈ పదవికి అర్హుడు కాదనే విషయాన్ని స్పష్టం చేస్తోందని సిఎం స్టాలిన్‌లేఖలో పేర్కొన్నారు. అలాంటి వ్యక్తిని పదవిలో కొనసాగించడం ఏ మాత్రం సముచితం కాదని, ఆయన్ను పదవి నుంచి తొలగించాలా? వద్దా? అని నిర్ణయాధికారం రాష్ట్రపతికే విడిచిపెడుతున్నట్లు లేఖలో పేర్కొన్నారు. అయితే గవర్నర్ నిర్ణయాన్ని బిజెపియేతర పార్టీలు ఖండించాయి. అంతకుముందు రాష్ట్ర శాసనసభలో తమిళనాడు, ద్రవిడ మోడల్ వంటి పదాలు, ద్రవిడ నాయకుల పేర్లను వదిలేసి గవర్నర్ ప్రసంగించడం వివాదాస్పమైంది. ఆయన తీరుపై అధికార డిఎంకె కూటమి పార్టీలు భగ్గుమన్నాయి. ఆయన్ను రీకాల్ చేయాలని డిమాండ్ చేశాయి.



# నన్ను చంపాలని ప్లాన్ చేశారు

## మనీలాండరింగ్‌కేసులో శిక్ష అనుభవిస్తున్న సుఖేష్ చంద్రశేఖర్

**న్యూఢిల్లీ, జులై9:** మనీలాండరింగ్ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న సుఖేష్ చంద్రశేఖర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేస్తూ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనాకు లేఖ రాశారు. ఈ లేఖలో తనకి జైలులో రక్షణ లేదని, తనని మరో జైలుకు బదలీ చేయాలని పేర్కొన్నారు. దీంతో సుఖేష్ లేఖ హాట్ టాపిక్‌గా మారింది. వివరాల ప్రకారం మండోలి జైలు నుంచి చంద్రశేఖర్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు లేఖ రాశారు. ఆ లేఖలో జులై 1న తన అడ్వకేట్ అనం త్‌మాలిక్‌కు బెదిరింపు కాల్ వచ్చిందని పేర్కొ న్నారు. ఇక లేఖలో నా లేఖను అత్యవసర నోటీ సుగా పరిగణించాలని లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరుతున్నా. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీ వాల్‌పై నేను చేసిన ఫిర్యాదులను, స్టేట్‌మెంట్లను వెనక్కి తీసుకోవాలి, లేదంటే జైల్లో ఉన్న నన్ను ఆహారంలో విషంకలిపి చంపేస్తామని బెదిరిస్తు న్నారు. జైలునిర్వహణ ఢిల్లీ ప్రభుత్వ ఆధీనం లోనే ఉంది. కాల్ చేసిన వ్యక్తి కేజ్రీవాల్‌తో పాటు సత్యేంద్రజైన్ ఆమ్‌ఆద్మీపార్టీ పేరును ప్రస్తావిం చారు. జూన్ 23న మా తల్లికి కూడా ఇటువంటి బెదిరింపు కాల్ వచ్చింది. ఢిల్లీ మాజీ మంత్రి సత్యేంద్రజైన్ సతీమణి సైతం మా అమ్మకు ఫోన్ చేసింది. మండోలి జైలులో నాకు భద్రత లేదు. దయచేసి నన్ను ఢిల్లీ జైలు నుంచి వేరే జైలుకు బదిలీ చేయండి.ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ఆధీనంలో లేని మరోరాష్ట్రంలోని జైలుకు నన్ను పంపిం చండి అని వేడుకుంటున్నా అని లేఖలో పేర్కొ న్నాడు. ఈ లేఖ రాజకీయంగా పెనుదుమారం రేపుతోంది.

# కెటిఎం 390 బైక్ ఉంది, కానీ బయటకు తీయను: రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, జులై9:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాం ధీ ఇటీవల ఢిల్లీలోని పలు వీధుల్లో పర్య టిం చారు. ఇందులో భాగంగా కరోల్‌బాగ్‌లోని ఉన్న బైక్ మెకానిక్ షాపులను ఆయన సంద ర్శించారు. అలాగే అక్కడ పనిచేసే వర్కర్లతో మాట్లాడారు. అంతేకాక రాహుల్ ఆ వర్కర్లతో కలిసి కొన్ని బైక్‌లను సైతం రిపేర్ చేసేందుకు యత్నించారు. ఈ సందర్భంగా తన వద్ద ఉన్న బైక్‌ను ప్రస్తావించారు. అలాగే దాన్ని ఎందుకు బయటకు తీయడం లేదో వివరించారు. ప్రస్తుతన తన వద్ద కెటిఎం 390 బైక్ ఉందని చెప్పారు. కానీ దాన్ని వినియోగించడం లేదని తెలిపారు. ఎందుకంటే దాన్ని నడిపేందుకు తన భద్రతా సిబ్బంది అనుమతించరని పే ర్కొన్నారు. మీకున్న సమస్యలను తెలు సు కునేందుకు ఇక్కడికి వచ్చానని వర్కర్లతో అన్నారు. అలాగే అక్కడున్న వర్కర్లు రాహుల్ గాంధీని పలు ప్రశ్నలు అడిగారు. ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని అడగగా రాహుల్ మాత్రం స్పందించలేదు. అయితే ఇందుకు సంబం ధించిన వీడియోను రాహుల్ తన యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు.

# మహారాష్ట్ర రాజకీయాలపై బిజెపి ప్రత్యేక దృష్టి !

## 48 స్థానాల కోసమేనా?

**న్యూఢిల్లీ, జులై9:** పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బిజెపి గెలుపే లక్ష్యంగా పక్కా వ్యూహంతో ముందుకు వెళుతోంది. మహారాష్ట్రలో అన్ని స్థానాలు గెలుచుకునేందుకు సానుకూల పార్టీలు నేతలతో బిజెపి చర్చలు జరుపుతోంది. ప్రస్తుత మహారాష్ట్ర రాజకీయ పరిణామాలు ఇది నిజమనే చెబుతున్నాయి. అందులో భాగంగానే ఎన్డీయే కూటమి సమావే శానికి కలిసివచ్చే పార్టీలు, నేతలను ఎన్డీయ కూటమి సమావేశాలకు ఆహ్వా నిస్తున్నట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలో ఇప్పటికే బిజెపితో చేతులు కలిపిన అజిత్‌పవార్ ఎన్సీపి గ్రూప్, షిండే టీమ్ జులై 18న జరిగే ఎన్డీఎ సమా వేశానికి హాజరయ్యే అవకాశంఉన్నట్లు సమాచారం. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహా రాష్ట్రలో మొత్తం లోక్‌సభ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా బిజెపి పావులు కదుపుతోంది. ఇందులో భాగంగానే ఒబిసి నేత జనతాదళ్ నాయకుడు ఓంప్రకాశ్ రాజ్‌భర్, భారతీయ సమాజ్ పార్టీ నుంచి సుహేల్‌దేవ్, మత్స్యకారవర్గం నుంచి వికాష్ షీల్ ఇన్సాన్ పార్టీ నేత ముఖేష్ సాహ్నీని ఎన్డీఎ సమావేశానికి ఆహ్వానించాలని బిజెపి నిర్ణయిం చింది. ఎన్డీయే సమావేశానికి హాజరవుతున్న అజిత్ పవార్ ఎన్సీపి కూట మి నుంచి ప్రఫుల్ పటేల్‌కు రాజ్యసభ సీటు కేటాయించే అవకాశం ఉంది. పార్టీ నుంచి విడిపోయేముందు ప్రఫుల్ పటేల్‌ను శరద్‌పవార్ కుమార్తె సుప్రి యా సూలే ఎన్సీపి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. మరోవైపు అధికార శివసేన పార్టీ కూడా ఎన్డీయే సమావేశంలో పాల్గొననుంది. మహారాష్ట్రలోని అన్ని లోక్‌సభ స్థానాలను గెలిచేందుకు బిజెపి నేతృత్వం లోని ఎన్డీయే కూటమి బలోపేతానికి గట్టి పునాది వేస్తున్నట్లు అనిపిస్తోంది.

# అగ్నిపథ్ స్కీమ్‌లో కీలక మార్పులు

## అగ్నివీరులకు గుడ్‌న్యూస్



**న్యూఢిల్లీ, జులై9:** కేంద్రం ఎంతో ప్రతిష్టాత్మకంగా దేశంలోని త్రివిధ దళాల్లో అగ్నిపథ్ స్కీమ్‌ను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ పథకం కింద త్రివిధ దళాల్లో ఎంపికైన వారిని అగ్నివీరులు అని పిలుస్తు న్నారు. అయితే అగ్నిపథ్ పథకంపై కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో అగ్నివీరులకు శుభవార్త అందించింది. వివరాల ప్రకారం అగ్నిపథ్ పథకంలో మార్పులు తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమా చారం. అగ్నివీరుల కాలపరిమితి, వయస్సును పెంచే యోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం ఈ పథకం కింద ఎంపిక చేసిన యువతలో 25 శాతం మందినే నాలుగేళ్ల తర్వాత ఆర్మీలో రెగ్యులర్ క్యాడర్‌లోకి తీసుకోనున్నారు. అయితే దీనిని 25 నుంచి 50శాతంకు పెంచాలనే కేంద్రం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అలాగే, సాంకేతిక నేపథ్యం ఉన్న యువకులను చేర్చుకోవడం, గరిష్ట వయోపరిమితిని 21నుంచి 23సంవత్సరాలకు పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. భవిష్యత్‌లో ఎదు రయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా జూన్ 2022లో ప్రారంభించబడిన అగ్నిపథ్ స్కీమ్ కింద 17.5, 21 సంవత్సరాల మధ్య వయసు గల అభ్యర్థు లను అగ్నివీర్ పోస్టుల కోసం పరిశీలిస్తున్నారు. అయితే సాంకేతిక నేపథ్యం ఉన్న అభ్యర్థుల విషయంలో గరిష్ట రిక్రూట్‌మెంట్ వయసు 21 ఏళ్లలోపు పరి మితిని సడలించే అవకాశాలు ఉన్నాయని బలగాలు అభిప్రాయపడుతున్నాయి. గరిష్ట వయోపరిమితిని సవరించడం, దానిని 23 సంవత్సరాలకు పెంచడంపై చర్చ జరుగుతోంది. మరోవైపు 2026 నాటికి దాదాపు 1.75 లక్షల మంది యువకులు అగ్నిపథ్ పథకం కింద చేరనున్నారనే అంచనాలు ఉన్నాయి. కాగా, ప్రతి యేడాది దాదాపు 60 వేల మంది సైనికులు పదవీ విరమణ చేయడం గమనార్హం. ఈ క్రమంలోనే మూడు సర్వీసుల్లో సైనికుల కొరత తీవ్రంగా ఉంది. కేవలం ఇండియన్ ఆర్మీలోనే 1.18 లక్షల మంది కావాల్సి ఉంది.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌సి సాధన సమితి అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు

## ఆగస్టు 15లోపు ఉద్యోగాలిచ్చి మాకు న్యాయం చేయండి

### సిఎం కెసిఆర్‌కు 1998 డిఎస్సీ సాధన సమితి విజ్ఞప్తి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** అత్యంత విధేయులుగా ఉంటూ ఇచ్చిన హామీని నమ్ముకుని పోరాటం కొనసాగిస్తున్న డిఎస్సీ 1998 క్వాలిఫైడ్ అభ్యర్థుకు ఆగస్టు 15లోపు ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చి జెండా ఆవిష్కరించే అవకాశం కల్పిస్తూ సిఎం కెసిఆర్ తీపికబురు చెప్పాలని 1998 డిఎస్‌సి సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అనేక పర్యాయాలు స్పష్టమైన హామీ ఇచ్చారని ఆహామీపై విశ్వాసంతో 9సంవత్సరాలు ఆయన వెంటనే నడిచామన్నారు. అన్నిఎన్నికల్లో మద్దతు ప్రకటించి టిఆర్‌ఎస్‌పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం సంపూర్ణ కృషి చేశామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అక్కడి డిఎస్సీ 1998 అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం క్వాలిఫైడ్ అభ్యర్థులు అర్హులైఉండి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలని అభ్యర్థించారు. శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో ప్రతినిధులు నర్సింహారెడ్డి, రఘురామరాజు, ఆడేపు రవీందర్, సిద్ధిఖీ, నర్సయ్య, ఎస్.కె ఖాసీం, పద్మజ, అమ్రజా జోషి, సునితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బిసి గురుకుల మహిళా వ్యవసాయ డిగ్రీ కాలేజీల్లో

## అడ్మిషన్లకు 31వ తేదీ తుదిగడువు

### ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

### గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య భట్టు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుక బడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీల్లో బీఎస్సీ (హానర్స్)లో 2023-24 విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో ప్రవేశా లకు ఈ నెల 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు. ఎంసెట్-2023లో అర్హత సాధించిన విద్యార్థినులు బీసీ గురుకుల సొసైటీ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వనపర్తి మరియు కరీంనగర్‌లో ఉన్న మహిళా వ్యవసాయ డిగ్రీ కాలేజీల్లో చేరేందుకు ఆసక్తి ఉన్న విద్యార్థినులు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంసెట్-2023 ప్రవేశ పరీక్షలో సాధించిన ర్యాంకు, రిజర్వేషన్ ప్రాతిపదికన విద్యార్థులను ఎంపకీ చేయనున్నట్టు మల్లయ్య భట్టు తెలిపారు. సీటు పొందిన విద్యార్థినులు హాస్టల్‌లోనే ఉండాల్సి ఉంటుందని స్పష్టం చేవారు. గ్రామీణ ప్రాంతాలోలన నివ సించే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ. 1,50,000 పట్టణప్రాంతా ల్లో నివసించే వారి వార్షికాదాయం రూ. 2 లక్షలు మించరాదని ప్రకటించారు. దరఖాస్తు చేయడంలో ఏమైనా సమస్యలు ఉంటే 040'23328266 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని మల్లయ్య భట్టు తెలిపారు.

### ఎమ్మెల్యే సీతక్కకు చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు

### థాంక్యూ అన్నా.. కృతజ్ఞతలు తెలిపిన సీతక్క

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** ములుగు ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత సీతక్కకు మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ములుగు ఎమ్మెల్యే, నా సోదరి సీతక్కకు పుట్టిన రోజు శుభాకాంక్షలు, ప్రజల ఆశీర్వాదంతో మీరు నిండు నూరేళ్లు ఆనంద ఆరోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాను అంటూ ట్వీట్ చేశారు. చంద్రబాబు ట్వీట్‌పై సీతక్క స్పందించారు. థాంక్యూ సో మచ్ అన్నా అంటూ ఆత్మీయంగా బదులిచ్చారు. కాగా ఈసారి అమెరికాలో పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నారు. అమెరికా పర్యటనకు వెళ్లిన ఆమె అభిమానులతో ఆనందోత్సాహాల మధ్య కేట్ కట్ చేశారు. దీనికి సంబంధించిన విడియోను సీతక్క యూట్యూబ్‌లో పంచుకున్నారు.

## మిగిలిన కాంట్రాక్ట్ జూనియర్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేస్తాం

### ప్రభుత్వ జూనియర్ కాలేజీలను కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే

### టిజిజెఎల్‌ఎ-475 ఆవిర్భావ సభలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొన్నటి వరకు కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేసిన వారిని రాష్ట్ర ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసిన నేపథ్యంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్-475 ఆవిర్భావ సభ ఆదివారం జరిగింది. సభకు రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావే శానికి వస్కుల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అనంతం టీజీజేఎల్ఏ- 475 సంఘానికి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వస్కుల శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాష్ట్ర నాయకులుగా నాయిని శ్రీనివాస్, ఎం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ పి జగన్నాథం, కాంపల్లి శంకర్, యు సంగీత, దేవేందర్, కురుమూర్తి తదితరులను ఎన్నుకున్నారు.

మొదట సభ్యత్వాని డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వం పూర్తయిన తరువాత అసోసియేషన్ పూర్తిస్థాయి రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్ట్ లెక్చరర్లుగా ఉన్న మిమ్మల్ని రెగ్యులరైజ్ చేయడానికి ఎన్నో శక్తులు అడ్డుపడ్డాయని.. వాటన్నింటనికి కాదని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అందరినీ రెగ్యులరైజ్ చేసి మీకు అండగా ఉన్నారని తెలిపారు. అలాగే మీరు కేసీఆర్‌కు, కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. రెగ్యులరైజ్ అయిన నేపథ్యంలో మీరందరూ రాష్ట్రం లో ఉన్న ప్రభుత్వ జూని యర్ కాలేజీలను కాపా డుకోవాలని సూ చించారు. అలాగే ఇంకా మిగిలిపోయిన వారి రెగ్యులరైజేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేసి వారిని కూడా రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనం తరం ప్రభుత్వ ఉన్నత విద్యా వ్యవస్థ పరిరక్షణకు కృషి చేయాలని తీర్మానించినట్టు సురేష్ తెలిపారు.

క్రమబద్ధీకరణ కాని కాంట్రాక్ట్ లెక్చరర్లను వెంటనే క్రమబద్ధీకరించాలని తీర్మానం చేశారు. నూతన అధ్యాపకులకు రిక్వెస్ట్ బదలీలకు అనుమతి ఇవ్వాలని తీర్మానం చేసినట్టు తెలిపారు.

# బ్రాహ్మణులను హేళన చేస్తే సహించం

### బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### అగ్రవర్ణాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రధాని మోడీ: ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

### రాజకీయాలను పక్కనపెట్టి ఐక్యంగా ఉండాలి: మాజీమంత్రి శ్రీధర్‌బాబు



ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన బ్రమ్మ గర్జన కార్యక్రమంలో పాల్గొన్న సత్యానంద భారతీస్వామి, ఎమ్మెల్సీ కవిత, రమణాచారి తదితరులు

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్), జులై 9, ప్రభాతవార్త :** సమాజంలో బ్రాహ్మణులను హేళణ చేస్తే సహించేది లేదని కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్సీ కవిత హెచ్చరించారు. సరూర్‌నగర్ స్టేడియంలో ఆదివారం రాత్రి బ్రాహ్మ గర్జన, బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం, బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం బ్రాహ్మణుల కోసం ఒక్కరూపాయి కూడా కేటాయించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బ్రాహ్మణుల అభివృద్ధి సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదర్శంగా తీసుకోవడం సంతోషకరమన్నారు. బిఆర్‌ఎస్ బ్రాహ్మణులకు ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో బ్రాహ్మణులు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉద్యమంలో భాగంగా బడిబందుకు పిలుపు ఇస్తే బ్రాహ్మణులు గుడిబందు పెట్టారని అన్నారు. సమాజానికి జ్ఞానజ్యోతిని ప్రసాదిస్తున్న అర్చకులకు వేతనాలు పెంచడంతోపాటు దేవాలయంలో ధూప దీప నైవేద్యాలకు ఆర్థిక సహకారాన్ని కూడా తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. రూ.2,242 కోట్లతో రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధికి ఆర్థిక సహకారాన్ని ప్రభుత్వం అందిస్తుందన్నారు. బ్రాహ్మణుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో పలు స్టడీ సర్కిళ్లను ఏర్పాటు చేశామని విదేశీ విద్యకు వెళ్లే వారికి ఆర్థిక సహకారం కూడా రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. ఇలాంటి గర్జనలు చేస్తేనే ప్రభుత్వాలు దిగివస్తాయని అన్నారు. ఎన్నికలలో గెలుపోవటంలో అభ్యర్థుల సామర్థ్యాన్ని బట్టి ఉంటాయన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశ్రీశ్రీ సత్యానంద భారతీస్వామి సభను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు పాకిస్తాన్ ఉగ్రవాదులు చేస్తున్న కుట్రలకు అప్పటి ప్రధాన మంత్రులు పీవీ నరసింహారావు, అటల్‌బీహార్ వాజ్‌పాయ్, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ చెక్ పెట్టారని అన్నారు. దేశ పరిరక్షణ కోసం కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న వందనాలు దేవాలయాలను అభివృద్ధి చేస్తూ ప్రధాని మోడీ ప్రసాదం పథకం పేరిట నిధులు కేటాయించారని తెలిపారు. అగ్రవర్ణాలకు 10శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. మాజీమంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రాజకీ యాలను పక్కనపెట్టి బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. బ్రాహ్మ ణులకు భద్రత కావాలనే డిమాండ్ రోజురోజుకు పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రాహ్మణ సమాజం కులానికి సంబంధించి చిన్నచూపు ఎందుకు జరుగుతుందని ఈ విషయమై ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. 30/87 చట్టాన్ని రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. పేద విద్యార్థులకు మేలు జరిగే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అర్చక పౌరోహిత్యాన్ని బ్రాహ్మణుల కులవృత్తిగా ప్రకటించాలని, అనువంశిక అర్చకత్వాన్ని పునరుద్ధరించాలని, ప్రతి జిల్లాలో బ్రాహ్మణ భవనం నిర్మించాలని, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, దేవాలయ కమిటీలలో బ్రాహ్మణులకు మెజారిటీ సభ్యులుగా నియమించాలని, వేదవిద్యను ప్రోత్సహించడానికి వేదిక్ యూనివర్సిటీ స్థాపించాలని, అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని బహిరంగ సభలో పలు డిమాండ్లను సంఘం ప్రతినిధులు పెట్టారు. శ్రీలక్ష్మీగణపతి సహిత కుబేర యాగంతో కార్యక్రమాన్ని ప్రారంభించి సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీలలిత, విష్ణు సహస్రనామ పారాయణము, వేదస్వస్తి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్సీ వాణీదేవి, టీఎస్ఐడీసి చైర్మన్ వేణుగోపాలాచారి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీ లక్ష్మీకాంత్‌రావు, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ రమణాచారి, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు, గిడుగు రుద్రరాజు, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్, గ్రంథాలయ చైర్మన్ శ్రీధర్, రామ్మోహన్, పీవీ ప్రభాకర్‌రావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, వనం జ్వాలానరసింహారావు, సినీ నటుడు కాదంబరి కిరణ్, తులసి శ్రీనివాసరావు, వక్కలంక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గురునానక్, శ్రీనిధి ప్రైవేటు వర్సిటీల విద్యార్థుల సర్దుబాటు

### అవే సంస్థల్లోని ఇంజినీరింగ్ కాలేజీల్లో అడ్మిషన్లు

### రెండేళ్లపాటు ఆయా సంస్థలకు మేనేజ్‌మెంట్ కోటా సీట్ల రద్దు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుమతి లేకుండానే గురునానక్, శ్రీనిధి ప్రైవేటు యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులను వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో సర్దుబాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెండు యూనివర్సిటీల్లో చేరిన విద్యార్థులు ఆయా సంస్థలకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీల్లోనే సర్దుబాటు చేయాలని సర్కార్ నిర్ణయించింది. అలాగే రానున్న రెండేళ్లల్లో ఆయా ఇంజనీరింగ్ కాలేజీలకు మేనేజ్‌మెంట్ కోటా సీట్లను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గురునానక్, శ్రీనిధి ప్రైవేటు యూనివర్సిటీల్లో అనుమతి లేకుండా అడ్మిషన్లు తీసుకున్న నేపథ్యంలో వారి అడ్మిషన్లపై నిర్ణం తీసుకోవడానికి ప్రభుత్వం నలుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. అందులో ఇద్దరు వీసీలు ఉండగా.. మరో ఇద్దరు ఉన్నత విద్యా మండలి వైస్‌చైర్మన్లు ఉన్నారు.

కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో రెండు యూనివర్సిటీలకు సంబంధించిన విద్యార్థులను ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేసే కంటే ఆయా సంస్థలకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీల్లోనే సర్దుబాటు చేయాలని.. అలానే అనుమతి రాకముందే అడ్మిషన్లను తీసుకున్నందుకు పెనాల్టీగా రానున్న రెండేళ్ల పాటు ఆయా సంస్థకు చెందిన ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించిన మేనేజ్‌మెంట్ కోటా సీట్లను రద్దు చేయాలని కమిటీ తన నివేదికలో ప్రతిపాదనలు చేసింది. అయితే ఇంజనీరింగ్ కాకుండా ఇతర కోర్సులు ఉన్నట్టయితే వాటికి సంబంధించి ఆయా విద్యా సంస్థల్లో ఆ కోర్సులు కొనసాగితే.. వాటిలోనే సర్దుబాటు చేయాలని లేకపోతే.. సంబంధిత యూనివర్సిటీల అనుమతితో ఇతర కాలేజీల్లో సర్దుబాటు చేసేలాగా చర్యలు తీసుకోవాలని కమిటీ ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వానికి సమ్పించింది. అయితే కమిటీ ఇచ్చే నివేదకను పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆమోదించి.. వాటిని అమలు చేయనున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. గురునానక్ యూనివర్సిటీలో 2750 మంది విద్యార్థులు ఉండగా.. శ్రీనిధి యూనివర్సిటీలో 291 మంది విద్యార్థులు చేరారు.

## బోధనా వైద్యుల సమస్యలను వారంలోగా పరిష్కరించాలి

### లేకపోతే చలో డిఎంఇ చేపడతాం

### తెలంగాణ టీచింగ్ వైద్యుల సంఘం




ఆదివారం హైరదాబాద్‌లో నిర్వహించిన ఐఎంఏ తెలంగాణ టీచింగ్ వైద్యుల సంఘం సమావేశంలో పోస్టర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బోధనాసుపత్రుల్లో పనిచేస్తున్న వైద్యుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ టీచింగ్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సమస్యలను వారం రోజుల్లో పరిష్కరించకపోతే చలో డిఎంఇ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అన్వర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతిరావు తెలిపారు. తెలంగాణ టీచింగ్ వైద్యుల సంఘం సమావేశం ఆదివారం హైరదాబాద్ కోఠిలోని ఐఎంఏ హాల్‌లో జరిగింది. సమావేశంలో 32 ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి ప్రతినిధులు హాజరైనట్టు నాయకులు తెలిపారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థాయి నుంచి అడిషనల్ డీఎంఈ స్థాయి వరకు ఉన్న టీచింగ్ వైద్యులు సమావేశంలో పాల్గొన్నారని తిరుపతి రావు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కిరణ్ మాదాల, డాక్టర్ ప్రతిభా లక్ష్మి, కోశాధికారి డాక్టర్ కిరణ్ ప్రకాష్, రీజనల్ సెక్రటరీ డాక్టర్ ఎల్ రమేష్, డాక్టర్ బాబులు పాల్గొన్నారు. వైద్యులకు ఉన్న సమస్యలను పరిష్కరించకుండా.. కేవలం వైద్యులపై ఒత్తిడి పెంచే విధంగా వ్యవస్థ నడుస్తుందన్నారు. బదలీల విషయంలో, పీఆర్‌సీ ఏరియర్స్ విషయంలో పెరిపెరల్ కాలేజీల్లో ఉన్న సమస్యల విషయంలో ప్రభుత్వం త్వరగా స్పందించాలన్నారు. లేదంటే ఐక్యతను కొనసాగిస్తూ సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయడానికి వెనుకాడబోమని వారు తెలిపారు. ప్రతినెలా జరుగుతున్న సమీక్ష సమావేశంలో కేవలం టార్గెట్స్ ఇవ్వడం కాకుండా.. వైద్యుల సమస్యలపై కూడా చర్చించాలన్నారు. దేశంలో ఆరోగ్య గణాంకాలలో తెలంగాణ రాష్ట్రం ఉత్తమ స్థాయిలో ఉందంటే అది అందరివైద్యుల సమిష్టి కృషి వల్లనే అని ప్రభుత్వం గుర్తించాలన్నారు. సమస్యల విషయంలో గత ఏడాది నిరసన తెలియజేసిన సందర్భంలో మంత్రి హరీష్ రావు అందించిన భరోసాతో వెనక్కు తగ్గినప్పటికీ అందులో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా ఇంకా అలాగే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశం తరువాత అందరి ఏకాభిప్రాయంతో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి.. నిర్ధారిత వారం రోజుల సమయంలో ప్రభుత్వం స్పందించకపోతే.. ఛలో డీఎంఈ నినాదంతో కోఠిలోని డీఎంఈ కార్యాలయాన్ని ముట్టడించాలని నిర్ణయించినట్టు తిరుపతి రావు తెలిపారు.

# ఫార్మాసిటీ భూసేకరణ అవినీతిమయం

### కుర్మిద్ద నుండి చింతపట్ల వరకు చెరువుల పరిశీలన

### భూసేకరణ చట్టం గౌరవించడంలో అధికారులు విఫలం

### టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**యాచారం, జులై 9, ప్రభాతవార్త :** ఫార్మాసిటీ భూ సేకరణ మొత్తం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అవినీతిమయంగా సేకరించిందని టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని కుర్మిద్ద నుండి ఫార్మాసిటీ హటావో తెలంగాణ బచావో అనే అంశంపై తాడిపర్తి, నానక్‌నగర్, మేడిపల్లి, తక్కళ్లపల్లి, చింతపట్ల చెరువులను పరిశీలించి ఫార్మాతో జరగబోయే ప్రమాదాన్ని అంచనా వేశారు. ఈ సందర ్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రైతుల భూమిని టిఎస్ఐఐసి పేరు మీద మార్చుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. 2013 భూ చట్టం విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఫార్మాసిటీ కోసం విచ్చలవిడిగా భూసేకరణ చేపట్టిందని మండిపడ్డారు. విచ్చలవిడిగా రైతుల నుండి భూమిని లాక్ ఉందని విమర్శించారు. 2013 భూ సేకరణ చట్టం గౌరవించకుండా ఇక్కడ ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. నిజమైన లబ్ధిదారులకు ఇప్పటి వరకు ఫార్మా పరిహారం అందలేదన్నారు. ఫార్మాసిటీలో వచ్చే కంపెనీలతో ఈ ప్రాంతం మొత్తం సర్వనాశనం అవుతుందని విమర్శించారు. రాబోయే రోజుల్లో విపరీతమైన కాలుష్యభరితంగా ఈ ప్రాంతం మారుతుందని ప్రజలకు తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే ఫార్మాసిటీ ఏర్పాటును విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భవిష్యత్ తరాలకు పర్యావరణానికి పెద్ద పెను ప్రమాదం రానుందని ఆయన గుర్తు చేశారు. ఫార్మాసిటీతో గొలుసుకట్టు చెరువులు, కుంటలు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. రైతులకు, పర్యావరణానికి, భవిష్యత్ తరాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫార్మా కంపెనీలు విసర్జించే విషపూరితమైనటువంటి రసాయనాలతో గాలి, నీరు, నేల పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ఫార్మాసిటీని రద్దు చేసే పోరాటం ఆగదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్‌రెడ్డి, లిక్కి పాండురంగారెడ్డి, సర పంచ్‌లు దంతుక పెద్దయ్య, బందె రాజశేఖర్‌రెడ్డి, దోస రమేష్, ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట సమితి నాయకులు దార సత్యం, కౌవుల సరస్వతి, కనమోని గణేష్, శ్రీకాంత్‌నాయక్, వెంకటేష్, కమలాకర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, స్థానిక నాయకులు యుగంధర్‌రెడ్డి, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కోదండరాం, నాయకులు

## రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

### వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ డిమాండ్

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద ఆర్యవైశ్యలను ఆదుకోవాలని వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు గౌరిశెట్టి మునిందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి జాతీయ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ, శ్రీమురంశెట్టి శ్రీనివాస్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల్లో కేవలం 10శాతం మాత్రమే ఉన్నతస్థాయిలో ఉన్నారని మిగతా 90శాతం అత్యధికంగా నిరుపేదలుగా ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యంగా పెద్దపెద్ద కార్పొరేటర్ వ్యవస్థ వచ్చి చిన్నచిన్న కిరాణాలు



ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వరల్డ్ ఆర్యవైశ్య మహాసభలో మాట్లాడుతున్న వక్తలు

నడపుకునే వైశ్యుల జీవనోపాధిపై తీవ్రప్రభావం చూపిందన్నారు. పాలకులు ఎన్నో కులాలకు వృత్తులవారీగా సహాయాలు చేస్తున్నారనికానీ ఎంతో సౌమ్యంగా ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండే వైశ్యులను విస్మరిస్తున్నారన్నారు. ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటుచేసి వెయ్యికోట్లు కేటాయించి ఆర్యవైశ్యులకు న్యాయం చేయాలన్నారు. అన్ని పార్టీలు జనాభా ప్రాతిపదికన వైశ్యులకు మరింత రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని ఏ పార్టీ అయితే కార్పొరేషన్‌కు సహకరిస్తుందో వారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. గత 8 సంవత్సరాలుగా కార్పొరేషన్ ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేశామని కానీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఉన్న అన్ని ఆర్యవైశ్య సంఘాలను సంఘటితం చేసి కార్పొరేషన్ ఏర్పాటుకు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన వెలుబడకపోతే ఆగస్టులో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పసుమర్తి మల్లికార్జున్, కోశాధికారి ఉమ, గురుప్రసాద్, వెంకటేశ్వర్లు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

### సిఎం కెసిఆర్ అవినీతి ఢిల్లీదాకా పాకితే

## చర్యలకు చేతులెందుకు రావడం లేదు?

### వైఎస్సార్‌టిపి పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతి ఢిల్లీదాక పాకిందని బిజెపి నేతలు చెప్తున్నారని, కేంద్రంలో అధికారం పెట్టుకుని చర్యలు చేతులు ఎందుకు రావడం లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఈమేరకు ఆదివారం ట్వీట్ చేశారు. అవినీతి కెసిఆర్‌ను అరెస్టు చేయడానికి మనసురాదు ఎందుకో అన్నారు. మోడి కెసిఆర్‌ను కేడి అంటే మోడిని బోడి అని కెసిఆర్ అంటాడన్నారు. నవ్వుకొట్టినట్లు చేయి, నేను పడ్డట్లు ఏడుస్తా ఇదే ఇద్దరి మధ్య రహస్య ఒప్పందం అన్నారు. మోడి దగ్గర కెసిఆర్‌న అవినీతిపై సమాచారం ఉంటే ఇన్నాళ్లు ఎందుకు విచారణ జరిపించడం లేదన్నారు. బిజెపికి, బిఆర్‌ఎస్ బి టీం కాకపోతే కెసిఆర్‌ను ఎందుకు అరెస్టు చేయలేదన్నారు. కెసిఆర్‌ది అత్యంత అవినీతి ప్రభుత్వం అయితే తక్షణ దర్యాప్తుకి ఎందుకు ఆదేశాలు ఇవ్వడంలేదన్నారు. మాయల ఫకీరు ప్రాణాలు చిలకలో ఉన్నట్లు కెసిఆర్ అవినీతి చిట్టా మీదగ్గరన్నారు. మీకు నచ్చినట్లు కెసిఆర్ ఆడిస్తుంటే మీరు చెప్పినట్లు కెసిఆర్ ఆడుతున్నాడు. కాళేశ్వరం అవినతిపై సాక్షాధారులు మీ చేతుల్లో పెట్టుకుని యాక్షన్ తీసుకోకపోవడం మీ రహస్యబంధానికి ప్రతీక అన్నారు. లిక్కర్ స్కాంపై దూకుడు పెంచిన దర్యాప్తు సంస్థలకు కెసిఆర్ బిడ్డ కవిత ప్రధాన సూత్రదారి అని తెలిసి ఒక్కసారిగా సైలెంట్ అవ్వడంలో మీ దోస్తానాలో భాగం అన్నారు. టిఎస్‌పిఎస్‌సి స్కాంపై కేంద్రం వేసిన ఈడి విచారణలో ఐటి మంత్రి లోపమే అని తెలిసి, పట్టింపులేకపోవడం మీరు మీరు ఒక్కటే అనడానికి నిదర్శనం అన్నారు. మోడి రాష్ట్రానికి వస్తే ఎందుకు ముఖం చాటేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ప్రధానికి ఎదుటపడి ఎందుకు ప్రశ్నించనట్లు అన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, గిరిజన యూనివర్సిటీ ఏమైందన్నారు. కేంద్రం ఇచ్చే ఉద్యోగాల విషయాలలో కేంద్రంపై ఎందుకు దండయాత్ర చేయడంలేదన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్‌లు రెండు వేర్వేరు పార్టీలు కాదన్నారు. రెండు పార్టీలు కలిసి బిజెపి రాష్ట్ర సమితిని నడుపుతున్నాయన్నారు.

## దేశంలో కరోనా తాజా కేసులు - 32
### ఒకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 32 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,575కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,61,208మంది కోలుకోగా 1454 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,913కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,917కి చేరగా,80,21,282మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,019కి చేరింది.అందులో 68,34,044మంది కోలుకున్నారు. 71,944మంది మరణించారు.

## ఎరుకల వర్గానికి కొత్త పథకం

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :**రాష్ట్రంలో మరో కొత్త పథకానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. తెలంగాణలోని ఎరుకుల వర్గం కోసం ప్రభుత్వం ఒక కొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకొస్తోంది. ఎరుకుల వర్గ సాధికారత కోసం దీన్ని అమలు చేయనుంది. ఇందుకుగాను 60 కోట్ల రూపాయలతో ఈ పథకానికి ఖర్చు చేయనుంది. ఈ పథకంలో ప్రధానంగా ఎరుకుల వర్గాలకు పందులను పంపిణీ చేస్తుంది. పందుల పెంపకందారుల సంఘాలకు వీటిని అందించనుంది. శాస్త్రీయ పద్దతుల్లో పందుల పెంపకం కోసం సామాజిక స్థాయిలో అవసరమైన మౌలిక సదుపాయలతో పాటు, ఆర్థిక సహాయాన్ని అందించేందుకు పశుసంవర్థక శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

## కొత్త వరి వంగడం సృష్టి

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** బయోటెక్నాలజీ విధానంలో మరో వరి వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. రాష్ట్రంలోని వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో దీన్ని రూపొందించారు. వరంగల్-1487గా పిలిచే ఈ సన్న గింజ వంగడం వల్ల రైతులకు పలు ప్రయోజనాలున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ వరి రకాలను మర పట్టిస్తేక్వింటాలు ధన్యానికి 57 నుండి 62 కిలోల బియ్యం మాత్రమే వస్తున్నాయి. ప్రధానంగా యాసంగి పంటలో సన్న గింజలో నూక శాతం మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఇప్పుడు అభివృద్ధి చేసిన వరి వంగడానికి సంబంధించిన ధాన్యాన్ని మరపట్టిస్తే క్వింటాలుకు 70 కిలోల బియ్యం వస్తాయని స్పష్టం చేస్తున్నారు. అంతేకాకుండా నూక శాతం కూడా బాగా తక్కువగా ఉంటుందని పేర్కొంటున్నారు.

## తెలంగాణకు వర్ష సూచన

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త:** తెలంగాణలో నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి. ప్రధానంగా నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో భారీగా వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ నెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకూ రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని స్పష్టం చేసింది. అలాగే ఈ నెల 12, 13 తేదీల్లో పలు జిల్లాలకు ఎల్లో అర్ట్ జారీ చేసినట్లు తెలిపింది. పశ్చిమ భారత ప్రాంతాల నుండి రాష్ట్రంలోకి తక్కువ ఎత్తులో గాలులు వీస్తున్నట్లు పేర్కొంది. వీటి ప్రభావంతో తెలంగాణలోని పలు చోట్ల ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

## సహకార బ్యాంకు రంగంలో టు-టైర్ విధానం మేలు

### రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్ వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 9:** సహకార బ్యాంకు రంగంలో టు-టైర్ విధానం ఎంతో మేలు చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉభయ తెలుగు రాష్ట్రాల బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో ఆదివారం కోఠిలోని ఓ హోటల్‌లో జరిగింది. ఈ సమావేశంలో వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో త్రీ-టైర్ విధానం అమలులో ఉందని, దీని వల్ల పరిపాలనా పరంగా, నిర్వహణ పరంగా అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం త్రీ-టైర్ విధానంలో భాగంగా గ్రామాల స్థాయిలో ప్యాక్స్ చైర్మన్,జిల్లా స్థాయిలో డిసిసిబి చైర్మన్, రాష్ట్ర స్థాయిలో టెస్కాబ్ చైర్మన్ వ్యవస్థ అమలులో ఉందని తెలిపారు. టు-టైర్ విధానం అమలులోకివస్తే గ్రామాల స్థాయిలో ప్యాక్స్ చైర్మన్,రాష్ట్ర స్థాయిలో డెస్కాబ్ చైర్మన్ ఉంటారని, జిల్లా స్థాయిలో డైరెక్టర్ మాత్రమే రాష్ట్ర బ్యాంక్ ప్రతినిధిగా ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌లో భారీ వర్షాలు

### 76కు చేరిన మరణాలు

**ఇస్లామాబాద్, జులై 9:** పాకిస్థాన్‌ను మరోసారి వరదలు ముంచెత్తాయి. గతేడాది వరదల నుంచే ఇప్పటికీ కోలుకోలేక ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న దాయాది దేశంలో మళ్లీ భారీ వర్షాలు కురుస్తున్నాయి. వీటి కారణంగా గత రెండు వారాల నుండి ఇప్పటి వరకు 76 మంది ప్రాణాలు కోల్పోగా, 133 మందికి గాయాలైనట్లు అక్కడి జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఇందులో గడిచిన 24 గంటల్లోనే తొమ్మిది మంది చనిపోయినట్లు పాక్ మీడియా తెలిపింది. నెలరోజులుగా కురుస్తోన్న వర్షాలకు అనేక ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతోంది. కేవలం పంజాబ్ ప్రావిన్సులోనే ఇప్పటివరకు 48 మంది ప్రాణాలు కోల్పోయారు. ఖైబర్ పంఖ్తుఖ్వా ప్రావిన్సులో 20 మందితో పాటు బలోచిస్థాన్‌లో అయిదుగురు చనిపోయినట్లు ఎన్‌డిఎంఎ వెల్లడించింది. జులై 8న ఒక్కరోజే 18 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది. జులై 3 నుంచి 8 వరకు భారీ వర్షాలు కురుస్తాయని, కొండచరియలు విరిగిపడటంతో పాటు వరదలకు దారి తీస్తాయని ముందుగానే హెచ్చరించినట్లు ఎన్‌డిఎంఎ పేర్కొంది. మరోవైపు చైనాలోని కొన్ని ప్రాంతాలు ఓ వైపు భారీ ఉష్ణోగ్రతలతో వేడెక్కిపోతుండగా మరి కొన్నింటిని మాత్రం వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. చైనాలో ఏటా వరదలు మాత్రం రికార్డుస్థాయి ఉష్ణోగ్రతలతో సతమతమవుతున్నాయి.

## బౌన్సర్లను పెట్టుకున్న టమాటాల వ్యాపారి



**వారణాసి, జులై 9:** ఉత్తరప్రదేశ్‌లోని ఓ కూరగాయల వ్యాపారి తన షాపు ముందు ఇద్దరు బౌన్సర్లను నియమించుకున్నాడు. టమాటాల ధర భారీగా పెరగడంతో కొనుగోలుదారులతో ఇబ్బంది అవుతోందని బౌన్సర్లను పెట్టుకున్నట్లు దుకాణదారు చెబుతు న్నాడు. కూరగాయల వ్యాపారి మాట్లా డుతూ ప్రస్తుతం కిలో టమాటా ధర రూ.160కి చేరింది. దీంతో టమాటాలు కొనడానికి వచ్చే వారు ఇక్కడ ఘర్షణలకు పాల్పడుతున్నారు. కొంత మందయితే టమాటాలను దొంగతనంగా ఎత్తుకు పోతున్నారని తెలిపాడు. టమాటాల ధర ప్రస్తుతం కిలో రూ.160గా ఉంది. షాపుకి వచ్చే వారు 50 గ్రాములు, 100 గ్రాములు మాత్రమే కొంటున్నారని, మా షాపులో టమాటాలు దండిగా ఉన్నందున ఇక్కడ ఎలాంటి హింసాత్మక సంఘటనలుచెలరేగకుండా చూసేందుకు ఇద్దరు బౌన్సర్లను నియమించానని పేర్కొన్నారు. కూరగాయల షాపు ముందు బౌన్సర్లు విధులు నిర్వహిస్తున్న ఈ వీడియో ఇప్పుటు ఇంటర్నెట్‌లో స్వైరవిహారం చేస్తోంది. నెటిజన్లు కూడా అందుకు తగ్గట్లుగానే చిత్రవిచిత్రమైన కామెంట్లతో స్పందిస్తున్నారు.

## ఆర్బిటర్ లేకుండా ల్యాండర్, రోవర్లతోనే
# చంద్రయాన్-3 ప్రయాణం
### మూడోసారి జాబిల్లి యాత్రకు కొన్ని మార్పులు



ఈ నెల 14న ప్రయోగించనున్న చంద్రయాన్-3 ఉపగ్రహం

**శ్రీహరికోట (తడ), జూలై 9 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3లో కొన్ని మార్పులు చేసింది. ఈ నెల 14న ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికి రెండు జాబిల్లి యాత్రలు ముగిశాయి. అవి సాంకేతికంగా ఫెయిల్యూర్ అయినప్పటికీ పరిశోధనలో విజయం సాధించాయి. ఈ సారి చంద్రయాన్-3 సాంకేతికంగా కూడా సక్సెస్ సాధించాలన్న లక్ష్యంతో ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ చంద్రయాన్‌ను రూపొందించారు.

గతంలో జరిగిన జాబిల్లి యాత్రలను ఒకసారి పరిశీలిస్తే... 2008 అక్టోబర్ 22న పిఎస్ఎల్‌వి సి-11 రాకెట్ ద్వారా చంద్రయాన్-1 ప్రయోగించారు. 1380 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం అదే ఏడాది నవంబర్ 14న చంద్రునిపై దిగి పరిశోధనలు చేయాల్సి ఉంది. అప్పట్లో ఈ ఉపగ్రహంలో ఆర్బిటర్‌తో పాటు మూన్ ఇంపాక్ట్ ప్రోబోను అమర్చి పంపించారు. 312 రోజుల తర్వాత చంద్రయాన్-1తో భూకేంద్రాలకు సంబంధాలు తెగిపోయాయి. అయితే అప్పటి ప్రయోగం 95 శాతం సక్సెస్ అయినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇక చంద్రయాన్-2 ఉపగ్రహాన్ని 2019 జూలై 22న జిఎస్ఎల్‌వి-మార్క్3 రాకెట్‌ద్వారా ప్రయోగించారు. వాస్తవానికి ఈ ప్రయోగం జూలై 14నే జరపాల్సి ఉన్నప్పటికీ ఆఖరి క్షణంలో సాంకేతిక కారణాలతో నిలిచిపోయింది. ఎట్టకేలకు జరిగిన ప్రయోగం పాక్షిక విజయాన్ని సాధించింది. చంద్రయాన్-2లో 2379 కిలోల ఆర్బిటర్, 1471 కిలోల ల్యాండర్, 27 కిలోల రోవర్‌లను ఉపయోగించారు. అయితే విక్రమ్ పేరుతో నిర్మించిన ల్యాండర్ చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగక పోవడంతో అందులోని ప్రజ్ఞాన్ రోవర్‌తో పాటు నిరుపయోగమైంది. ఆర్బిటర్ మాత్రం చాలాకాలం చంద్రుని చుట్టూ తిరిగి తన పరిశోధనలు అందించింది. అప్పట్లో ఇస్రో శాస్త్రవేత్తలు 98శాతం ఈ ప్రయోగం విజయవంతమైనట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం చంద్రయాన్-3లో ఆర్బిటర్‌ను ప్రవేశపెట్టలేదు. కేవలం ల్యాండర్, రోవర్‌లను ఈ ప్రయోగంలో చేర్చారు. 3900 కిలోల బరువు ఉన్న ల్యాండర్, రోవర్, ఇతర ఉపకరణాలను ఎల్‌విఎం3-ఎం4 భారీ రాకెట్ మోసుకెళ్లనుంది.

2023 జూలై 14న ముహూర్తం కుదిరింది. ఈ ప్రయోగాన్ని పూర్తిగా విజయవంతం చేసి అమెరికా, రష్యా, చైనాలకు ఏమాత్రం తాము తీసిపోమని ప్రపంచానికి ప్రకటించాలని ఇస్రో శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. భారత ప్రభుత్వం 615 కోట్ల రూపాయలను ఇందుకోసం వెచ్చించింది. చంద్రుని దక్షిణ ధ్రువంపై ల్యాండర్, రోవర్‌లు క్షేమంగా, అత్యంత భద్రంగా సాఫ్ట్ ల్యాండింగ్ అయితే ఒక మూన్ డేలో జాబిల్లిపై పరిశోధనలు చేసి ప్రపంచ అంతరిక్ష శాస్త్రవేత్తలకు అందించాల్సి ఉంది.

## రికార్డు స్థాయిలో పసుపు ధర

### క్వింటా రూ.9,700కు చేరిన రేటు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** తెలంగాణలో పసుపునకు రికార్డు ధర లభిస్తోంది. క్వింటాలు పసుపు గరిష్ట ధర 9,200 రూపాయల నుండి 9,700 రూపాయల వరకూ పలుకుతోంది. ఈ సీజనులో ఇదే ఇదే రికార్డు స్థాయిలో ధర పలకడం అని అధికారులు చెబుతున్నారు. దీంతో ఇంత కాలం కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచుకున్న రైతులకు మంచి ధర లభిస్తోంది. రాష్ట్రంలోని నిజామాబాద్ మార్కెట్‌కు జగిత్యాల జిల్లాకు చెందిన రైతులు తీసుకొచ్చిన పసుపునకు 9,600 రూపాయలు ధరల లభించింది. అయితే గత వారం కూడా నిజామబాద్ మార్కెట్ యార్డులో క్వింటాల్ పసుపు 9,269 రూపాయలు చొప్పున ధర పలికింది. కాగా గత సీజనులో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు పసుపు రైతులకు సరైన దిగుబడి లేకపోవడం, వచ్చిన దిగుబడికి కూడా సరైన ధర లేకపోవడంతో నిరాశలో ఉన్నారు. కానీ ఇప్పుడిప్పుడే పసుపునకు మంచి ధర వస్తోంది.

## మత్స్యకారుల కోసం హెల్ప్‌లైన్ ఏర్పాటు

### నేడు ప్రారంభించనున్న రాష్ట్ర మత్స్య శాఖ

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :** మత్స్యకారుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తోంది, మత్స్యకారులకు ప్రభుత్వ పథకాల సమాచారం అందించడంతోపాటు, వారి సమస్యల పరిష్కారానికి హెల్ప్ లైన్ ప్రారంభించాలని రాష్ట్ర మత్స్య శాఖ అధికారులు నిర్ణయించారు. జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఈ నెల 10వ తేదీన ఈ హెల్ప్‌లైన్ ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ ఈ హెల్ప్ లైన్ పని చేయనుంది. తర్వాత నిరంతర సేవలు అందుబాటులో ఉంటాయిన అధికారులు వెల్లడించారు. తెలంగాణలో 4.50 లక్షల మంది మత్స్యకారులు ఉండగా, వీరి సమస్యల పరిష్కారానికి ఈ హెల్ప్‌లైన్ పనిచేస్తుందని చెబుతున్నారు.

## దిగొచ్చిన చికెన్ ధరలు

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :**గత రెండు నెలలుగా భారీగా పెరిగిన చికెన్ ధరలు క్రమేపీ దిగొస్తున్నాయి. వేసవి ఉష్ణోగ్రతలతో కోళ్లు చనిపోవడంతో డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక భారీగా వాటి రేట్లను పౌల్ట్రీ యాజమాన్యాలు పెంచేశాయి. దీంతో మే, జూన్ నెలల్లో అయితే కిలో చికెన్ ధర 350 రూపాయలకు చేరుకుంది. దీంతో చాలా మంది సామాన్య, పేద కుటుంబాలు చికెన్‌కు దూరమయ్యాయి. ఇప్పుడు చికెన్ ధరలు కొద్దిగా తగ్గుతూ వస్తోంది. కోళ్ల సరఫరా కూడా పెరగడంతో చికెన్ ధరలు తగ్గాయి. ప్రస్తుతం కిలో చికెన్ ధర 220 రూపాయల నుండి 250 రూపాయల వరకూ ఉంది. మరికొద్ది రోజుల్లో చికెన్ ధర మరింత తగ్గుతుందని వ్యాపారవర్గాలు చెబుతున్నాయి.

# తెలంగాణకు కేంద్రం ఇంకా రూ.2లక్షల కోట్లు ఇవ్వాలి

**రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 9:** గతంలో ఎన్నడు లేనివిధంగా తెలంగాణ సర్కార్ పెద్ద ఎత్తున ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై బిజెపి నేతలవి తప్పుడు వ్యాఖ్యలంటూ ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఆదివారంనాడు ఎమ్మెల్యే మెతకు ఆనంద్, ఎమ్మెల్సీ తాత మధుసూదన్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీ... రాజకీయ నేతలా విమర్శలకే పరిమితయ్యారని, జిల్లా ప్రజలకు నిరాశ కల్పించారని విమర్శించారు. ప్రధాని... బిజెపి నేతలు ఇచ్చిన స్క్రిప్ట్‌ను మాత్రమే చదివారని,ఎక్కువ చదువుకొని ఉంటే ఇలాంటి పరిస్థితే ఉండేది కాదని, మోదీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రధాని మోడీ అదానీ, అంబానీల కోసం తప్ప ప్రజల కోసం పనిచేయడం లేదని ఆరోపించారు.తెలంగాణలో గత 9 సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగాలను 2.20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని, మరో 1.50లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు. కానీ,కేంద్ర ప్రభుత్వంలో 16లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరానికి దేశ వ్యాప్తంగా 2 కోట్ల ఉద్యోగాల భర్తీ చేస్తామని చెప్పిన బిజెపి... ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రానికి ప్రైవేటు కంపెనీల అకర్శించడం ద్వారా అప్పటి వరకు 23వేల కంపెనీలు,సంస్థలు రూ.2.65 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాయని, వీటి ద్వారా 17.82లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు. ఐటీ రంగంలో తెలంగాణలో 9 లక్షలకు పైగా ఉద్యోగాలు చేస్తున్నారని, తెలంగాణ వచ్చే నాటికి వీరు 3లక్షలు కూడా లేరని, ప్రస్తుతం ఐటీ ఎగుమతులు గణనీయంగా పెరిగాయన్నారు. మోడీ అసమర్థత, ఆచేతనతో ప్రతి రోజు 270 కంపెనీలు మూత పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లెక్కలు తప్పయితే తాను ముక్కు నేలకు రాయడానికి సిద్దమంటూ సవాల్ విసిరారు. వీటిపై బిజెపి నేతలు స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జిఎస్‌డీపీ గణనీయంగా పెరిగిందని,కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి జరగలేదని కేంద్ర మంత్రే... ప్రధాని సమక్షంలో పార్లమెంట్‌లో సమాధానం ఇచ్చారని గుర్తు చేశారు. కొన్ని సంవత్సరాలుగా అవినీతిపై బిజెపి నేతలు... వాటిలో ఒక్కదాన్నైనా నిరూపించారా? అంటూ ప్రశ్నించారు. కర్ణాటకలో బిజెపి ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని,అక్కడి ప్రజలు బిజెపిని చిత్తుగా ఓడించారన్నారు. తెలంగాణ రాష్ట్రం కేంద్రానికి రూ.3.60 లక్షలకోట్లు ఇస్తే కేంద్రం తెంగాణకు రూ.1.60లక్షల కోట్లు మాత్రమే ఇచ్చిందన్నారు. కేంద్రమే ఇంకా రూ.2లక్షల కోట్లు ఇవ్వాలిసి ఉందన్నారు. కేంద్రం చేసిన అప్పుడు ఎంత? రాష్ట్రం చేసిన అప్పు ఎంత అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు రైతుబంధు ద్వారా 70వేల కోట్లకు పైగా రైతు ఖాతాల్లో నేరుగా వేశామని, కేంద్ర ప్రభుత్వ 13 కోట్ల మంది రైతులకు డబ్బులు వేస్తామని చెప్పి... 3 కోట్లకే పరిమితం చేసిందని ఆరోపించారు.

# వైఎస్సార్సీకి ఇక బైబై

**ఏలూరు సభ నుండి ఎపి సిఎం జగన్‌ను ఏకవచనంతోనే పిలుస్తా**

**రూ.1.18 లక్షల కోట్లు బడ్జెట్‌లో చూపలేదు**

**మద్యంపై వచ్చిన ఆదాయంలో రూ.30 వేల కోట్లకు లెక్కల్లేవ్**

**ఏలూరు బహిరంగ సభలో పవన్**



ఆదివారం ఏలూరు బహిరంగ సభలో ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

**ప్రభాతవార్త-ఏలూరు:** హలో ఏపి..బైబై వైఎస్సార్సీ అనడానికి నాకుబాధగా వుంది.. ఇది ప్రజల నుండివచ్చిన నినాదం..నాకు నిజంగా రాజకీయం అవసరం లేదు.. అలాగే నా కుటుంబాన్ని, నా భార్య, తల్లిని వైఎస్సార్సీ నేతలతో తిట్టించుకోవడం సరదాకాదు..అంబేద్కర్ వంటి మహానుభావుల స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా.. సిఎం స్థానంలో వున్న ఏ వ్యక్తిని అయినా నేను గౌరవిస్తా..అంతేగాని జగన్‌కి ఇచ్చే గౌరవం మాత్రం కాదు..ఏలూరు సభ నుండే జగన్‌ను ఏకవచనంతో పిలుస్తా..రాష్ట్ర యువత మొత్తం నీవైపు చూస్తుంటే నువ్వు దిగజారి మాట్లాడుతున్నావు..జగన్ అనే వ్యక్తి సిఎంగా అనర్హుడు..ప్రజలు సిఎం జగన్‌కు బానిసలు కాదు..ఏపి బడ్జెట్‌లో రూ.1.18 లక్షల కోట్లకు బడ్జెట్‌లో చూపలేదు..మద్యంపై వచ్చిన ఆదాయంలో రూ.30వేల కోట్లకు బడ్జెట్‌లో లెక్కల్లేవ్..అనేక సంక్షేమ కార్యక్రమాలకు కేటాయిం చిన వేల కోట్లు పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదు..వీటన్నింటిపై వైఎస్సార్సీ ప్రభుత్వం గద్దె దిగినతర్వాత ఊరు, వాడా జగన్‌ను వెంటాడుతా..2024 ఎన్నికల్లో నేను గెలుస్తానో..లేదో తెలియదుగాని నా ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి కోసం నేను ఎప్పుడూ పోరాడుతూనే వుంటా..అంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఉద్రేగపూరిత ప్రసంగం చేశారు. వారాహి యాత్ర రెండవ దశ యాత్రలో భాగంగా ఆదివారం రాత్రి ఏలూరులోని పాతబస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ తాను రాజకీయ విలువల కోసం మాట్లాడుతుంటే వైఎస్సార్సీ నేతలు తన కుటుంబం గురించి చాలా నీచంగా మాట్లాడుతున్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానా రూ.10 లక్షల కోట్లుకాగా అందులో రూ.1.18 లక్షల కోట్లను (ఆఫ్ బడ్జెట్ బారోయింగ్) బడ్జెట్‌లోనే చూపలేదని కాగ్ నివేదికలు వెల్లడిస్తున్నాయని విమర్శించారు.

# నకిలీ సరుకులకు కేరాఫ్‌గా మారుతున్న దేశ రాజధాని

**ఖరీదైన విదేశీ సిగరెట్ల పేరిట నాసిరకం పొగాకుతో కల్తీ వస్తువుల తయారీ**

**నికోటిన్ సహా ప్రమాదకర రసాయనాలతో ఇ సిగరెట్ల తయారీ**

**హైదరాబాద్, జులై 9, ప్రభాతవార్త :**దేశ రాజధాని ఢిల్లీ నగరం కల్తీ వస్తువుల తయారీకి కేరాఫ్‌గా మారుతోంది. నిన్నటి వరకు కొన్ని రకాల నకిలీ వస్తువుల తయా రీ వరకే పరిమితమైన ఢిల్లీ నగరం నేడు ఖరీదైన విదేశీ సిగరెట్ల పేరిట నాసిరకం పొగాకుతో కల్తీ వస్తువుల తయారీతో పాటు నికోటిన్ సహా ప్రమాదకర రసాయనాలతో ఈ..సిగరెట్ల తయారీ కూడా ఎక్కువగా జరుగుతుండడం పోలీసులకు పెద్ద సవాల్‌గా మారుతోంది. ఢిల్లీ నగరంలో తయారవుతున్న కల్తీ సరుకు హైదరాబాద్ సహా దే శంలోని అన్ని నగరాలకు సరఫరా అవుతుండగా ఆయా నగరాలలోని చోటా వ్యాపారులు, నేరగాళ్ల వీటికి ఏజెంట్లుగా వ్యవహరిస్తూ మార్కెట్లను శాసించే స్థాయికి చే రుకోవడం విశేషం.

ఢిల్లీ సరుకు అంటే ఒకప్పుడు కచ్చితంగా మంచిదనే పేరుండేది. కానీ నేడు అక్కడ నుంచి వచ్చే సరుకంతా నకిలీదిగా వుంటోందని పోలీసులకు అందుతున్న ఫిర్యా దులు చెబుతున్నాయి. ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల దుస్తుల ఉత్పత్తులు మొదలుకొని విద్యుత్ ఉపకరణాలు, సిగరెట్లు, గృహోపకరణాలు, ఆహార వస్తువులు ఇలా అనేక రకాల ఉత్పత్తుల నకిలీకి ఢిల్లీ కేంద్రంగా మారడం ఇప్పుడు హాట్ టాఫిక్‌గా మారింది. హైదరాబాద్‌లోని కోఠి, బేగంబజార్ సహా అనేక ప్రాంతాలలో నగర పోలీసులతో పాటు ఢిల్లీ పోలీసులు బడా కంపెనీల ప్రతినిధులతో కలిసి నకిలీ ఉత్పత్తులను అమ్మేవారి కోసం తరచూ సోదాలు జరుపుతున్నారంటే వీటి చలామణి మార్కెట్లో ఏ స్థా యిలో వుందో ఊహించుకోవచ్చు. ఒక్క హైదరాబాదే కాదు దేశంలోని అన్ని ప్రముఖ నగరాలలోనూ ఇదే తరహాలో నకిలీలు రాజ్యమేలుతున్నాయంటే అతిశయోక్తి కాదు. ఇటీవల కాలంలో నకిలీ ఉత్పత్తుల వెల్లువలో ఎక్కువగా పట్టుబడుతున్నవి నకిలీ విద్యుత్ ఉపకరణాలు, దుస్తులు, నూనెలు, సబ్బులు, ఆహార వస్తువులతో పాటు ఖరీదైన విదేశీ సిగరెట్ల పేరిట నకిలీ, నాసిరకం సిగరెట్లు, నికోటిన్ సహా ప్రమాదకర రసాయనాలతో తయారవుతున్న ఈ..సిగరెట్లు వుంటున్నాయి. ఇతర వస్తువుల వి షయం ఎలావున్నా ఆహార వస్తువులతో పాటు నకిలీ సిగరెట్లు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. వీటిని చలామణి చేస్తున్న నేరగాళ్లు ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకుంటున్నారు. ముఖ్యంగా గడచిన ఏడాది కాలంగా నకిలీ విదేశీ సిగరెట్లు, నకిలీ ఈ..సిగరెట్ల వరుసగా పట్టుబడుతుండడం గమ నార్హం. భారత్‌లో సిగరెట్ ప్రియులకు కొదవలేదన్న సంగతి బహిరంగ రహస్యమే. ఇందులో విదేశీ సిగరెట్లు అంటే మోజుపడే వారు మరింత మంది వుండేది విదితమే. సరిగ్గా ఈ అంశాన్ని సొమ్ము చేసుకుంటున్న స్మగ్లర్లు బీడీల తయారీలో వాడే నాసికరం పొగాకును వాడుతూ అందులో కొంత రంగు, వాసన కలిపి విదేశీ సిగరెట్ల మా దిరిగా చక్కగా ప్యాకింగ్ చేస్తూ వాటిని అనేక నగరాలలోని ఇష్టారాజ్యంగా పంపిణీ చేయసాగారు. పట్టుమని రూపాయి కూడా ఖరీదు చేయని నకిలీ సిగరెట్లు డీలర్లకు రెండు రూపాయల నుంచి మూడు రూపాయలకు ఇస్తున్నారు. వీటిని కొంటున్న వ్యాపారులు 25 రూపాయల నుంచి 40 రూపాయల వరకు అమ్ముతూ రెండు చేతులా సంపాదిస్తున్నారు. విదేశీ సిగరెట్ల పేరిట దమ్ము పీలుస్తూ రింగు రింగులుగా పొగ వదులుతున్న పొగరాయుళ్ల తాము తాగేది నకిలీ సిగరెట్ అనేది తెలియక తమ ఆ రోగ్యాన్ని తామే పాడుచేసుకుంటున్నారు. సాధారణంగా విదేశీ సిగరెట్లు అంటే ఫారిన్, బ్రిటీష్, జర్మనీ దేశాల సరుకుకు బాగా డిమాండ్ వుంటుంది. ఇదే క్రమంలో న కిలీ సరుకును తయారుచేస్తున్న స్మగ్లర్లు సిగరెట్ ప్రియుళ్ల ఆరోగ్యాన్ని హరిస్తున్నారు.




**కల్తీ ఆహార వస్తువులు, నకిలీ సిగరెట్లతో ప్రజల ఆరోగ్యం ప్రమాదం**

ఇదిలావుండగా కల్తీ ఆహార వస్తువులతో పాటు నకిలీ సిగరెట్లతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడిందని నిపుణులు చెబుతున్నారు. ఆహార వస్తువుల తయారీ, విక్రయా ల విషయంలో సర్కారీ విభాగాలు కఠినంగా వుండాలని వారంటున్నారు. ఇదే సమయంలో నకిలీ సిగరెట్ల క్రయ విక్రయాలలోనూ ఇదేరీతిన వుండాలని వారు చెబు తున్నారు. సిగరెట్ పీల్చడమే ప్రమాదకరం అయినపుడు నకిలీ సిగరెట్ మరింత ప్రమాదకరమని క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు చెబుతున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని నగ రాలలో నకిలీ సిగరెట్ల అమ్మకాలపై తమకు సమాచారం వుందని, ఈ విషయంలో ఆయా ప్రాంతాల పోలీసులతో పాటు పౌర విభాగాల అధికారులు కఠినంగా వ్యవ హరించాలని వారు కోరుతున్నారు. కల్తీ సిగరెట్ల వాడకం వల్ల నోటి క్యాన ్సర్, గుండె క్యాన్సర్, రక్త క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులు వచ్చే అవకాశాలున్నా యని వారంటున్నారు. సిగరెట్లు వాడుతున్న వారు క్యాన్సర్ బారినపడుతూ నిత్యం తమ వద్దకు వస్తున్నారని, ఇందులో నకిలీ సిగరెట్ల బారిన పడ్డ వారు కూడా వు న్నారని వైద్యులు తెలిపారు.

# మంచి మాట చెప్తా రాసుకో..

## 'బ్రో' నుంచి సందేశాత్మక నృత్యగీతం 'మై డియర్ మార్కండేయ'



తెలుగు సినీ పరిశ్రమలో అగ్రనిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, పవన్‌కల్యాణ్–సాయిధరమ్‌తేజ్ ద్వయం తొలి సారిగా కలిసి నటిడ్తున్న చిత్రం 'బ్రో'. ఈచిత్రంల కోసం జీస్టూడియోస్‌తో చేతులు కలిపింది.. సముద్రఖని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 28న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఇప్పటికే విడుదలైన క్యారెక్టర్ పోస్టర్లు, ప్రోమోలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చిం ది.. ఆదివారం బ్రో చిత్రం నుంచి మొదటి సింగిల్‌ను విడుదల చేశారు.. థమన్ సంగీతం అందించారు. పవన్‌కల్యాణ్, సాయి ధరమ్‌తేజ్‌లపై చిత్రీక రించిన మై డియ ర్ మార్కండేయ పాటను రేవంత్, స్నిగ్ధ శర్మ ఆలపించారు.. రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు.. ఈపాటకు గణేష్ స్వామి, భాను నృత్యరీతులు అందించారు. చిత్రం కోసం ప్రత్యేకంగా నిర్మించిన విలాస వంతమైన పబ్‌సెట్‌లో ఈ పాటను చిత్రీకరిం చారు. సమయం, జీవితం గురించి లోతైన భావంతో నిండిన ఈపాట సందేశాన్ని ఇవ్వటంతో పాటు అందరూ కాలు కదిపేలా ఉంది. మైడియర్ మార్కండేయ పాట కమాన్ కమాన్ డ్యాన్స్ బ్రో.. అంటూ సాగింది.. తన చరిష్మాతో నిండుదనం తీసుకొచ్చే పవన్‌కల్యాణ్ రాకతో పాట ఊపందు కుంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సి నపనిలేదు.. మంచి మాట చెప్తా రాసు కో.. మళ్లీ పుట్టి భూమికి రానేరావు నిజం తెలుసుకో.. పక్కదిగి నిద్రలేచే ప్రతి రోజు పండగ చేసుకో.. అనే పంక్తులు ఆయన వ్యక్తిత్వానికి, పాత్రకు సరిగ్గా సరిపోయేలా ఉన్నాయి.. ఈ పాటలో ప్రత్యేకపాత్రలో కన్పిస్తున్న ఊర్వశి రౌతేలా తన అందం, నాట్యం తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టైటిల్ పాత్రలో పవన్ కల్యాణ్ నటిస్తు న్నారు.. మార్క్ ఆకా మార్కండే యులుగా సాయిధరమ్‌తేజ్ నటిస్తు న్నారు. ప్రస్తుతం నిర్మాణా నంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. కేతిక శర్మ, ప్రియా ప్రకాష్ వారియర్, సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా, తని కెళ్ల భరణి, వెన్నెల కిషోర్ , సబ్బరాజు, పృధ్వీరాజు, నర్రా శ్రీను తదితరులు నటిస్తున్నారు.

# కౌంట్ డౌన్ షురూ! 'జవాన్' ప్రివ్యూ

ఎంటైర్ ఇండియా ఎంతో ఆసక్తిగా గమనిస్తున్న భారీ బడ్జెట్ మూవీ 'జవాన్'.. ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. జవాన్ ప్రివ్యూకి డేట్ , టైమ్ ఖరారైంది.. ఈనెల 10న ఉదయం 10 గంటల 30 నిముషాలకు రిలీజ్ చేస్తున్నట్టు కింగ్‌ఖాన్ షారూక్ తన సోషల్‌మీడియా ద్వారా ప్రకటించారు.. ఈ ప్రకటనతో అభిమానులు, ప్రేక్షకుల అంచనాలు రెట్టింపయ్యాయి.. జవాన్ సినిమాను ప్రకటంచి నప్పటి నుంచి ఈమూవీ ఎలా ఉండబోతుంది? అసలు షారూక్ ఖాన్ స్టార్‌డమ్‌ను అట్లీ ఎలా చూపించబోతున్నారు? అసలు సినిమా అన్నివర్గాలను ఆకట్టుకుంటుందా? అని అందరూ చర్చించుకుంటున్నారు.. సినీప్రేక్షకులు, మీడియా వర్గాలన్నీ ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో ప్రివ్యూ డేట్, టైమ్ ప్రకటించారు. దీంతోసినిమాపై జాతీయస్థాయిలో సోషల్‌మీడియా సహా ఇతరత్రా మాధ్యమాల్లో ఈచిత్రం గురించి విశేషాలు వైరల్ అవుతున్నాయి.. ఇప్పటి వరకు షారూక్ ఖాన్‌ను సిల్వర్‌స్క్రీన్‌పై చూడని విధంగా చూడబోతున్నారు.. ఈసినిమాటిక్ జర్నీ ప్రేక్షకులకు ఓ అద్భుతమైన అనుభూతిని అందించటంలో సందేహంలేదని అంటున్నారు. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ సమర్పణలో గౌరీఖాన్ నిర్మాతగా జవాన్‌సినిమాను నిర్మిస్తున్నారు. అట్లీ దర్శకత్వం వహిస్తున్నారు. గౌరవ్ వర్మ సహనిర్మాత, ప్రపంచ వ్యాప్తంగా జవాన్ చిత్రం సెప్టెంబర్ 7న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.



# పుట్టినరోజు సందర్భంగా రిషబ్‌శెట్టి ఫౌండేషన్ ప్రారంభం

గత ఏడాది విడుదలైన కన్నడ చిత్రం 'కాంతార' అక్కడ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ కావటంతోపాటు హిందీ, తెలుగు, తమిళ భాషల్లో విడుదలై అన్ని భాషల్లో ఘన విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఈసినిమాలో హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన రిషబ్‌శెట్టి టాక్ ఆఫ్ ది ఇండియన్ ఇండస్ట్రీగా మారారు. ఇపుడు ఆయన కాంతారా2 సినిమా ప్రీప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నారు.. తాజాగా తన పుట్టినరోజును జరుపుకున్నారు.. ఆయన సతీమణి ప్రగతి రిషబ్‌శెట్టి ఫౌండేషన్‌ను ప్రారంభించారు.. బెంగళూరులో రిషబ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ వేడుకల్లో రిషబ్‌శెట్టి అభిమానులు భారీగా సంఖ్యలో పాల్గొన్నారు.. ఈసందర్భంగా





ఆయన మాట్లాడారు. పల్లెటూరి నుంచి కలల్ని మూటగట్టుకుని సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కుర్రాడిని నేను అని అన్నారు.. ఇవాళ మీ అందరి ఆదరాభిమానాలు చూరగొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు.. కన్నడ ప్రేక్షకులు ఆదరించటం వల్లే ఈసినిమా గ్లోబల్ సినిమా అయ్యిందన్నారు.ప్రేక్షకులకు నా కృతజ్ఞతలు తెలుపుకోవటానికి ఎన్నాళ్లుగానే వేచి చూస్తున్నానని, ఇవాళ నా పుట్టినరోజు సందర్భంగా అది సాకారమైందన్నారు.. నా కోసం, నన్ను చూడటం కోసం అభిమానులు వర్షాన్ని కూడ లెక్కచేయకుండా నిలుచున్న తీరు నా మనసును తాకిందన్నారు.. వాళ్ల అంకితభావం వల్ల గౌరవం పెరిగిందన్నారు. నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు వారి అభిమానాన్ని గుండెల్లో దాచుకుంటాను అని అన్నారు. ఆ రుణం తీర్చుకోలేనిదని, నా అభిమా నులకు, స్నేహితులకు, నా భార్య ప్రగతి శెట్టికి, ఈ ఈవెంట్ ఆర్గనైజ్ చేసిన ప్రమోద్ శెట్టికి ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు అన్నారు. ప్రమోద్ శెట్టి మాట్లాడుతూ, చాలా ఏళ్లుగా రిషబ్‌శెట్టి కర్ణాటకలోని ప్రభుత్వ పాఠశాలలకు తనవంతు సాయం చేస్తూనే ఉన్నారని, ఈ విషయాన్ని ఎపుడూ మీడియాతో పంచుకోలేదని అన్నారు. రిషబ్‌శెట్టి సతీమణి ప్రగతి శెట్టి ఇదే వేదికపై కీలక ప్రకటన చేశారని అన్నారు. రిషబ్‌శెట్టి ఫౌండేషన్‌ను ఆమె అనౌన్స్‌చేశారన్నారు.విద్యా ప్రాముఖ్యతను చాటటానికి ఈ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈసందర్భంగా వేదికపై టైగర్ డ్యాన్స్, చేడ్ ప్రోగ్రామ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# సరికొత్త అనుభూతి: 'మహావీరుడు'

హీరో శివకార్తికేయన్ హీరోగా, మండేలా ఫేం మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న ఫాంటసీ యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు . అదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రాన్ని శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ ఏషియన్ సినిమాస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేస్తోంది.. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. ఈనెల 14న ఈచిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరో అడివి శేష్, స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. హీరో శివ కార్తికేయన్ మాట్లాడుతూ, ఈచిత్రం ఫాంటసీ జానర్ మూవీ



అన్నారు.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇస్తుందన్నారు. దర్శకుడు అశ్విన్ బ్రిలియంట్‌గా తీశారన్నారు. సునీల్‌ఆరు చాలా మంచి వ్యక్తి ఆయనతో మరిన్ని సినిమాలు చేయాలనుకుంటున్నట్టు తెలిపారు.. ఆదితి చక్కగా నటించిందన్నారు.. సరితగారితో పనిచేయటం ఆనందంగా ఉందన్నారు.. ఏషియన్ సునీల్‌గారికి, జాన్వీకి కృతజ్ఞతలు అని తెలిపారు. ఈ సినిమాలో మంచి సర్‌ప్రైజ్ ఉంటుందని, అందరూ థియేటర్‌కు వెళ్లి చూడాల్సిందిగా కోరారు. అడివి శేష్ మాట్లాడుతూ, శేఖర్ కమ్ములగారు తనకు గురువు అని అన్నారు. ఈసినిమాని తెలుగు సినిమాలానే చూడాలని అన్నారు. అందరం సపోర్ట్‌చేయాలన్నారు. కార్యక్రమంలో శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, దర్శకుడు అశ్విన్‌కు అభినందనలు అని అన్నారు. ఈచిత్రం ప్రత్యేకంగా ఉంటుందని భావిస్తున్నానని అన్నారు. మహావీరుడు టైటిల్, విజువల్స్ గొప్పగా ఉన్నాయన్నారు. ఆదితి శంకర్, దర్శకుడు మడోన్ అశ్విన్,సరిత, అనుదీప్,నిర్మాత అరుణ్ విశ్వ తదితరులు మాట్లాడారు.




న్యూ ఫొటోలుక్: కృతిశెట్టి

# విజయ్ దేవరకొండ షూటింగ్‌కు రెడీ

విజయ్ దేవరకొండ, పరశురామ్ కలిసి చేయబోతున్న సినిమా మరోసారి సెన్సేషన్ క్రియేట్ చేసేందుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో రెండో సినిమాను ఈ మధ్యే ప్రారంభించారు.. ఈ మూవీలో విజయ్ దేవరకొండ సరసన మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించనుంది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించిన అప్‌డేట్ వచ్చింది.. విజయ్ దేవరకొండ,



మృణాళ్ కాంబోలో రాబోతున్న ఈసినిమాను నిర్మాత దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే అంచనాలు పెరిగాయి. ఆ అంచనాలకు తగ్గట్టు సినిమాను తెరకెక్కించబోతున్నారు తాజాగా ఈమూవీకి సంబంధించిన లొకేషన్ వేట కూడ పూర్తయింది.. త్వరలోనే షూటింగ్ ప్రారంభించబోతున్నామని మేకర్స్ ప్రకటించారు. ఈ మేరకు యూనిట్ ఓ ఫొటోను విడుదలచేసింది.. అందులో టీం అంతా కూడ నవ్వులు చిందిస్తూ ఉన్నారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 54వ చిత్రంగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది.. త్వరలోనే ఈసినిమా షూటింగ్ ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది.

# 'మిస్టర్ ఇడియట్' టైటిల్‌పోస్టర్

మాస్ మహారాజ్ రవితేజ తమ్ముడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా నటిస్తున్న చిత్రానికి 'మిస్టర్ ఇడియట్' అనే టైటిల్‌ను ఖరారుచేశారు.. సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్‌ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జేజేఆర్ రవిచంద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. పెళ్లి సంద–డి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్టు చేస్తున్నారు.. ఆదివారం ఈసినిమా టైటిల్ పోస్టర్,ప్రీలుక్‌ను మాస్‌మహారాజ్ రవితేజ ఆవిష్కరించారు. నా కెరీర్‌లో ఇడియట్ సినిమాకు ఎంత ప్రాముఖ్యత ఉందో అందరికీ తెలిసిందే అన్నారు. ఇపుడు మా రఘు కుమారుడు మాధవ్ మిస్టర్ ఇడియట్ తో



ప్రేక్షకులముందుకు రాబోతున్నాడని అన్నారు. నాలాగే తనకు కూడ ఈ మూవీ బిగ్గెస్ట్ మూవీలా నిలవాలని కోరుకుంటున్నానని అన్నారు. టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. నిర్మాత జెజే ఆర్ రవిచంద్ మాట్లాడుతూ, ఈనెలాఖరు నాటికి షూటింగ్ అంతా పూర్తవుతుందని, దర్శకుడు గౌరి సహా ఇతర సాంకేతిక నిపుణులు, నటీనటుల సపోర్ట్‌తో సినిమాను అనుకున్న టైమ్‌కి పూర్తిచేస్తున్నామని అన్నారు. సినిమా చక్కగా వస్తోందన్నారు. నవంబర్‌లో విడుదల చేయాలని భావిస్తున్నామని అన్నరు. ఈసందర్భంగా ప్రోత్సహిస్తున్న రవితేజగారికి, చదలవాడ శ్రీనివాస్‌గారికి థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో దర్శకురాలు గౌరి రోణంకి తదితరులు మాట్లాడారు.

# రుహాని శర్మ 'హార్' ట్రైలర్

చిలసౌ మూవీతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను క్రియేట్ చేసుకున్న రుహాని శర్మ కెరీర్ పరంగా వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ముందుకుకెళ్తోంది.. ఈ నేపథ్యంలో సరికొత్త జానర్ హార్ అనే డిఫరెంట్ కాన్సెప్ట్ లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తోంది.. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 21న విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈ హార్ చాప్టర్ 1 ప్రమోషన్స్ జోరుగా చేస్తున్నారు మేకర్స్.. అందులో భాగంగా తాజాగా మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్ చేతులమీదుగా వర్చువల్‌గా ఈ చిత్రం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ట్రైలర్‌లో ఈచిత్రంలోని ముఖ్యపాత్రలను సన్నివేశాలను కట్ చేసి ప్రేక్షకుల్లో ఉత్కంఠ పెంచుతూ ఈ ట్రైలర్‌ను విడుదల



చేశారు. ఇందులో రుహానీ శర్మ ఎంతో గంభీరంగా కన్పిస్తూ ఆకట్టుకుంది.. ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతంగా ఉంది.. కెరీర్‌లో చాలెంజింగ్ రోల్ చేస్తున్న ఆమె క్యారెక్టర్ సినిమాలో హైలెట్ అవుతుందని అంటున్నారు. పోలీసు ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో శ్రీధర్ స్వారాఘవ్ దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని రఘు సంకురాత్రి, దీపా సంకురాత్రి నిర్మించారు. డబుల్ ఆఫ్ మీడియాస్ సంస్థ ఫస్ట్ ప్రొడక్షన్‌గా ఈసినిమాను తెరకెక్కించారు. ఈచిత్రం ఫైనల్ కాపీని చూసిన సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ ఈచిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయటానికి ముందుకొచ్చింది.. ఈనెల 21న సురేష్‌మూవీస్ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈచిత్రం గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# టీం అంతా పండుగ చేసుకునేలా ఉంటుంది

### -'బేబీ' ట్రైలర్ లాంచ్‌లో వంశీ పైడిపల్లి

ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్, వైష్ణవి చైతన్య కలిసి నటించిన మూవీ బేబీ... జాతీయ అవార్డు గ్రహీత సాయి రాజేష్ దర్శకత్వంలో బేబీ అనే సినిమా రాబోతోంది.. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీ నుంచి విడుదలైన టీజర్,సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చింది.. ఎస్‌కెఎన్ నిర్మించిన ఈచిత్రం ఈనెల 14న రిలీజ్ కానుంది.. ఈమూవీ ట్రైలర్‌ను తాజాగా మేకర్స్‌విడుదల చేశారు.. ట్రైలర్ లాంచ్‌లో ప్రముఖ దర్శకుడు వంశీ పైడిపల్లి ముఖ్యఅతిథిగా మాట్లాడారు.. ఎస్‌కెఎన్ జర్నీ చూసి నాకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత మంచి ట్రైలర్‌ను చూపించారని అన్నారు. విరాజ్, ఆనంద్‌లు హీరోలు అవ్వాలనే అలోచన లేనప్పటి నుంచి నాకు తెలుసు అన్నారు. విరాజ్ మామయ్య మార్తాండ్ కే. వెంకటేష్, మార్తాండ్ కే శంకర్‌ల వల్లే నేను ఇండస్ట్రీకి వచ్చానన్నారు.. వైష్ణవి చైతన్య అద్భుతంగా నటించారని అన్నారు. మారుతిని చూసినపుడల్లా ఓ ధైర్యం కన్పిస్తుందన్నారు. బన్నీవాసు వల్ల ఇండస్ట్రీలో ఏదైనా సాధ్యం అవుతుందన్నారు. బేబీ తర్వా సాయి రాజేష్‌ను ఎక్కువుగా సెలబ్రేట్ చేసుకుంటారని అన్నారు.. జూలై 14న టీం అంతా కూడ పండుగ చేసుకునేలా ఉంటుందన్నారు. ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, ఎస్‌కెఎన్ వద్ద కులం, ధనం లేదని, మంచి ఫ్రెండ్‌షిప్ ఉందన్నారు. బన్నీవాసు, మారుతి, అల్లు అరవింద్‌గారు వీళ్లే నాబలం అన్నారు. సాయిరాజేష్, తాను చిరంజీవి



గారి అభిమానులం అని అన్నారు. సాయిరాజేష్ ఓ క్రియేటర్ అని, ఆయన సత్తా నాకు తెలుసు అన్నారు. నా ఫ్రెండ్‌ని దర్శకుడిగా చేయాలనే తాను నిర్మాతగా మారినట్టు తెలిపారు. సాయి రాజేష్ బేబీ కథను చెప్పారని బాగుందని అన్నారు. ఈచిత్రాన్ని అందరూ చూసి ఎంజాయ్ చేస్తారన్నారు.కార్యక్రమంలో బన్నీవాసు, మారుతి, దర్శకుడు సాయి రాజేష్, ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్,వైష్ణవి చైతన్య తదితరులు మాట్లాడారు.

# ఈ పొరపాట్లతో అనారోగ్యం



ఉరుకుల పరుగుల జీవితంలో పడి ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. వీటితో జ్ఞాపక శక్తి క్రమంగా తగ్గిపోవడం, మెదడు కణజాలం దెబ్బతినడం, అల్జీమర్ లాంటి సమస్యలు ఉత్పన్నం కావొచ్చు. కొన్ని అలవాట్ల వల్ల మెదడు, శరీరం రెండూ దెబ్బ తినే ప్రమాదం ఉంది. మరి ఆ అలవాట్లు ఏంటో, వాటిని ఎలా నియంత్రించుకోవాలో చూద్దామా.

**అల్పాహారం :** మనలో చాలామంది ఉదయం అల్పా హారం తినరు. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పడిపోతాయి. దాంతో మెదడుకు కావాల్సిన పోషకాలు అందవు. ఫలితంగా మెదడు అభివృద్ధి, అది చేసే పనుల్లో ఆటంకాలు ఏర్పడతాయి.

**తీపి :** కొందరు తీపి పదార్థాలు అతిగా తింటుంటారు. అధికంగా తీపి తింటే మెదడుపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఊబకాయం, మధుమేహం, చర్మ సంబంధ, ఇతర అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయి.

**శారీరక శ్రమ :** ఒకే చోట ఎక్కువ గంటలు కూర్చొని ఉండటం వల్ల మెదడు స్తబ్దుగా మారి పోతుంది. ఒత్తిడి పెరుగుతుంది. వీటిని ఆపాలంటే రోజూ తప్పనిసరిగా ఓ అరగంట యోగా లేదా వ్యాయామం చేయాలి. దీంతో మెదడు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉంటుంది. మెదడు కణాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడు అది చక్కగా పనిచేస్తుంది.

**నిద్రలేమి:** రాత్రి నిద్ర పోయాక మన శరీరం మరమ్మతులు చేసుకుంటుదని నిపుణులు చెబుతారు. దీంతో తర్వాత రోజు మెదడు బాగా పని చేస్తుంది. ఆందోళనలు తగ్గుతాయి. నిద్రలేమితో వ్యక్తులు అలసిపోతారు. బలహీనపడతారు. రోజంతా నిరుత్సాహంగా ఉంటారు. చేసే పనిపై శ్రద్ధ పెట్టలేరు. అంతేకాదు నిద్రలేమి వల్ల మెదడు, గుండెకు సంబంధించిన జబ్బులు వస్తాయి. కాబట్టి రోజుకు ఏడెనిమిది గంటలు నిద్ర పోవాల్సిందే. ❑

# అందరికీ పోషకాహారం కోసం..



అయిదంకెల జీతాన్ని కాదనుకొని పల్లె బాట పట్టారామె. వందల రకాల సేంద్రియ విత్తనాలను రైతుల నుంచి సేకరించి, దేశవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు. మహిళా సాధికారతను కల్పించడంతోపాటు 'అందరికీ పోషకాహారమనే పిలుపునిస్తున్న సౌమ్య బాలసుబ్రమణ్యం స్ఫూర్తి తెలుసుకుందాం...


పొలంగట్లపై నాన్న వేలు పట్టుకొని నడిచిన సౌమ్యకు వ్యవసాయమంటే ఎంతో ప్రేమ. తమిళనాడులోని ఈ రోడ్కు చెందిన వ్యవసాయ కుటుంబంలో పుట్టారీమె. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ చేసి, టీసిఎస్‌లో కొలువు సాధించారు. ఉద్యోగరీత్యా రాష్ట్రేతర ప్రాంతాల్లో పర్యటిస్తున్నప్పుడు మనసుకిష్టమైనది చేయాలని పించిందీమెకు.

**ఆశ్చర్యంగా...** టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్)లో కోర్సు చేయానలుకున్నా అంటారీమె. టిసిఎస్‌లో 2017లో రాజీనామా చేసి, ముంబయిలో రెండేళ్ల కోర్సు మాస్టర్స్ ఇన్ సోషల్‌వర్క్‌లో చేరా. దీంతో మహారాష్ట్రలోని గిరిజన గ్రామీణ మహిళలపై అధ్యయనం చేసే అవకాశం దొరికింది. ఉత్తరాఖండ్‌లోని హిమాలయన్ ఎన్విరాన్‌మెంటల్ రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా స్థానిక మహిళా రైతుల వ్యవసాయ విధానాల్ని, గ్రామీణ సంఘాల పనితీరును పరిశీలించేవాన్ని మగవాళ్లంతా ఉపాధి కోసం పట్టణాలకు వెళితే, ఇల్లు వ్యవసాయాన్ని మహిళలే చూస్తారు. సేద్యంలో వారి నైపుణ్యాలు ఆశ్చర్యపరిచేవి. 58 రకాల కిడ్నీ బీన్స్ సహా ఎన్నో కూరగాయలను పండించేవారు. అప్పుడే అమెరికాలో నిర్వహించిన 'ఆర్గానిక్ సీడ్ గ్రోవర్స్' సదస్సులో ప్రసంగించే అవకాశం దొరికింది' అంటారు సౌమ్య.



**సొంతంగా...** ప్రయోగాత్మకంగా ఓసారి సౌమ్య నాటిన పింటో రకం బీన్స్ విత్తనాలు ఆరోగ్యంగా పెరిగి కాయలు కాశాయి. 'సేంద్రియ పద్ధతిలో పండించిన ఆ కాయల నుంచి తీసిన విత్తనాలు నాణ్యమైనవి. చాలామంది నకిలీవాటినే ఎందుకు తెస్తున్నారని ఆలోచించా. రైతుల ప్రాణాలకే ముప్పు తెస్తున్న ఈ విధానాన్ని మార్చాలనిపించింది. దాంతో అక్కడ నాణ్యమైన విత్తనాల సేకరణ చేపట్టి, ఏడాదిలోపే ఈరోడ్‌కెళ్లి హెల్పింగ్ ఆఫ్ ఆప్రెస్స్‌డ్ జనరేషన్ ఆఫ్ అగ్రికల్చరిస్ట్ (హూగా) సీడ్ కీపర్స్' ప్రారంభించా. జన్యుపరంగా విత్తనాల మార్పిడి చేస్తే, పంట తర్వాత వాటిని తిరిగి వినియోగించడం కుదరదు. ఇదే నాణ్యమైన విత్తనాలను కనుమరుగు చేస్తోంది. రైతులకు మంచి విత్తనాలు అందితేనే, వారు పండించే కూరగాయలు అందరికీ ఆరోగ్యానిస్తాయి. ఈ ఆలోచనతో నాణ్యమైన విత్తనాల సేకరణ వాటి, సంరక్షణ లక్ష్యంగా పెట్టుకొన్నా. రైతులందరినీ హూగాతో కలిసేలా చేశా అని వివరించారు. ❑

# రిఫ్రిజిరేటర్ శుభ్రమిలా..



వేడిని భరించడానికి మనకు గుర్తొచ్చేది చల్లని పదార్థాలు.. వాటిని ఉంచే రిఫ్రిజిరేటరే కదూ! కానీ దాన్ని శుభ్రం చేయడమే పెద్ద పనిలా తోస్తుంది. ఈ చిట్కాలను పాటించండి. పని తేలిక అవుతుంది.

**వంటసోడా..** ట్రేలు, అరలు అన్ని తొలగించాక కప్పు నీటిలో చెంచాడు వంటసోడాను కలపండి. మరకల్ని శుభ్రం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. చిన్న బ్రష్‌ను ఉపయోగిస్తే మూలలూ సులభంగా శుభ్రం చేసేయొచ్చు. లేదా వేడినీళ్లలో టిష్యూలను ఉంచి వాటిని మరకలు, ఫుడ్ కలర్స్ అటుకున్న చోట అతికిస్తే అవి సులభంగా తొలగిపోతాయి. ట్రేలు, అరలు శుభ్రం చేసేటప్పుడూ ఇలానే చేస్తే సరి.

**వెనిలా ఎసెన్స్..** ఆహారం నిల్వ ఉండటం వల్ల వచ్చే వాసనలు పోవాలంటే వెనిలా ఎసెన్స్‌లో దూది ఉండల్ని ముంచి ఫ్రిజ్ అరల మూలల్లో ఉంచండి. ఎలాంటి దుర్వాసనలైనా పోతాయి. వేడి నీళ్లలో కాస్త బ్లీచ్ వేసి తుడిచినా రిఫ్రిజిరేటర్‌ను తేలికగా శుభ్రం అవుతుంది. ❑

# ముప్పైలోనే జాగ్రత్త



కొంత మహిళలకు ముప్పై ఏళ్లు. అంతలోనే కాళ్ల నొప్పులు. చిన్న పని చేసినా చేతి ఎముకల్లో నొప్పి మొదలు. అరకిలోమీటరు నడవడానికి కూడా కాళ్లు సహకరించడం లేదు. అయితే ముప్పై దాటినప్పటినుంచే మహిళల్లో ఎముకలు బలంగా ఉండటానికి స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే మెనోపాజ్ దాకా రాకుండానే ఎముకలు మరింత బలహీనపడతాయంటున్నారు. వారేం సూచిస్తున్నారంటే.

**కూరగాయలు..** ఇంటిల్లిపాదికీ వండిపెట్టి, పిల్లల సంరక్షణలో పడి వారి ఆరోగ్యంపట్ల అలక్ష్యం చేస్తారు చాలామంది మహిళలు. ఇది తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎన్ని పనులున్నా.. ఆహారం పట్ల అశ్రద్ధ చేయవద్దు. పోషక విలువలు పుష్కలంగా ఉండే కూరగాయలను రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలి. వీటిద్వారా అందే క్యాల్షియం ఎముక సాంద్రతను పెంచుతుంది. వయసు పైబడినప్పుడు వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి అనారోగ్యాలు రాకుండా రక్షిస్తాయి. బ్రొకోలీ, క్యాబేజీ వంటి ఆకుపచ్చని కూరగాయలు, ఆకుకూరలు ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతాయి. సి విటమిన్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉండే పండ్లు ఎంచుకోవాలి.

**వ్యాయామంతో..** యుక్తవయసు నుంచి చేసే వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేస్తాయి. ఎముకల సాంద్రతను పెంచి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తాయి. అరగంట నడక, స్కిప్పింగ్, మెట్లు ఎక్కడం, దిగడం సహా చిన్నచిన్న బరువులెత్తే వ్యాయామాలు చేస్తూంటే ఏ వయసులోనైనా ఆరోగ్యంగా అడుగులెయొచ్చు.

**ప్రొటీన్లు..** ఎముకలకు అందే క్యాల్షియం తయారీలో 50 శాతం ప్రొటీన్లదే. ఇందుకోసం పాల ఉత్పత్తులు, గింజ ధాన్యాలు వంటి ఆహారాన్ని తీసుకోవడం తప్పనిసరి. 30 ఏళ్లు నిండిన మహిళలు రోజూ 86-100 గ్రాముల ప్రొటీన్‌ను తీసుకుంటే మంచిది. అలాగే డి, కె విటమిన్లున్న ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. తగినన్ని క్యాలరీలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. లేదంటే జీవక్రియలు సమతుల్యం కావు. దీంతోపాటు బరువు పెరగకుండా జాగ్రత్తలు తీసుకుంటే మెనోపాజ్ లోనూ ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి. ❑

# పండు పండుకో కట్టర్!













మామిడి, పుచ్చకాయ, తర్బూజా, యాపిల్.. వంటి పండ్లను కట్ చేయడానికి ఆయా పండ్ల ఆకృతుల్లో ఉన్న కట్టర్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. వాటిని పండుపై ఉంచి.. బలంగా కిందికి ప్రెస్ చేయడం వల్ల.. వాటికి ఉండే పదునైన బ్లేడ్స్ పండును సమాన భాగాలుగా కట్ చేస్తాయి. ఇక ఫ్రూట్ సలాడ్, కేక్స్, ఐస్‌క్రీమ్స్ తయారీలో అరటి పండును ముక్కలుగా చేసి ఉపయోగిస్తాం. దీనికి బనానా స్లైసర్ చక్కగా ఉపయోగ పడుతుంది. ఇవన్నీ పండుపై పెట్టి ఒక్కసారి ప్రెస్ చేస్తే చాలు.. శ్రమ లేకుండా చిటికెలో పండును ముక్కలుగా కట్ చేయచ్చు.













## చెలి చిట్కా

కూరలు కోసే కత్తిని కాసేపు వేడినీళ్లలో ముంచి తీయండి. మీ పని సులువవుతుంది.

# బంధాలు దూరమవుతున్నాయా?

వ్యక్తిగతంగా అయినా సరే, వృత్తి ఉద్యోగాల్లో అయినా సరే- మనిషి మనుగడకు మూలం ఇతరులతో ఉండే సంబంధబాంధవ్యాలే. ఒకరకంగా మన ఉన్నతికి కూడా ఇవే కారణమవుతాయి. అయితే-నిత్య జీవితంలో మనం ఇతరులతో బంధాలను దృఢపరచుకోవడానికి ఎంతవరకు ప్రయత్నిస్తున్నామంటే సందేహమే. ఈ క్రమంలో వ్యక్తిగతంగా కొన్ని ప్రవర్తనా పరమైన లోపాలు, అలవాట్లు కూడా బంధాలు విచ్చిన్నానికి కారణమవుతాయి. మరి ఇతరులతో బంధాలను బలపరచుకోవడానికి మన వంతుగా ఎలాంటి అలవాట్లను దూరం చేసుకోవాలో తెలుసుందామా..

**ఆ కోపాన్ని చూపించద్దు..** ఇద్దరి అభిప్రాయాలు కలవడం అన్ని సందర్భాల్లో సాధ్యం కాకపోవచ్చు. దాంతో వారి మధ్య భేదాభిప్రాయాలు రావడం సహజమే. అయితే చాలామంది దానిని



వ్యక్తిగతంగా తీసుకుంటారు. దాంతో అవతలి వ్యక్తిపై కోపం వ్యక్తం చేస్తుంటారు. ఇది ఏ మాత్రం మంచిది కాదు. దీనివల్ల తాత్కాలికంగా విజయం సాధించినా అవతలి వ్యక్తితో ఉన్న సంబంధం దూరమయ్యే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఎదుటి వ్యక్తి అభిప్రాయం నచ్చకపోతే మౌనంగా ఉండాలి తప్ప, దానిని అవతలి వ్యక్తిపై చూపించడం, వ్యకితగతంగా తీసుకోవడం మంచిది కాదంటున్నారు నిపుణులు.

**పంతం నీదా? నాదా?** తన మాటే నెగ్గాలనే స్వభావం ఉన్న వారిని మనం చాలామందినే చూస్తుంటాం. ఇలాంటి వారు ఎవరితో మాట్లాడినా తమదే పైచేయి కావాలని చూస్తుంటారు. పంతానికి పోయి అవతలి వ్యక్తికి ఎలాంటి అవకాశం ఇవ్వరు. ఇలాంటి ధోరణి వల్ల తాత్కాలికంగా ఆనందం పొందవచ్చు. కానీ దీర్ఘకాలంలో ఇతరులతో ఉన్న సంబంధాలు దూరమయ్యే అవకాశం ఉంటుంది.

**వ్యతిరేక ఆలోచనలొద్దు..** బంధాలు దూరం కావడానికి ఇతరులతో మాట్లాడే విధానం ఒక్కటే కారణం కాదు. మనకు మనం ఏ విధంగా ప్రవర్తిస్తు న్నామో కూడా ముఖ్యమే. కొంతమంది మదిలో ఎప్పుడూ వ్యతిరేక ఆలోచనలే ఉంటాయి. వారు ఏ విషయాన్నైనా ప్రతికూల ధోరణితోనే ఆలోచిస్తుంటారు. ఇలాంటి వారితో ఇతరులు సన్నిహితంగా ఉన్నా కొంత కాలానికి ఆ వ్యతిరేక ధోరణి వల్ల వారిని దూరం పెట్టే అవకాశం ఉంటుంది. దానివల్ల ఇతరులతో సంబంధాలు దూరమవడమే కాకుండా తమకి తాము మానసిక సమస్యలను కొని తెచ్చుకునే అవకాశమూ లేకపోలేదు.

**అలా చేయకండి..** చాలామంది తమ పరిమితులను అవకాశాలను మర్చిపోయి ఇతరులతో పోల్చుకుంటారు. దీనివల్ల వ్యతిరేక ఆలోచనలు వస్తుంటాయి. ఫలితంగా ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు గురవుతుంటారు. దాంతో ఆ బాధను కొంతమంది ఇతరులపై చూపిస్తుంటారు. ఇది ఏ మాత్రం మంచిది కాదు. ఇది మీకు వ్యక్తిగతంగా నష్టం చేకూర్చడమే కాకుండా ఇతరులతో ఉండే సంబంధాలను కూడా దూరం చేస్తుంది. ❑

# దైవ మార్గం

ఆధ్యాత్మికం

దైవ మార్గం ఉన్నతమైంది. ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో సాగిపోవాలని కోరుకుంటారు. ఆధ్యాత్మికంలో దైవం అతి సున్నితమైనది. దైవ మార్గంలో సాగాలంటే అనన్యభక్తి అవసరం. సజ్జనులు ఇంటువంటి మార్గాన్ని కోరుకుంటాం. అయితే అందరికీ ఇది సాధ్యం కాకపోవచ్చు కొందరు మేము ఎన్నో దానాలు చేశాం. మకు కచ్చితంగా దేవుడు కనిపిస్తాడు. ఆయన మార్గం మాకు చూపిస్తాడు అని అంటువుంటారు. ఇది తప్పు దానాలు చేసినంత మాత్రం దైవ మార్గం అలవడదు. మన బుద్ధి మంచిదై ఉండాలి. మంచి చేస్తే దైవ మార్గం పోవచ్చు అనుకుంటారు. అయితే ఆ మంచిలో ఎవరికీ మంచి జరుగుతుందో తెలుసుకోవాలి. దైవ మార్గం రావాలంటే హృదయ పరివర్తనం ఉండాలి. మనసు శుద్ధిగా ఉండాలి. నువ్వు రోజుపూజ చేసినా నీకు దైవ మార్గం అలవడదు. మన బుద్ధి మంచిదై ఉండాలి. మంచి చేస్తే దైవ మార్గం పోవచ్చు. అనుకుంటారు. అయితే ఆ మంచిలో ఎవరికీ మంచి జరుగుతుందో తెలుసుకోవాలి. దైవ మార్గం రావాలంటే హృదయ పరివర్తనం ఉండాలి. మనసు శుద్ధిగా ఉండాలి. నువ్వు రోజు పూజ చేసినా నీకు దైవ మార్గం అలవడలేదు అనుకుంటే అది నీ తప్పు పూజలో తప్పుకాదు. నువ్వు చేసే క్రియలలోనే తప్పంతా ఉంది. భగవంతునికి పూజ చేసే బ్రాహ్మణుడు దైవంతో సమానం అంటారు. అయితే అందరూ కాదు. ప్రతి రోజు దేవుణ్ణి అర్పించే బ్రాహ్మణుడు దైవంతో సమానం అంటారు. అయితే అందరూ కాదు. ప్రతి రోజు దేవుణ్ణి అర్పించే బ్రాహ్మణుడు శుద్ధి కలవాడై ఉండాలి. అర్చనలు పవిత్రంగా చేయాలి. దుడుకు తనం పనికి రాదు. చిరునవ్వుతో ప్రతి భక్తుని పలకరించాలి. వారు ఇచ్చే కానుకల మీద దృష్టి ఉండకూడదు. అలా వారికీ దైవ మార్గం అలవడుతుంది. సాధారణ వ్యక్తులు, ధనవతులు ఈ విషయంలో మేమే దైవ మార్గం ద్వారా స్వర్గం చేరుకుంటామని చెబుతువుంటారు. వీళ్లల్లో ధనవంతులే అధికం. సాధారణ వ్యక్తులలో ఉండే లక్షణాలు వీరిలో ఉండవు. కనుక ఎప్పటికి దైవ అనుగ్రహం దక్కదు డబ్బు, అహంకారం, గర్వం వీటిని ఎవరైతే వదులుతారో అటువంటి వారికీ చాలా సులభంగా దైవ మార్గం అలవడుతుంది. చాలామంది అహంకారం, గర్వం వదులుతారేమెకాని డబ్బు పై ఆపేక్షపోదు. డబ్బు కావాల్సిందే అయితే డబ్బే జీవితం అనుకోరాదు. ఉన్నంతలో ఖర్చు పెట్టు, సంతోషంగా ఉండు నిజాయితీగా జీవితం సాగిస్తే దైవ మార్గం సిద్ధిస్తుంది.

- కనుమ ఎల్లారెడ్డి

# ఇంగువతో కొండంత ప్రయోజనం

ఇంగువ ఘుమఘుమలులేని తాలింపుకి విలువేముంటుంది? ఆ సువాసన మాత్రమేనా? పోషకాల విషయంలోనూ వంటల్లో ఇంగువది కీలక పాత్ర.



కార్బోహైడ్రేట్‌లు, పీచు, పొటాషియం, కాల్షియం, వంటి పోషకాలుండటంతోపాటు చర్మ ఆరోగ్యానికి సహకరించే నూనెలు ఇందులో పుష్కలంగా ఉన్నాయి. అజీర్తి శ్వాసకోశ సమస్యలు. బిపి, నెలసరి సమస్యలకు ఇంగువ చక్కని పరిష్కారం, ఉబకాయం రాకుండా చూస్తుంది.

- మనసు బాగోలేనప్పుడు ఇంగువ వేసిన వంటకాలు తింటే మూడ్ మారుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. రక్తహీనతనివారించి ఏకాగ్రతను పెంచుతుంది. అలసటను తగ్గిస్తుంది. ఒత్తిడి లేకుండా చేస్తుంది.
- ఎముకలు, దంతాల ఆరోగ్యాని కాపాడుతుంది. నలభై దాటిన మహిళల్లో ఎముకలు బలహీనం అవుతుంటాయి. అటువంటి వారికి ఇంగువ మంచి ఉపశమనం ఇస్తుంది.
- ఆస్తమా, బ్రాంకైటిస్, న్యుమోనియా, దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది.
- మహిళల్లో ప్రొజెస్టెరాన్ హార్మోన్‌ని ఉత్తత్తి చేసి ప్రసవ సమయంలో అధిక రక్తస్రావం కాకుండా తగ్గిస్తుంది. నెలసరి క్రమం తప్పకుండా చేసి, నొప్పిని అదుపు చేస్తుంది.
- గోరు వెచ్చని నీటిలో కొన్ని చుక్కల ఇంగువ నూనె వేసి, పుక్కిలిస్తే దానిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు దంత క్షయం, చిగుల్ల ఇన్ఫెక్షన్, రక్తస్రావం, నోటి దుర్వాసన రాకుండా చూస్తాయి.

ఈ ప్రయోజనాలని అందుకోవడం కోసం ఇంగువతో చేసిన హింగ్ పెడాని కొన్ని ప్రాంతాల్లో ఇష్టంగా తింటారు. ❑




ఆదివారం హుస్సేన్‌సాగర్ వద్ద జరిగిన సెయిలింగ్ వీక్ ముగింపు వేడుకల్లో విజేతలకు ట్రోఫీని అందజేస్తున్న గవర్నర్ తమిళిసై

# సెయిలింగ్ జీవిత పాఠాలు నేర్పుతుంది: గవర్నర్ తమిళిసై

**హైదరాబాద్, జూలై 9,ప్రభాతవార్త:** మహిళలు జీవితంలో ఎన్నో సవాళ్ల ఎదుర్కొంటారని ,సెయిలింగ్ అనేది జీవిత పాఠాలు నేర్పుతుందని ఈపోటీల్లో మహిళలు సైతం పోటీపడటం సాధారణ విషయం కాదని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. ఈమేరకు ఆదివారం హుస్సేన్‌సాగర్ వద్ద జరిగిన సెయిలింగ్ వీక్ ముగింపు వేడుకలు గవర్నర్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 'హైదరాబాద్‌లో చాలా అందమైన హుస్సేన్‌సాగర్ లేక్ ఉంది. ఇలాంటి లేక్ చాలా రాష్ట్రాల్లో లేదు.

ఇది హైదరాబాద్‌కు ప్రత్యేకం. ఎంతో మంది ప్రతిభల సెయిలర్స్‌ని హుస్సేన్‌సాగర్ ఇచ్చింది. నీటిలో గాలిని తట్టుకుని పడవ నడపాల్సి ఉంటుంది. అలాగే జీవితంలో కష్టాలను ఎదర్కొని ముందుకు సాగాల్సి వస్తుంది. ఇలాంటి ఈవెంట్ల ద్వారా సెయిలింగ్‌కు ప్రాచుర్యం వస్తుంది. అంతర్జాతీయ స్థాయి సెయిలింగ్ విభాగంలో భారత్‌కి పథకాలు వచ్చాయి. రాబోయే ఆసియా క్రీడలు, ఒలింపిక్ క్రీడల్లో పథకాలు సాధించాలని ఆశిస్తున్నాం. ఇప్పటికే తెలంగాణకి చెందిన మాన్యరెడ్డి ఏషియన్ సెయిలింగ్ లో పోటీపడటం చాలా సంతోషంగా ఉంది "అని గవర్నర్ తమిళిసై అన్నారు.

# హైబ్రిడ్ ఆసియాటోర్నీ అయితే వరల్డ్‌కప్‌కు మాజట్టు రాదు

## -పాకిస్థాన్ క్రీడలమంత్రి



**కరాచి:** భారత్ వేదికగా ఏడాది చివరిలో జరిగే వన్డేప్రపంచకప్‌లో దాయాది దేశం పాకిస్థాన్ పాల్గొంటుందా లేదా అన్న అంశంపై ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతోంది. పాక్ క్రీడలమంత్రిచేసిన వ్యాఖ్యలు పాక్‌జట్టు రాకపై సందేహాలను పెంచింది. తటస్థ వేదికల్లో ఆసియాకప్ ఆడేందుకు భారత్‌పట్టుబడితే ప్రపంచకప్‌కోసం భారత్‌కు వెళ్లొద్దని బాబర్ నాయకత్వంలోని పాక్‌జట్టుకు మంత్రి సూచించారు. ఆసియాకప్‌ను హైబ్రిడ్ ఫార్మాట్‌లో ఆడేందుకు పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు, ఆసియా క్రికెట్‌మండలి అంగీకారానికి వచ్చిన అనంతరం మంత్రి వ్యాఖ్యలు కొత్త ట్విస్ట్‌కు బాటలువేసాయి.

ఇది నా వ్యక్తిగత అభిప్రాయం అని భారత్ ఆసియా కప్ మ్యాచ్‌లను తటస్థ వేదికలపై ఆడాలని డిమాండ్‌చేస్తే మనం కూడాప్రపంచకప్ మ్యాచ్‌లకోసం భారత్‌కు అదేవిధమైన డిమాండ్‌చేయాలన్నాడు. నా మంత్రిశాఖకిందకే పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు వస్తుంది. అందుకే నేను ఈసూచనలు చేస్తున్నట్లు పాక్‌క్రీడలమంత్రి ఎహసాన్ మజారీ పేర్కొన్నాడు.

తటస్థ వేదికలపై భారత్ ఆడితే ప్రపంచకప్ మ్యాచ్‌లకోసం భారత్ పాక్‌కు రాబోదని ఈ వ్యాఖ్యలు స్పష్టంచేస్తున్నాయి. ఇప్పటికే పాక్‌జట్టు భారత్‌పర్యటనకోసం పాకిస్థాన్‌ప్రధాని ఒక కమిటీని పంపిస్తున్న క్రమంలో పాక్‌క్రీడలమంత్రి వ్యాఖ్యలు ఇపుడు అనుమానాలు రేకెత్తిస్తోంది. దాదాపు 60 మందితోకూడిన బృందం ఆనాడు ఇస్లామాబాద్‌లో ఆడేందుకు పాక్‌లో పర్యటించింది.

బేస్‌బాల్‌జట్టు భారత్‌నుంచి వచ్చిందని, అపుడు చీఫ్‌గెస్ట్‌గా వెళ్లానని, గెలిచి ఇక్కడినుంచి వెళ్లారని, పాకిస్థాన్‌కు చెందిన ఫుట్‌బాల్, హాకీ, చెస్ టీమ్‌లు భారత్‌కువెళతాయని మంత్రి వివరించారు. పాక్‌లో పర్యటించేందుకు భద్రతా కారణాలను బిసిసిఐ చూపిస్తోందని, ఇతర జట్లు తమదేశంలో పర్యటిస్తున్నాయని మంత్రి తెలిపారు.

# బంగ్లాజట్టుపై తొలి టి20లో భారత్ మహిళాజట్టు విక్టరీ

## 16.2 ఓవర్లలోనే లక్ష్యం ఛేదించిన హార్మన్‌ప్రీత్‌సేన



**ఢాకా:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఉన్న భారత మహిళల క్రికెట్‌జట్టు బోణీచేసింది. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టి20లో హార్మన్‌ప్రీత్‌కౌర్‌సేన ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆతిథ్య జట్టును భారతబౌలర్లు 114/5కు కట్టడిచేసారు. షోర్నా అక్తర్ 28 టాప్‌స్కోరర్‌గా నిలిచింద.ఇశోభన మోస్తరీ 23, శతీరాణి 22 పరుగులుచేసారు. భారత బౌలర్లలో పూజావస్త్రాకర్ మిన్నుమణి,షెఫాలివర్మ తలో వికెట్‌తీసారు. 115 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా 16.2 ఓవర్లలోనే మూడు వికెట్లు నష్టపోయి ఛేదించింది. షెపాలివర్మ పరుగులేమీ చేయలేదు. జెమీమా రోడ్రిగ్స్ 11 పరుగులకే విఫలం అయ్యారు. 21 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను హార్మన్‌ప్రీత్‌కౌర్ అర్థసెంచరీతో ఆదుకుంది. 35 బంతుల్లో ఆరుఫోర్లు, రెండు సిక్స్‌లతో 54పరుగులుచేసింది. స్మృతో మంధాన 34 బంతుల్లో ఐదుఫోర్లతో 38 పరుగులుచేసి ఆదుకున్నారు.మందాన నిలకడగా ఆడగా హార్మన్‌ప్రీత్ దూకుడుప్రదర్శించింది. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోరుబోర్డును పరుగులు పెట్టించింది. దీనితో భారత్ సులువుగా గెలిచింది. అర్థశతకం బాదిజట్టు విజయంలో కీలకపాత్రపోషించిన హార్మన్‌ప్రీత్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. ఈ గెలుపుతో మూడు టి20ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. రెండో టి20 మ్యాచ్ ఈనెల 11న జరుగుతుంది.

# బంగ్లా టి20 సిరీస్‌లోకి యువమహిళా తేజం



**మీర్పూర్:** భారత్ ఒడ్లాదేశ్ మహిళల క్రికెట్ సిరీస్ సందర్భంగా బిసిసిఐ ఎంపికచేసిన మహిళాజట్టులో ఈసారి తెలుగమ్మాయి చోటుసాధించింది. అనంతపురం జిల్లా నార్పల మండలి బండ్లపల్లి నివాసి బారెడ్డి అనూష భారత క్రికెట్‌జట్టుతరపున ఢాకా మ్యాచ్‌తో అరంగేట్రంచేసింది. టి20 సిరీస్‌లో తొలి మ్యాచ్‌లోనే అనూష తుదిజట్టులో చోటుసాధించింది. బంగ్లాలోని మిర్పూర్ వేదికగా జరుగుతున్న తొలి టి20లో టాస్ గెలిచిన భారత మహిళల టీమ్ కెప్టెన్ హార్మన్‌ప్రీత్ అనూషకు క్రికెట్ క్యాప్ అందించి అభినందనలు తెలిపింది. అనూషతో పాటు మిన్ను మణి అనే మరో ప్లేయర్‌కూడా టీమిండియా తరపున అరంగేట్రంచేసింది. అమెకు స్మృతి మంధాన టీమిండియా క్యాప్ అందించింది. అనూష కెరీర్‌పరంగా స్థానికంగా ఆర్డీటీ స్పోర్ట్స్ అకాడమి నిర్వహించిన క్రికెట్ టోర్నీలో పాల్గొన్న అనూష బండ్లపల్లి స్కూలు తరపున సత్తాచూపించింది. ఆర్డీటీ అకాడమిలో చేరింది. బౌలింగ్‌పైనే ఫోకస్‌పెట్టిన అనూష జాతీయ జట్టులో లెఫ్ట్ ఆర్మర్లకు మంచి ఛాన్స్‌లు ఉండటంతో పేస్‌నుంచి స్పిన్‌బౌలింగ్‌వైపువెళ్లింది.ఆంధ్ర అండర్19 జట్టులో ఆడింది.

# దేశవాళీ టోర్నీల్లో రెండు బౌన్సర్లకు అనుమతి

## బిసిసిఐ కొత్త రూల్ సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీనుంచే...

**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌లోకూడా బిసిసిఐ కొత్త రూల్స్ తెచ్చింది. దేశవాళీ టి20 టోర్నీ సయ్యద్‌ముస్తాక్ ఆలీట్రోఫిలో ఒక్కో ఓవర్‌లో రెండు బౌన్సర్లు వేసేందుకు అనుమతించింది ఇకనుంచి బౌలర్లు ఒక ఓవర్‌లో రెండు బౌన్సర్లను వేయవచ్చని బిసిసిఐ వెల్లడించింది. మైదానంలో బ్యాట్, బాల్‌లమధ్య సమతుల్యతను కాపాడేందుకు ఈనిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఇటీవల జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఈనిర్ణయం తీసుకున్నట్లు బిసిసిఐ ప్రకటించింది. సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీని కొత్త రూల్స్‌ప్రకారమే ఆడాలనినిర్ణయించింది. ఐపిఎల్‌లో ఇంపాక్ట్ విధానం విజయంతం కావడంతో ఆరూల్‌ను స్మాట్‌లో అంటే సయ్యద్ ముస్తాక్ ఆలీ టోర్నీలో కూడాప్రవేశపెట్టేందుకు నిర్ణయించింది. ఐపిఎల్‌లో తుదిజట్టుతోపాటు నలుగురు సబ్‌స్టిట్యూట్‌ప్లేయర్లపేర్లను టాస్‌వేసాక వెల్లడించేవారు.కానీ దేశవాళీ స్మాట్‌లో టాస్‌కుముందే 11 మంది ప్లేయర్లతోపాటు నలుగురు సబ్‌స్టిట్యూట్ ఆటగాళ్లవివరాలుకూడా ఇవ్వాలి.మ్యాచ్‌లో అవసరాన్ని బట్టి వారిలో నుంచి ఒకరిని ఇంపాక్ట్‌ప్లేయర్‌గా ఆడించేవీలుంటుంది. ఇపుడు బిసిసిఐ కొత్తప్రకటనతో సయ్యద్‌ముస్తాక్ ఆలీ టోర్నీలో ఒకేఓవర్‌లో రెండుబౌన్సర్లువేసేందుకు ఛాన్స్‌దక్కింది. అయితే ఈరూల్ బ్యాటర్లను ఇబ్బందిపెడుతుందని అంచనా. ఈఏడాది అక్టోబరు 16నుంచి నవంబరు ఆరోతేదీవరకూ ఈ టోర్నీ జరుగుతోంది. ఈఫలితాలు బాగుంటే ఇరానీకప్, విజయ్‌హారారే ట్రోఫీల్లోను ఈ రూల్ అమలుచేస్తారు.

# ఐదుసార్లు వరల్డ్ ఛాంపియన్‌పై యంగ్‌చెస్‌గ్రాండ్ మాస్టర్ గూకేష్ విజయం





**జాగ్రెబ్(క్రోయేషియా):** భారత్ యంగ్ చెస్ గ్రాండ్ మాస్టర్ 17 ఏళ్ల గూకేష్ డి అద్భుత విజయం సాధించాడు. ఐదుసార్లు వరల్డ్ చెస్ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్‌తో గూకేష్ తొలిసారి మ్యాచ్ ఆడాడు. సూపర్‌యునైటెడ్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టోర్నీమెంట్ 2023లో భాగంగా ఈమ్యాచ్‌జరిగింది. గ్రాండ్‌చెస్ టూర్‌లో భాగంగా ఈ టోర్నీ జరుగుతోంది. విశ్వనాథన్ ఆనంద్‌పై గూకేష్ విజయం సాధించడం గమనార్హం. ర్యాపిడ్ ఈవెంట్‌లో ఎనిమిదో రౌండ్‌లో గూకేష్ విక్టరీసాధించాడు.

ఇద్దరూ పదేసి పాయింట్లతో నాలుగోస్థానంలో టైగా నిలిచారు. ఈ మ్యాచ్‌లో గూకేష్ 40 మూవ్స్‌లో విశ్వనాథన్‌ను ఓడించడం గమనార్హం. ఆనంద్‌పై గూకేష్ ఆడిన తొలిమ్యాచ్ ఇదే. ఈ మ్యాచ్‌లనే ఆతను విజయం సాధించడం విశేషం. ఈ విజయం తనకు చాలా కీలకమని ఎంతో సంతోషంగా ఉందని గూకేష్ చెప్పాడు. మరింత మెరుగ్గా ఆడగలను అనుకున్నానని, కానీ తను చాలా సులభహంగా ఈక్వలైజ్‌చేసేసాడు. అయితే ఆ సమయంలో విశ్వనాథన్ చిన్న పొరపాటుచేసాడు. దీనితో ఇద్దరి పొజిషన్ చాలాట్రిక్కీగా తయారయింది. అక్కడినుంచి ఆడటం చాలా కష్టంగామారిపోయిందని గూకేష్ తెలిపాడు.మ్యాచ్ ముగిసిన తర్వాత విశ్వనాథన్‌తో ముచ్చటిస్తూ కనిపించిన గూకేష్ ఈగేమ్‌గురించే ఇద్దరం మాట్లాడుకుంటున్నట్లు తెలిపాడు. తొలిరోజు పాయింట్లపట్టికలో లీడర్‌గా నిలిచిన ఆనంద్ రెండుపాయింట్లునష్టపోయాడు. దీనితో ఫాబియానో కరూనా, పోనియాచి ఇద్దరూ చెరో 12 పాయింట్లతో లీడర్లుగా నిలిచారు. ప్రపంచనంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్‌మళ్లీ ఫామ్ అందుకుని మూడోస్థానానికి వచాచడు. గూకేష్‌చేతిలో ఓటమి పాలయిన ఆనంద్ పోలండ్‌ప్లేయర్‌జాన్‌కిర్టస్టాప్ డూడా, నెపోనియాచితో జరిగిన రెండు మ్యాచ్‌లను డ్రాగా ముగించాడు.

# చాట్‌జిపిటికి తగ్గుతున్న ఆదరణ

**వాషింగ్టన్, జులై 9:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టూల్ చాట్‌జిపిటికి భారీ షాక్ తగిలింది. 2022 నవంబరలో మార్కెట్లో విడుదలైన నాటి నుంచి తొలిసారి ఆ యాప్‌ను ఉపయోగించే వారి సంఖ్య రోజురోజుకీ తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది. అందుకు వినియోగదారుల్లో




కృత్రిమ మేధటూల్స్, ఇమేజ్ జనరేటర్స్ టూల్స్ వినియోగించడంలో ఆసక్తి తగ్గడానికి సంకేతమని వాషింగ్టన్ పోస్ట్ నివేదించింది. చాట్‌జిపిటి టెక్నాలజీ యుగంలో సంచలనాలు సృష్టిస్తోన్న ఒక చాట్‌బోట్. చాట్‌జిపిటిని తయారు చేసిన ఓపెన్ ఏఐ సంస్థ గత యేడాది నవంబర్‌లో యూజర్లకు పరిచయం చేసింది. ప్రారంభంలో ప్రపంచంలోనే వేగంగా విస్తరిస్తున్న యాప్‌గా రికార్డులను నమోదుచేసింది. గూగుల్ లాంటి దిగ్గజ సంస్థలకు విసురుతూ రాకెట్ వేగంతో ప్రపంచాన్ని చుట్టేసేంతలా కేవలం 2 నెలల్లోనే 100 మిలియన్ యూజర్లను సొంతం చేసుకుంది. ఒక్క జనవరిలో రోజుకు 13 మిలియన్ల మంది దీన్ని వినియోగించినట్లు ఒక రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇతర యాప్‌లు ఈ మైలురాయిని చేరడానికి దాదాపుగా రెండున్నరేళ్లు పట్టే అవకాశం ఉందని నిపుణులు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు. సిమిలర్ వెబ్ నివేదిక ప్రకారం, చాట్‌జిపిటిని వినియోగించే వారి సంఖ్య తగ్గుతున్నట్లు తెలుస్తోంది. మే-జూన్ నెలల్లో ఏఐ యూజర్లు 9.7 శాతం పడిపోయారు. సందర్భాన్ని బట్టి అవసరం కోసం చాట్‌జిపిటిని వాడుకునే యూనిక్ విజిటర్స్ కూడా 5.7శాతం తగ్గారు. అమెరికాలో చాట్‌జిపిటి పరిస్థితి మరింత దారుణంగా పడిపోతుంది. ఇక్కడ నెలవారీగా 10.3 శాతం మంచి యూజర్లు ఉపయోగించుకోవడమే మానేశారు. అంతేకాకుండా వెబ్‌సైట్‌లో సందర్శకులు గడిపిన సమయం కూడా 8.5శాతం తగ్గినట్లు సిమిలర్ వెబ్ నివేదిక పేర్కొంది. ఆ రిపోర్ట్‌ను నిశితంగా పరిశీలిస్తే, నవంబరు 2022లో ప్రారంభించినప్పటి నుంచి వృద్ధి తటస్థంగా కొనసాగుతూ వచ్చింది. విజిట్ చేసే యూజర్ల సంఖ్య ఫిబ్రవరి-మార్చి నెలలో 10 బిలియన్ల నుంచి 15 బిలియన్లకు చేరింది. విచిత్రంగా ఏప్రిల్-మేలలో గ్రోత్ రేట్ తగ్గింది. యూనిక్ విజిటర్స్ కూడా పెరిగినట్లు సిమిల్ వెబ్ నివేదిక చెబుతోంది. చాట్‌జిపిటి నెలవారీ యూజర్లు 20 బిలియన్ల నెలవారీ ట్రాఫిక్ మార్కును దాటుతుందని ప్రారంభ అంచనాలు చెప్పినప్పటికీ, అది ఇప్పట్లో సాధ్యమయ్యేలా కనిపిస్తోంది. వెబ్‌సైట్ ప్రారంభ సమయంలో అందులో యూజర్లు గడిపిన సమయం 6 నిమిషాలే. మార్చినెలలో 8 నిమిషాల కంటే ఎక్కువ. ప్రస్తుతం 8 నిమిషాల్లోపు ఉంది. ట్రాఫిక్ తగ్గుదల చాట్‌జిపిటి మాత్రమే కాకుండా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ కేర్‌క్టర్. ఏఐ కూడా ఈతరహా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సిమిలర్ వెబ్‌నివేదిక హైలెట్‌చేసింది. ఈయేడాది మే నెలలో గరిష్టస్థాయికి చేరుకున్న క్యారెక్టర్. ఏఐ యూజర్లు మే నుంచి జూన్‌మధ్యకాలంలో తగ్గుముఖం పట్టారు. గతంలో క్యారక్టర్‌డాట్ ఏఐలో యూజర్లు గడిపేసమయం 25.4నిమిషాల నుంచి 8.5 శాతానికి చేరింది.

# ఐటి ఉద్యోగులకు ఉపాధి గండం

**ముంబై, జులై 9:** భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో తోడ్పాటును అందిస్తున్న ఐటి రంగంలో జరిగే ప్రతి మార్పు వ్యాపార వాతావరణంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది. అందువల్ల మనకు ఐటి రంగం అభివృద్ధి చాలా ముఖ్యమై నది. కీలకమైనది కూడా. ఈ క్రమంలో 2023 ప్రారంభం నుంచి భారతీయ ఐటి పరి శ్రమ అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆర్థిక ప్రతికూలతల నేపథ్యంలో టెక్నాలజీ కస్టమర్లు తమ ప్రధాన ప్రాజెక్టులను రద్దు చేయడం, నిలిపివేయడం ప్రస్తుతం కొనసాగుతోంది. గత నెలలో భారతీయ ఐటి కంపెనీలు కూడా ఇదే పరిస్థితిని చూశాయి. టాప్ టెక్ దిగ్గజాలైన టిసిఎస్, ఇన్ఫోసిస్ కొన్ని విదేశీ కస్టమర్ల డీల్స్ క్లోజ్ చేసుకున్నాయి. ఇది కంపెనీలకు పెద్ద దెబ్బనే చెప్పుకోవాలి. దీంతో పెద్ద పెద్ద ఐటి సర్వీస్ కంపెనీలు ప్రతి నిర్ణయాన్ని చాలా జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయి. ఒకపక్క వ్యాపారంలో డీల్స్ కోల్పోతూ నష్టపోతుంటే, మరోపక్క అస్థిరత కారణంగా ఆదాయాలు, మార్జిన్లు తగ్గడం టెక్ కంపెనీలకు పెద్ద సవాలుగా మారింది. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగా టెక్కీలపై ప్రభావం చూపుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలోనే వేరియబుల్ పే విషయంలో టెక్కీలు కోతలను చూశారు. ఈ సంవత్సరం పరిస్థితి మరింత కఠినంగా ఉండవచ్చని తెలుస్తోంది. మార్చి త్రైమాసికంలో ఆదాయం తగ్గడానికి పెద్దకాంట్రాక్టు రద్దు కావడమే కారణమని ఇన్ఫోసిస్ మర్చిపోకూడదు. దీని తర్వాత జూన్‌లో టిసిఎస్ 2 బిలియన్ డాలర్ల ట్రాన్స్‌అమెరికా కాంట్రాక్ట్‌ను సగంలోనే కోల్పోయింది. భారీ ఐటి సర్వీస్ కంపెనీలు ఇంత భారీ ఐటి ప్రాజెక్టును కోల్పోవడం అరుదైన సంఘటనని చెప్పుకోవాలి. ప్రస్తుత మార్కెట్ పరిస్థితిని బట్టి ఐటి కంపెనీలు చిన్న ప్రాజెక్టులు లేదా షార్ట్ టర్మ్ ప్రాజెక్టులను పొందుతాయని తెలుస్తోంది.



# వాణిజ్యం

# ఫేమ్2 పథకం గడువు పొడిగించే యోచన !

**న్యూఢిల్లీ, జులై 9:** ఎలక్ట్రిక్ వాహనాలకు రాయితీ అందించే లక్ష్యంతో ఉన్న ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ (ఫేమ్) పథకం గడువును కేంద్రం పొడిగించే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. తాజాగా ఈ పథకం ప్రయోజనాలను కొనసాగించడంపై పరిశ్రమ వర్గాలతో కేంద్రం సంప్రదింపులు జరిపినట్లు కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి హనీఫ్ ఖురేషి తెలిపారు. ఫేమ్ పథకం 2019లో మూడేళ్ల కాలానికి ప్రవేశపెట్టారు. దీన్ని 2024, మార్చి 31 వరకు అదనంగా రెండేళ్లు పొడిగించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఫేమ్2 పథకం దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలను కొనేందుకు పలు ప్రయోజనాలు అందిస్తూ వినియోగదారులకు ప్రోత్సాహకరంగా ఉంది. సుమారు రూ.12 లక్షల కంటే ఎక్కువ విలువైన దేశీయ ఆటోమొబైల్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ 2030 నాటికి యేడాదికి 26శాతం వృద్ధి రేటును సాధిస్తుందని హనీఫ్ ఖురేషి అన్నారు. ఈ వృద్ధికి ప్రధానంగా ప్రభుత్వం అందించే రాయితీ, ఇతర ప్రయోజనాలేనని ఆయన స్పష్టం చేశారు. వచ్చే యేడాది ఫేమ్ పథకం ముగుస్తుందని, పరిశ్రమ వృద్ధి దశలో ఉన్న కారణంగా ఈ పథకం గడువును పెంచే అంశంపై సంప్రదింపులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.



# ఆల్‌టైమ్ గరిష్టానికి బియ్యం ధరలు

**న్యూఢిల్లీ, జులై 9:** ప్రపంచ వ్యాప్తంగా బియ్యం ధరలు కుతకుత ఉడుకుతున్నాయి. దీని వల్ల ఇటు ఆసియాతో పాటు అటు ఆఫ్రికాలోని అనేక దేశాలు త్వరలో బియ్యం కొరతను ఎదుర్కొంటాయని వెల్లడైంది. ఇప్పటికే బియ్యం ధరలు 11 యేళ్ల గరిష్టానికి చేరుకున్నాయి. భారత ప్రభుత్వం వరి మద్దతు ధరలను పెంచడంతో ధరలు మరింతగా ర్యాలీకి సిద్ధంగా ఉన్నాయి. దీనికి తోడు వాతావరణ మార్పుల కారణంగా వర్షపాతంపై ఎల్‌నినో ప్రభావం పరిస్థితిని మరింత క్లిష్టతరంగా మార్చింది. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో దాదాపు 40 శాతానికిపైగా వాటాను భారత్ కలిగి ఉంది. ప్రపంచంలో బియ్యం చౌకగా సరఫరా చేసేది భారత్ అని ఎగుమతిదారుల సంఘం అధ్యక్షుడు అన్నారు. దేశంలో ఎంఎస్‌పి కారణంగా ధరలు పెరగడం ప్రారంభమయ్యాయి. దీంతో ఇతర సరఫరాదారులు కూడా బియ్యం రేట్లను అంతర్జాతీయ మార్కెట్లలో పెంచారని కూడా ఆయన వెల్లడించారు. ఎంఎస్‌పి పెంపు తర్వాత థాయ్‌లాండ్, వియత్నాంలలో బియ్యం ఎగుమతి ధరలు రెండేళ్ల గరిష్టస్థాయికి పెంచాయి. ఇదే క్రమంలో భారత్ బియ్యం ఎగుమతుల ధర ఐదేళ్ల గరిష్టస్థాయి 9 శాతానికి పెరిగింది. ఈ క్రమంలో మన దేశం ఎగుమతులను తగ్గించినా లేక నిలిపివేసినా అది అంతర్జాతీయంగా ధరల పెరుగుదలకు ఆజ్యం పోస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఎల్‌నినో కారణంగా దేశీయ సరఫరాకు అంతరాయం ఏర్పడితే ఒక మిలియన్ టన్నుల దిగుమతి చేసుకుందుకు ఇండోనేషియా ఇటీవల భారత్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచవ్యాప్తంగా బియ్యం ఆహారంగా తీసుకుంటున్న 3 బిలియన్ల మంది ఎల్‌నినో కారణంగా ప్రభావితం కావచ్చని తెలుస్తోంది. గ్లోబల్ ట్రేడింగ్ హౌస్‌లు అన్ని కీలక వరి ఉత్పత్తి దేశాల దిగుబడిపై ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నాయి. రెండవ అతిపెద్ద ఎగుమతిదారు అయిన థాయ్‌లాండ్ సాధారణం కంటే తక్కువ వర్షపాతం చూస్తుండగా, ఇండియాలో ఆలస్యంగా వర్షాలు ప్రారంభమయ్యాయి.



ఈ క్రమంలో 2023-24 చివరి నాటికి గ్లోబల్ రైస్ ఇన్వెంటరీలు ఆరేళ్ల కనిష్టానికి తగ్గుతాయని అంచనా వేయబడింది.


# వాట్సాప్, ఫేస్‌బుక్‌లపై ట్రాయ్ ఆంక్షలు

**న్యూఢిల్లీ, జులై 9:** వాట్సాప్, ఫేస్‌బుక్, టెలిగ్రామ్ వంటి కమ్యూనికేషన్ యాప్స్‌పై నియంత్రణ విధించాలా, వద్దా అనే అంశంపై గత కొంత కాలంగా చర్చ జరుగుతోంది. ఈ అంశంపై టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ సంప్రదింపులు ప్రారంభించింది. అల్లర్లు, ఉద్రిక్త పరిస్థితుల సమయల్లో ఈ కమ్యూనికేషన్ యాప్స్‌పై తాత్కాలిక నిషేధం విధించాలా? వద్దా? అనే అంశంపై కూడా చర్చలను మొదలుపెట్టింది. ఇంటర్నెట్ కాలింగ్ విషయంలో టెలికం ప్రొవైడర్లకు వర్తించే నియమాలే కమ్యూనికేషన్ యాప్స్‌నకూ వర్తింపచేయాలని టెలికం సంస్థలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. తమ లాగే లైసెన్స్ ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. దీంతో టెలికం విభాగం డాట్ ట్రాయ్‌ను సంప్రదించింది. కమ్యూనికేషన్ యాప్స్ నియంత్రణ, తాత్కాలిక నిషేధం వంటి 14 అంశాలపై ట్రాయ్ సంప్రదింపులను మొదలుపెట్టింది.



# ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌కు డిమాండ్

**ముంబై, జులై 9:** ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్‌కు డిమాండ్ క్రమంగా పెరుగుతోంది. ప్రాపర్టీ కన్సల్టెంట్ సిబిఆర్ఇ ఇండియా సర్వే ప్రకారం 2025 నాటికి దాదాపు 56 శాతం కార్పొరేట్ కంపెనీలుగా తమ మొత్తం ఆఫీస్ స్థలంలో 10 శాతానికిపైగా ఫ్లెక్సిబుల్ వర్క్‌స్పేస్ ఉండాలని భావిస్తున్నాయి. యేడాదిలో ఫ్లెక్సిబుల్ ఆఫీస్ స్పేస్‌ను ఎక్కువగా ఉపయగిస్తామని 47శాతం కార్పొరేట్లు తెలిపారు. సామర్థ్యాలను మెరుగ్గా సద్వినియోగం చేయడంలో భాగంగా కన్సాలిడేషన్ పెరుగుతుందని 37శాతంమంది అభిప్రాయపడ్డారు. నిపుణుల లభ్యత, మెరుగైన వసతుల కారణంగా కొన్ని కార్యకలాపాలను జనవరి-మార్చిలో ద్వితీయ శ్రేణి నగరాలకు మార్చినట్లు 13శాతం మంది కార్పొరేట్లు తెలిపారు. 2021 డిసెంబరు త్రైమాసికంలో ఇది 8శాతం నమోదైంది. వచ్చే రెండేళ్లలో కార్యాలయ స్థలం మరింత అధికం అవుతుందని 75శాతం మంది వెల్లడించారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.